Vol. I
No. 3

17th March, 1978
(Friday)
26 Phalgun, 1899 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS


| | Pages |
|---|---|
| Oath or affirmation .. | 61 |
| Announcement re : | |
| (1) Panel of Chairmen .. | 61 |
| (2) Nomination of Members on BAC .. | 61 |
| Condolence Motions : | |
| (1) On demise of Sri Bhimsen Sachar, a former Governor of Andhra Pradesh. .. | 62 |
| (2) On demise of Sri R.S.R.K. Ranga Rao (Raja of Bobbili) a former Premier of the Madras Presidency and a former Member of A.P. Legislative Assembly. .. | 64 |
| (3) On demise of Sri Venkata Lakshminarasimha Rao Pantulu, former Member of the Legislative Assembly. .. | 67 |
| Papers laid on the Table. .. | 68 |
| Government Motions : | |
| (1) Constitution of the Committees on Public Accounts .. | 68 |
| (2) Constitution of the Committee on Estimates .. | 69 |
| (3) Constitution of the Committee on Public Undertakings .. | [illegible] |
| Announcement re : | |
| Placing a copy of the Governor's Address on the Table of the House | [illegible] |
| Motion on Address by the Governor | [illegible] |
| Business of the House | [illegible] |
| Motion on Address by the Governor | [illegible] |
| Announcement : | |
| re : Nomination of the [illegible] | [illegible] |
| Presentation of the Budget for [illegible] | [illegible] |


[illegible]

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

Third day of the First Session of the
Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 17th March, 1978

The House met at Half-Past Eight of the Clock

Mr Speaker in the Chair

## OATH OR AFFIRMATION

Mr. Speaker:— Now Sri Ch. Kasaiah will take oath.

## MEMBER SWORN

Sri Ch. Kashaiah, Kothagudem Constituency

## ANNOUNCEMENT

re: (1) Panel of Chairmen

Mr. Speaker:—I have to announce to the House that I have nominated the following Members to the Panel of Chairmen.

(1) Sri A. Eswara Reddy
(2) Smt. M.N. Vijayalakshmi Devi
(3) Sri Munshi Abdul Aziz
(4) Sri K.B. Siddayya
(5) Sri S. Sambaiah
(6) Sri K. Govinda Rao

(2) Nomination of the Members on Business Advisory Committee

I have to make another announcement. Under Rule 231 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly I nominate the following members on the Business Advisory Committee:

---

*An asterisk before the name indicates confirmation by the Member.

Speaker:

Dr. M. Channa Reddy
Sri N. Bhaskar Rao
Sri G. Raja Ram
Sri Vadde Nageswara Rao
Sri Munshi Abdul Aziz
Sri G. Siddaiah
Sri G. Latchanna
Sri Bhattam Sriramamurthy
Sri P. Sundarayya
Sri Ch. Rajeswara Rao.

## CONDOLENCE MOTION

(1) On the demise of Sri Bhimsen Sachar, a former Governor of Andhra Pradesh.

Dr. M. Channa Reddy:— Sir, I move:

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Bhimsen Sachar, a fo mer Governor of Andhra Pradesh and conveys its deep sense of sympathy to the members of the beseved family".

Mr Speaker:— Motion moved.

డా. యం. చెన్నారెడ్డి:— అధ్యక్షా, శ్రీ భీమసేన్ సచార్ గారి మరణానికి సంబంధించిన సంతాప తీర్మానాన్ని సభ వారి ముందు ప్రవేశపెడుతున్నాను. శ్రీ భీమసేన్ సచార్ గారు అఖిల భారత రాజకీయ రంగంలో ప్రముఖ నాయకులలో ఒకరుగా ఉంటూ స్వతంత్ర పోరాటంలో ప్రముఖమైన పాత్ర వహించిన సంగతి మనకందరకు తెలుసు. 1920వ సంవత్సరంలో ఆనాటి గాంధీగారి పిలుపుపై న్యాయవాద వృత్తిని త్యజించి సంపూర్ణంగా తమ సమయాన్ని స్వతంత్ర పోరాటానికి వినియోగించిన మహానుభావుడు. ఆ నాటినుంచి చనిపోయేవరకు వరుసగా ఈ ఉద్యమంలో ఉండడమే కాకుండా స్వతంత్రం సముపార్జించిన తదుపరి అనేక విధాలుగా దేశానికి సేవలు చేసిన సంగతి మనకు తెలుసు. మనమిందరం చెప్పుకుని మన అభిమానాన్ని పొందడానికి తగినంత సేవ వారు చేసారని చెప్పడానికి గర్విస్తున్నాను. శ్రీ భీమసేన్ సచార్ గారు అవిభక్త అఖండ భారతంలో 1936లో పంజాబు రాష్ట్రంలో శాసన సభ్యులై అక్కడ మంత్రియై దేశ విభజన జరిగిన తరువాత పంజాబు రాష్ట్రంలో మంత్రిగా ఉండి

ప్రధాన పాత్ర వహించి 1956లో ఒరిస్సాకు గవర్నరుగా ఉండి 1957 నుంచి 1962 వరకు ఐదు సంవత్సరాలుగా మనకు గవర్నరుగా ఉన్నారు. ఆ రోజు లలోను, అంతకు పూర్వం, ఆ తరువాత కూడా అనేక సందర్భాలలో వారితో సన్నిహితంగా వ్యక్తిగతమైన పరిచయ భాగ్యం నాకు కలిగింది. చాలా సౌశీల్యలు సహృదయులు, ఎన్నోవిధాలుగా దేశ భక్తిని వెల్లడిస్తూ పనిచేసేవారు ఎప్పటి కైనా ఈ దేశంలో మంచి వాతావరణం నిర్మాణం కావాలని కృషిచేసిన పెద్ద మనిషి. అటువంటి వారు మన మధ్య లేకుండా పోయినందుకు సభిపక్షాన సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబానికి సానుభూతిని తెలియచేస్తున్నాను.

శ్రీ సి. హెచ్. కాశయ్య (కొత్తగూడెం):— అధ్యక్షా, సభా నాయకులు డా. చెన్నారెడ్డిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానంతో నేను ఏకీభవిస్తున్నాను. భీమసేన్ సచార్‌గారు స్వతంత్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన వక్తి. స్వతంత్ర సముపార్జన కోసం అఖండమైన త్యాగం చేసినవారు. వారి జీవితం, వారి త్యాగాలు అనేకమంది నాయకులకు కార్యకర్తలకు, ఈ తరం వారికి రాబోయే తరం వారికి ఉత్తేజాన్ని కలిగించాయి. వారు ఆంధ్ర ప్రదేశ్ గవర్నరుగా ఇక్కడ నెలకొల్పిన సత్ సాంప్రదాయాలు ంధ్ర యువకులకు రాజకీయ రంగంలో పనిచేసే కార్యకర్తలకు ఎంతో ఉపయోగకరమైనవి. అన్నింటికంటె ముఖ్యమైనది దేశ స్వాతంత్ర్యం ప్రమాదమైన పరిస్థితులలో పడి నప్పుడు ఎమెర్జెన్సీ దౌష్ట్యాలు విలయ తాండవం చేస్తున్నప్పుడు దేశ భక్తునిగా త్యాగాలతో సముపార్జించిన స్వతంత్రం నిలబెట్టుకోవాలనె దృఢ సంకల్పంతో ఆకాంక్షతో వయస్సుతో లెక్క చేయకుండా త్యాగంచేసి ఎమెర్జెన్సీ దౌష్ట్యానికి బలియై నియంతృత్వపు పోకడలకు వ్యతిరేకంగా జైలుకు పోయి దేశ చరిత్రలో ప్రత్యేకమైన స్థానాన్ని, యువకులకు ఉత్తేజం కలిగించే సత్ సాంప్రదాయాన్ని నెలకొల్పిన శ్రీ భీమసేన్ సచార్‌గారి అకాల మరణానికి హృదయ పూర్వకమైన సంతాపాన్ని తెలియచేస్తున్నాను.

శ్రీ బి. శ్రీరామమూర్తి (పరవాడ).— అధ్యక్షా, భీమ్‌సేన్ సచార్‌గారు స్వాతంత్రం సమర యోధులు. సుప్రసిద్ద జాతీయ వాది. ఆఖరి క్షణము వరకు కూడ ప్రజాస్వామ్యపు విలువలకొరకు పోరాడిన మహానాయకుడు. వారు మన రాష్ట్రానికి చేసిన సేవలను ఉగ్గడిస్తు, వారి మరణము పట్ల సభానాయకులు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానమును మా పార్టీ తరపున బలపరుస్తూ శలవు తీసు కుం టున్నాను. 8-40 a. m.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం):— అధ్యక్షా, భీమ్‌సేన్ సచార్‌గారు స్వాతంత్ర్య పోరాటం ఉద్యమములో పాల్గొనిన వ్యక్తి, 40 సవత్సరములకు పైగా రాజకీయ జీవితములో గడిపారు. మన రాష్ట్రానికి గవర్నరుగా వున్నారు. వారి మరణానికి మా పార్టి తరపున సంతాపమును తెలియచేస్తున్నాను అలాంటి స్వాతంత్ర్య యోధులు తమ జీవితమంతా రాజకీయాలలోనే గడిపనవారికి ప్రజాస్వామ్యము అని చెప్పుకుంటున్న మన దేశములో ఎమర్జెన్సీ టైములో నిర్బంధ విధానాలకు గురి కావడము చాల దురదృష్టకరము. మాజీ గవర్న

ర్లకు, మాజీ రాజకీయ నాయకులకు ఇటువంటి దుర్గతి భవిష్యత్తులో పట్టకుండా వుండే విధంగా మన ప్రభుత్వము తన శక్తి కొలది కృషి చేస్తుందని ఆశిస్తున్నాను. భీమ్ సేన్ సచార్ గారి మరణము పట్ల సభానాయకులు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానమును మా పార్టీ తరపున బలపరుస్తున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):— అధ్యక్షా, భీమ్ సేన్ సచార్ గారి మరణము పట్ల సభానాయకులు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానముతో ఏకీభవిస్తున్నాను. వారు మన రాష్ట్రానికి గవర్నరుగా పని చేశారు. గొప్ప రాజకీయ చరిత్రగల వ్యక్తి. వారి మరణానికి మా పార్టి తరపున సంతాపమును తెలియచేస్తున్నాను.

شری سلطان صلاح الدین اویسی ( حار مینار ) :- اسپکر صاحب - ایوان میں جو قرارداد تعزیت پیش کی گئی ہے میں اس کی پوری پوری تائید کرتا ہوں کہ شری بھیم سین سچر ایک نفیس اور شریف آدمی تھے - ان کی موت سے ناقابل تلافی نقصان ہوا ہے - میری اور میری پارٹی کی پورے ہمدردیاں انکے پسماندگان کے ساتھ ہیں -

Mr. Speaker:—The question is:

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Bhimsen Sachar, a former Governor of Andhra Pradesh and conveys its deep sense of sympathy to the members of the bereaved family".

The motion was adopted nem con all members standing.

re: (2) On demise of Sri R.S.R.K. Ranga Rao (Raja of Bobbili) a former Premier of the Madras Presidency and a former member of Andhra Pradesh Legislative Assembly.

**Dr. M. Channa Reddy:**—Sir, I move:

"This House Places on record its deep sense of sorrow at the demise of Sri R.S.R.K. Ranga Rao (Raja of Bobbili) a former Premier of the Madras Presidency and a former member of Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family".

Mr. Speaker:—Motion moved.

డా. ఎమ్. చెన్నారెడ్డి:— అధ్యక్షా, ఈ సంతాప తీర్మానము బొబ్బిలి రాజాగారి మరణానికి సంబంధించింది. ఉమ్మడి మద్రాసు రాష్ట్రములోను, ఆంధ్ర రాష్ట్రములోను వున్న చాలా మందికి వారితో సంబంధము వుంది. శ్వేత రామకృష్ణ రంగారావు బహద్దర్ బొబ్బిలి రాజా అనే పేరుతో సుప్రసిద్ధులుగా వుండేవారు. ఆ రోజులలో మద్రాసు రాష్ట్రానికి ప్రీమియర్ గా పనిచేశారు. 1932 నుంచి

1937 వరకు ప్రీమియర్‌గా వుండిరి. వారి కాలములో అభివృద్ధి కరమైన, ప్రగతిశీలమైన మార్పులు చేసిన విషయము మనకు బాగా తెలుసు. తాలూకా బోర్డులను రద్దు చేసి పరిపాలనలో మార్పు తీసుకువచ్చిన విషయము ముఖ్యముగా చెప్పుకుంటారు. తరువాత ప్రజా ప్రతినిధులు వుండే ప్రభుత్వము వచ్చిన ఘట్టము మొదలైనది. పాత శకానికి సంబంధించి ప్రీమియరుగా వున్న వారిలో వారు ఒకరివారు. చాల ప్రజాస్వామికముగా పని చేసిన ప్రతిష్ట వారికి దక్కినది. మన ఆంధ్ర ప్రాంతములో పేర్కొన్న సుప్రసిద్ధమైన కుటుంబాలలో వారి కుటుంబము ఒకటి. వారి తండ్రికి ఆంధ్ర యూనివర్శిటీకి ప్రోఛాన్సలర్‌గా పని చేసిన గౌరవం దక్కినది. వీరు కూడ ఎన్నో సంవత్సరములు ప్రోఛాన్సలర్‌గా వున్నారు. మద్రాసులో పని చేసే ఒక జిల్లా కలెక్టరు తెలుగులో వ్రాసిన ఒక పుస్తకాన్ని అచ్చువేయించడానికి వీరు సబ్సిడైజ్ చేసి తెలుగు భాషను, సాహిత్యాన్ని పోషించారు. పరిశ్రమలను స్థాపించడములో గాని వ్యాప్తి చేయడములో గాని చాలా శ్రద్ధ తీసుకుని పనిచేస్తూ వచ్చారు. ఈ రాష్ట్ర శాసనసభలో 1962 నుంచి 1967 వరకు మనతో పాటు సభ్యులుగా వున్న సంగతి చాలమంది సభ్యులకు తెలుసు. చాల సౌమ్యంగా వుండే పెద్ద మనిషి. ఆ వయస్సులో కూడ అసెంబ్లీ కార్యక్రమాలలో చాల ఉత్సాహమును చూపిస్తూ వుండే సంగతి నాకు బాగా గుర్తుకు వస్తున్నది. అటువంటి వారు ఈ నెల 10వ తేదిని కొంత కాలము జబ్బుతో వుండి దివంగతులైనారు. వారి మరణముపట్ల సంతాప తీర్మానమును మూవ్ చేస్తూ వారి కుటుంబానికి ఈ సభా పక్షమున సానుభూతిని తెలియచేస్తున్నాను. ఈ తీర్మానమును అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ జి. లచ్చన్న:—అధ్యక్షా, బొబ్బిలి రాజాగారు శ్రీకాకుళం జిల్లాకు చెందిన వారు. వారు అనేక రంగాలలో పని చేశారు. జస్టిస్ పార్టీకి మూల స్థంభముగా వుండి ఆ పార్టి తరఫున మద్రాసు ప్రెసిడెన్సీకి చివరి ప్రీమియర్‌గా పని చేసి ప్రజల అదరాభిమానాలు చూరగొన్న వ్యక్తి. మరల ఇక్కడ 1967లో మెంబరు అయినారనుకొంటాను. 34 వేల మెజారిటితో ఇండిపెండెంట్ మెంబరుగా ఎన్నికయి తరువాత కాంగ్రెసుపార్టిలో చేరి 1972 వరకు ఇక్కడ సభ్యులుగా వుండి పని చేసిన పెద్దలు. చాల పట్టుదల గల వ్యక్తి అని ప్రత్యేకంగా చెప్పవలసిన పని లేదు. ఏ పార్టీలో వున్నా ఆ పార్టీయొక్క ఆశయాల గురించి, సిద్ధాంతాల గురించి గట్టిగా పట్టుదలతో పని చేసిన వ్యక్తి. ఒక మాట అంటే దానికి మరల మార్పు అనేది వుండదు. అనే ప్రతిష్టను సంపాదించుకున్న వ్యక్తి. శ్రీ రామకృష్ణగారు ముందుగా పరిశ్రమలను స్థాపించారు. జమీందారీలు రద్దు అవుతాయని గ్రహించి దేశంలో పరిశ్రమలను అభివృద్ధి చేయాలనే కార్యక్రమాన్ని తీసుకున్న మొదటి వ్యక్తులలో వీరు ఒకరు అని చెప్పవచ్చు. వారి మరణ సందర్భంలో సభానాయకులు ప్రవేశ పెట్టిన తీర్మానమును మాపార్టీతరఫున బలపరుస్తూ వారి ఆత్మకు శాంతిని ప్రసాదించాలని భగవంతుం కోరుతూ శలవుతీసు కుంటున్నాను.

8-50 a m శ్రీ బి. శ్రీరామమూర్తి :— అధ్యక్షా, బొబ్బిలిరాజావారు జస్టిస్ పార్టీలో పెద్దలు, ఆ పార్టీ తరఫున ఆ రోజుల్లో ప్రెమియర్ చేసినవారు, ఆ రోజుల్లో జాతీయ చరిత్రలోనే కలంకం కల్గిన సంఘటన జవహర్ లాల్ నెహ్రూ గారు బొబ్బిలి వచ్చినప్పుడు జరిగింది. అది ఇంకా నాస్మృతిలో మెదులుతోంది. ఆ ఘటనను ఎప్పటికీ మర్చిపోలేము వారు ఆ పార్టీని నమ్ముకున్నారు. ఆ జస్టిస్ పార్టీలోనే వున్నారు. ఆ పార్టీకే అకుంఠితమైన సేవ చేశారు. ఆ పార్టీ తరఫుననే ప్రైమియర్ గా పని చేశారు. వారు పని చేసిన కాలంలో చెప్పుకోదగిన కొన్ని పనులు వున్నాయి. ఇనాం ఎబాలిషన్‌కు దారి తీసిన సంఘటనలు, ఏకపట్టాలు రద్దుచేసే చర్యలు నాకింకా గుర్తులో వున్నాయి, దీక్ష, పట్టుదలకల వ్యక్తి, క్రమశిక్షణను నమ్ముకున్న వ్యక్తి. ఈ శాసనసభకు ఎన్నికైన వ్యక్తి, పారిశ్రామికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే ఆకాంక్షతో పాటు పడిన వ్యక్తి. వారి ఆకస్మిక మరణానికి నా సంతాపాన్ని తెలియచేస్తూ సభానాయకులు వెల్లడించిన భావాలతో ఏకీభవిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. సుందరయ్య: — అధ్యక్షా, బొబ్బిలిరాజావారు మన శాసనసభ మాజీ సభ్యులు వారు జస్టిస్ పార్టీలో వుంది, అనేక ముఖ్యమైన పదవులలో వుంది దేశానికి చేసిన సేవ గురించి సభానాయకులు, ముఖ్యమంత్రిగారు వివరించారు. వారి రాజకీయాలు ఏమైనా ఆంధ్ర దేశంలోని ప్రముఖ వ్యక్తులలో ఒకరుగా. మాజీ శాసనసభ్యులుగా వారి మరణానికి మా పార్టీ తరఫున సంతాపమును తెలియచేస్తున్నాను. సభానాయకులు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:— అధ్యక్షా, బొబ్బిలిరాజాగారు ఆంధ్రదేశ రాజకీయాలలో ప్రముఖ వ్యక్తిగా వుండినారు. సభానాయకులు ప్రవేశపెట్టిన తీర్మానంతో ఏకీభవిస్తూ, వారి మరణానికి సంతాపాన్ని ప్రకటిస్తూ మా పార్టీ తరఫున వారి కుటుంబానికి మా సానుభూతిని తెలియచేస్తున్నాను.

شری سلطان صلاح الدین اویسی ( چارمینار ) :- اسپیکر صاحب - ایوان میں جو قرارداد تعزیت راجہ صاحب بوبلی کے انتقال پر پیش کی گئی ہے - میں اور میری پارٹی اس کی پوری پوری تائید کرتی ہے - اور ان کے پسماندگان سے دلی ہمدردی کا اظہار کرتی ہے -

శ్రీ సి. హెచ్. పరశురాంనాయుడు (పార్వతీపురం): — అధ్యక్షా, బొబ్బిలిరాజావారు బొబ్బిలి తాలూకా వారైతే నేను సాలూరు తాలూకాలో వుండేవాడ్ని, బొబ్బిలి రాజావారు చనిపోయే ముందు రెండు మూడు సార్లు వారిని కలిసే భాగ్యం నాకు కల్గింది. కార్యక్రమాలలో వారి పట్టుదల, కర్తవ్య నిర్వహణలో వారి దీక్ష నేను గుర్తించాను. వారు ఆదర్శ పురుషులు అనే చెప్పాలి. వారి దృక్పథం కన్సర్వేటివ్ దృక్పథం కావచ్చు. అయినా వారి దీక్ష

చెప్పనలవి కానిది వారు సమిష్టి మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రిగా 1934 నుండి 37 వరకూ పని చేశారు. జమిందారీ రద్దు అవుతుందని తెలుసుకుని, జమిందారి పోయినా సరే ఆర్థికంగా, సాంఘికంగా వారి కుటుంబాల వారికి కాని, ఆ ప్రాంతాల వారికి కాని, లోపం రానివ్వకుండా అవసరమైన పరిశ్రమలను పెట్టి అక్కడి ప్రజలందరకూ ఎంతో ఉపకారం చేశారు. ఆయన ముఖ్యమంత్రిగా వున్న కాలంలో అక్కడ ఉన్న చిన్నచిన్న నదులమీదా, ఏరుల మీద బ్రిడ్జిలు కట్టించి రాష్ట్రం మొత్తంకు రవాణా సౌకర్యం వుండేట్లు చేశారు. చెరకు పంటకు సంబంధించి ఎన్నో ప్రయోగాలు చేసి వ్యవసాయకర్తగా వున్నారు. ఎకరానికి 120 టన్నులు పండించడం సాధ్యంఅని నిరూపించిన వ్యక్తి. ఆ వ్యక్తి అసలు కనబడటమే కష్టం. కనబడి, కలుసుకొని మాట్లాడిన పిదప, ఇది జరుగుతుంది అని ఆయన చెబితే ఆ పని ఎట్లా అయినా సాధించేవారు కన్సర్వేటివ్ అయినా ప్రజలందరికి అభిమానం పొందిన వ్యక్తి. సమితికి కాని, ఎసంబ్లికి కాని, పార్లమెంటుకు కాని ఆయన పెట్టిన అభ్యర్థి గెలుపొందారు. వారు ఆ విధంగా ఎంతో పేరు ప్రతిష్టలు సంపాదించారు. స్వతంత్ర పోరాటంలో బొబ్బిలి ఎంతో పేరు పొందింది స్వతంత్ర పోరాటం అన్నది ఒక్క కాంగ్రెసు పార్టీ కాదు. ఇటు నైజాము, అటు బుస్సి. విజయనగర రాజులు కలసి వచ్చినాసరే మేము చని పోతాం కాని సరెండర్ కాము అని చెప్పి, మేము బానిసలుగా వుండను అని చెప్పి అంతా చనిపోయిన బొబ్బిలి చరిత్ర ఎవరూ మరువ లేరు. వారి ఆత్మకు శాంతి కలుగుగాక అని ప్రార్థిస్తూ ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:— సభానాయకులు వెలిబుచ్చిన అభిప్రాయాలతో, ప్రతిపక్షనాయకులు, ఇతర సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలతో ఏకీభవిస్తూ భగవంతుడు వారి ఆత్మకు శాంతి ప్రసాదించాలని ప్రార్థిస్తూ రెండు నిముషాలు మౌనంగా నిలబడాలని కోరుతున్నాను.

Mr. Speaker:— The question is:

"This House places on record its deep sense of sorrow at the demise of Sri R.S.R.K. Ranga Rao (Raja of Bobbili) a former Premier of the Madras Presidency and a former member of Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family".

The motion was adopted nem con all members standing.

(3) On the demise of Sri Venkata Lakshminarasimha Rao Pantulu, former Member of the Legislative Assembly.

Mr. Speaker:— It was brought to my notice that Sri Venkata Lakshminarasimharao Pantulu, a former Member of the Legislative Assembly has expired on 16–1–1978. He was born on 1—1—1890 and was elected to the First Andhra Assembly and acted as Temporary Speaker. I place the following resolution for acceptance of the House.

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Venkata Lakshminarasimharao Pantulu' a former Member of the Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family".

The question is:

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Venkata Lakshminarasimharao Pantulu, a former Member of the Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family".

The motion was adopted nem con all members standing.

Papers Laid On The Table

Sri G.V. Sudhakar Rao:—Sir, I beg to lay on the Table a copy of the Andhra Pradesh General Sales-Tax (Amendment) Ordinance, 1978 (A.P. Ordinance No. 2 of 1978) as required under Article 213 (2) (a)of the Constitution of India.

Sri Nizam Vali:—Sir, I beg to lay on the Table a copy of the Public Wakfs (Extension of Limitation) Andhra Pradesh Amendment) Ordinance, 1978 (A.P. Ordinance No. 1 of 1978) as required under Article 213 (2) (a) of the Constitution of India.

Mr, Speaker:—Papers laid on the Table.

9-00 a.m. శ్రీ జి లచ్చన్న:— అధ్యక్షా, ఇందాక సుధాకరరావుగారు ప్రవేశపెట్టిన పేపరు సేల్స్‌టాక్సు అర్డినెన్సుకు సంబంధించింది. దాని గురించి చర్చించడానికి కొంత అవకాశం యిస్తే సభ్యులు ఏమైనా సూచనలు చేర్పులు చేయడానికి వీలుంటుంది.

మిష్టరు స్పీకరు:— తరువాత వస్తుంది.

Sri G. Latchanna:— So this will be discussed again.

GOVERNMENT MOTIONS.

Constitution of the Committee on Public Accounts.

Dr. M. Channa Reddy:— Sir, I beg to move:

"That the members of this House do proceede to elect in the manner required by rule 250 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 15 members from among their number to be members of the Committee on Public Accounts for the financial year 1978-79".

"That this House recommends to the Andhra Pradesh Legislature Council that they do agree to nominate fiive members from

Legislative Couucil to be on the Committee on Public Accounts of this House for the financial year 1978-79".

Mr. Speaker:— Motion moved.

Constitution of the Committee on Estimates.

Dr. M. Channa Reddy:— Sir, I move:

"That the members of the House do proceed to elect in the manner required by Rule 252 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly 15 members from among their number to be members of the Committee on Estimates for the financial year 1978—79".

"That this House recommends to the Andhra Pradesh Legislative Council that they do agree to nominate five members from Legislative Council to be on the Committee on Estimates of this House for the financial year 1978-79".

Mr. Speaker:— Motion moved.

Constitution of the Committee on Public Undertakings.

Dr. M. Channa Reddy :—Sir, I move :

"That the members of this House do proceed to elect in the manner required by rule 255 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, fifteen members from amongst its members to be Members of the Committee on Public Undertakings for the financial year 1978-79."

"That this House recommends to Legislative Council that they do agree to nominate five members from Legislative Council to be on the Committee on Public Undertakings of this House for the financial year 1978-79."

Mr. Speaker :—Motion moved.

(Pause)

Mr. Speaker :—In accordance with the regulations made by me for the conduct of elections according to the principle of proportional representation by means of single transferable vote I fix the following programme for election to the Committee on Public Accounts, for the year 1978-79, the Committee on Estimates for the year 1978-79 and the Committee on Public Undertakings for the year 1978-79.

Last date for receiving nominations.. 1-30 p.m on 21-3-78.

Last date for scrutiny. of nominations .. 11-00 a.m on 22-3-78

Last date for withdrawal of candidature.. 1-30 p.m on 28-3-78,

Date on which a poll shall if necessary be taken is 10 a. m. to 3-00 p. m. on 30-3-78 in the Committee Room of the Assembly Buildings.

## ANNOUNCEMENT

re: Placing a copy of the Governors Address on the Table of the House'

Mr. Speaker :—I have another announcement to make. As hon. Members are aware, the Governor was pleased to address the members on 16-3-78, a true copy of which is also placed on the table of the House.* Amendments to the Motion of Thanks to the Governor will be received by the Secretary, Legislature up to 10-00 a.m. on 20-3-1978.

### Motion on Address by the Governor.

Sri Kona Prabhakara Rao :—Sir. I move:

"That the members of the Andhra Pradesh Legislative Assembly assembled in this session are deeply grateful to the Governor for the Address which she has been pleased to deliver to both the Houses of the Legislature on 16 3..1978.

Mr. Speaker;—Motion moved.

శ్రీమతి మల్లు స్వరాజ్యం (తుంగతుర్తి) :—అధ్యక్షా, కార్యక్రమాన్ని తెలుగులో నడిపిస్తే బాగుంటుంది. అందరము తెలుగువారమే. మీరు యింగ్లీషులో చదువుతున్నారు ఫాలో కావడం కష్టంగా వుంటుంది.

శ్రీ ఎన్. నర్సింహారెడ్డి (ముషీరాబాదు) :—అధ్యక్షా. తెలుగుతోనే నడిపిస్తే బాగుంటుంది.

శ్రీ కోన ప్రభాకరరావు (బాపట్ల) :—అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగము మీద నా అభిప్రాయాలు చెప్పేముందు ఒకటి మనవి చేస్తాను. అన్ని పార్టీలు కలిసి స్పీకరుగారిని ఏకగ్రీవంగా ఎన్నుకొని సత్సాంప్రదాయాన్ని నెలకొల్పారు. అదే విధంగా ముందు జరగవలసిన కార్యక్రమం, ముఖ్యంగా లీడర్ ఆఫ్ ది అపోజిష నుకు కేబినెట్ మినిస్టరు హోదా యిస్తే బాగుంటుంది. అలా చేయించాలని లీడరు ఆఫ్ ది హౌస్‌ను కోరుతున్నాను. అలాగే ఎలక్షను ఆఫ్ డిప్యూటి స్పీకరు వుంది; అపోజిషను పార్టీస్‌తో సంప్రదించి వారిలో నుండి ఒకరిని ఎన్నుకుంటే బాగుంటుందనే అభిప్రాయాన్ని సూచిస్తున్నాను. అంతేకాదు, ఎలక్షనులో అనేక విధాల అనేక పార్టీలు వారి వారి ప్రోగ్రామ్స్‌ను ప్రజలముందు పెట్టారు. ప్రజలు ఒకతీర్పునిచ్చారు. ఆతీర్పును అనుసరించి ఈ 5 సంవత్సరాలు కూడ యీ ప్రభుత్వ కార్యకలాపాలు జరుగుతాయి. ఏపార్టీ వారు అయినా వారి ఎలక్షన్ మేనిఫెస్టో ఏది అయినా అంతరంగికంగా వుండేది ప్రజలకు మేలు చేయాలనేది. అన్ని పార్టీలు ఆ విషయాన్ని వుటంకించి వుంటాయి. వారు వారు రూపొందించిన కార్యక్రమాలలో మార్పులు వుండవచ్చు. అందరి ధ్యేయం ఒకటే అయినప్పుడు యివాళ ప్రజలతీర్పు

* See Appendix or the Address.

ప్రకారము ప్రభుత్వం ఏర్పాటు చేసి నడుపుతున్న పార్టీతో సహకరించి, ప్రజలకు అవసరమైనటువంటి విధంగా ప్రభుత్వాన్ని నడిపేందుకు కన్‌స్ట్రక్టివ్ క్రిటిసిజమ్‌తో యిప్పుడు యిచ్చినటువంటి సహకారం ముందు కూడ యివ్వాలని అసెంబ్లీలో జరిగే ప్రొసీడింగ్సు చక్కగా సత్సాంప్రదాయంతో హుందాతనంగా నడుపాలని అన్ని పార్టీలవారిని కోరుతున్నాను. పోతే మన గవర్నరుగారు తమ ప్రసంగములో ఎలక్షన్సు గురించి ప్రస్తావించాను. నిజమే, ఎలక్షన్సు చాలా ప్రశాంతంగా జరిగాయి. లక్షా 80 వేల మంది వుద్యోగస్తులు యిందులో పాల్గొన్నారు. కాని ముఖ్యంగా మన కంటికి అగుపడుతున్న దేమంటే పోలీసు బందోబస్తు చాలా మిగరుగా వున్నట్లుంది. ఎక్కడ కూడ పోలీసువారి ప్రెజన్సు అంతగా అగుపడ లేదు, ఉన్న చోట్ల కూడ వారి యింటర్‌ఫియర్సు లేకుండా పోయింది. అక్కడక్కడ కొన్ని ప్రదేశాలలో ఏర్పడినటువంటి స్కేర్ యింప్రెషను-సైకాలజీ ఏదైనా ఒక పార్టీవారు మరొక పార్టీవారిని ఓటు చేయకుండా చేసిన ప్రయత్నాలను మనము ప్రతిఘటించలేక పోయాము. పార్టీలలో కాండక్ట్ ఆఫ్ ఎలక్షన్సు గురించి మార్పులు వస్తే తప్ప యివి సక్రమంగా జరుగవనే అభిప్రాయం వుంది. గత 30 సంవత్సరాలుగా ఎన్నికలలో పాల్గొంటూ యివాళ ప్రజాస్వామ్యములో ఎన్నికలు వున్నప్పుడు, ప్రతి వారికి ఎన్నికలు సక్రమంగా జరిగే పద్ధతులు ఏవైనా వస్తాయా అనే సంకోచం లేకపోలేదు. ఎందుకంటే ప్రతి పార్టీకి ఒక ఏలక్షను మేనిఫెస్టో, ప్రోగ్రామ్ వున్నాయి. ఆ ప్రోగ్రామ్‌ను ప్రజల ముందు పెడుతారు, వారి తీర్పు అడుగుతున్నారు. అయితే ముఖ్యంగా యీ ఎన్నికలు వాటికే పరిమితం అయి లేవు. దురదృష్టవశాత్తు కులముతో, డబ్బుతో, తాగుడుతో యిలాంటి ప్రలోభాలు పెట్టి ఎలక్టోరేట్‌ను పుష్కలంగా ఓటు చేయవలసిన వాతావరణం కలిగించి మనం మనమే పోటిలు పడి ఏదో గెలవడమే ప్రధానమనే విధంగా చేయడం వల్ల కొన్ని పార్టీలవారికి ఎలక్షన్సు మీద నమ్మకం పోగొడుతున్నాము. కేవలం డబ్బు వున్నవాడే గెలుస్తాడు, పార్టీలవారు ప్రధానంగా ప్రోగ్రామ్స్, పాలసీలు, వీటి మీద ఒక నిర్ణయం తీసుకోవడం లేదనే వాతావరణం సృష్టించబడుతున్నది. ఈ ప్రజాస్వామ్యానికి ఎప్పటికయినా గొడ్డలిపెట్టు అనే అభిప్రాయం ఉంది. ఎలక్షన్సు అయినాయి, ఎవరో గెలిచాము. ఇప్పుడు ప్రశాంత వాతావరణం పోకుండా చూడవలసిన పరిస్థితి వుండగా ఈ టెన్షను ఇంకా నడుస్తున్నది.

మిస్టర్ స్పీకర్ :—ఒక గౌరవసభ్యుడు మాట్లాడుతున్నప్పుడు స్పీకర్‌కు, ఆ 9-10 a. m.
గౌరవ సభ్యునకు మధ్య మెంబర్లు, కొంతమంది మంత్రులు అటు ఇటు వెలుతున్నారు. అది విరుద్ధము, మంచిది కాదు. కాబట్టి స్పీకర్‌కు మాట్లాడే గౌరవ సభ్యునికి మధ్య ఎవరూ పోకూడదు.

శ్రీ కోన ప్రభాకర రావు :—మన ముఖ్యమంత్రిగారు త్వరలోనే పంచాయతీ రాజ్ ఎలక్షన్సు, మునిసిపల్ ఎలక్షన్సు నడుపుతామని వాగ్దానం చేయడంవల్ల ఈ టెన్షను ఇట్లాగే కంటిన్యూ అయితే ఈ ఎలక్షన్సులో కలసి వస్తుందనే దురభిప్రాయంతో కొన్ని రాజకీయ పార్టీలు ప్రజలను రెచ్చగొడుతూ వుంటే దానివల్ల ప్రజలకు చాలా నష్టం జరుగుతుందని నేను చెప్పకతప్పదు.

శ్రీ సి.హెచ్. కాశయ్య :— అధ్యక్షా, వారు అసలు గవర్నరు అడ్రెసును మీద మూవ్ చేసారా ? వారు మోషన్ మీద మాట్లాడుతున్నారా లేక వారి స్వంత అభిప్రాయాలు మాట్లాడుతున్నారా ?

శ్రీ కోన ప్రభాకరరావు :— నేను మోషన్ మీదే మాట్లాడుతున్నాను. మోషన్‌లో వారు ప్రశాంత వాతావరణంలో ఎలక్షన్సు జరిగాయని అన్నారు. దానితో ఏకీభవిస్తున్నాను కాని కొన్ని ప్రత్యేక కారణాలవల్ల......

శ్రీ పి. జనార్దనరెడ్డి (కమలాపూర్) :— అధ్యక్షా, పాయింట్ అఫ్ ఆర్డర్. ఈ గవర్నరు గారి ప్రసంగం అంతా పాతది అయిపోయింది, ఎందుకంటే ఇది ముఖ్యమంత్రిగారు ప్రెస్ కాన్ఫరెన్సులో చెప్పారు.

Mr. Speaker : — There is no point of order, Please resume your seat. I am not giving permission.

శ్రీ పి. జనార్దనరెడ్డి :— అలాగే చేయడం గవర్నరుగారి డిగ్నిటీకి భంగం.

Mr. Speaker : —When I do not give you permission and if you go on speaking, then I will have to take some other action.

Sri P. Janardhan Reddy : —That is not proper.

శ్రీ జి. లచ్చన్న :— సాధారణంగా పాయింట్ ఆఫ్ ఆర్డరు రెయిజు చేసినప్పుడు గౌరవసభ్యుడు చెప్పిన విషయమంతా విని పాయింట్ ఆఫ్ ఆర్డరు ఉన్నదీ లేనిదీ తమరు చెప్పాలి కాని అసలు చెప్పే పాయింట్ అఫ్ ఆర్డరు వినకుండా అందులో పాయింట్ ఆఫ్ ఆర్డరు లేదంటే అది అంత సభ్యత కాదు.

మిస్టర్ స్పీకర్ :— అసలు పాయింట్ ఆఫ్ ఆర్డరు చెప్పకుండా పెద్ద ఉపన్యాసం మొదలు పెడితే ఎలాగ ?

శ్రీ జి. లచ్చన్న :— సభ్యుడు పాయింట్ ఆఫ్ ఆర్డరు గురించి చెప్పకుండానే నో పాయింట్ ఆఫ్ ఆర్డరు అని చెప్పడం మంచిది కాదు.

మిస్టర్ స్పీకర్ :— నాకు తెలుసు.

శ్రీ జి. లచ్చన్న :— మీరు ప్రతిపక్షంలో వున్నప్పుడు మీరు కూడా ఇలాగ చాలాసార్లు చెప్పినట్లు నాకు జ్ఞాపకం.

శ్రీ కోన ప్రభాకరరావు :— ఎలక్షన్సు నడిచేటప్పుడు ఓటరు రెండుసార్లు ఓటు చేయకుండా ఒక మార్కు పెడుతున్నాము. దానిని ఇండెలిబుల్ ఇంకు అంటున్నాము. దానిని చేతివ్రేలికి గుర్తుగా పెట్టిన తరువాత తుడిచివేయడానికి చాలా మార్గాలు కనిపెడుతున్నారు. అది పెరిగిపోతున్నది అంటున్నారు. దీనివల్ల కరప్షన్ ప్రాక్టీసెస్ చేయడానికి అవకాశం ఏర్పడుతున్నది. కాబట్టి ఈ విషయం ఎలక్షను కమీషనరు దృష్టికి తీసుకొనివచ్చి ఇటువంటి దురాచారాలు జరుగకుండా చూడవలసిన అవసరం వుంది. గవర్నరుగారి ప్రసంగంలో నవంబరు 19వ తేదీన జరిగిన ఘోర ప్రమాదం గురించి, ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి చెప్పడం తటస్థించింది. కాని ఒక విషయం వారు చెప్పడం మరచిపోయారు.

లేకపోతే వారి దృష్టికి తీసుకొని రాలేదేమో. ఆంధ్ర రాష్ట్రంలో—గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాలలో మొన్న వచ్చినటువంటి తుఫాను కాకుండా అంతకుముందు రెండు సంవత్సరాలుగా 3, 4 సార్లు వరుసగా గాలి వానలు రావడం, పెస్టులవల్ల నష్టపడడం జరిగింది. రైతాంగం ఎంతో తీవ్రంగా నష్టపడడం జరిగింది. దానిని గురించి అన్ని పార్టీల వారు ప్రభుత్వం దృష్టికి తీసుకొనివచ్చారు కాని దానికి సరైన ఫలితం రాలేదు. గాలివాన వచ్చిన తరువాత—నవంబరు 19వ తేదీ తరువాత సత్వర చర్యలు తీసుకున్నారు కాని రిహాబిలిటేషను గురించి తీసుకోవలసిన చర్యలు ముఖ్యంగా రైతాంగాన్ని చాలా నిర్లక్ష్యం చేసారు అనేటటువంటి భావం రైతులలో వుంటే అది కాదనడానికి వీలు లేదు. ఇంటికి రూ. 150 లు ఇచ్చారు. అది కూడా త్వరగా ఇచ్చారు. అయితే ఒక్కొక్క ఇంటికి జరిగిన నష్టం వెయ్యి రూపాయల నుంచి 5, 10 వేల రూపాయల వరకు వుంటే మనం ఇచ్చినటువంటి రూ. 150 లు సింబాలికల్‌గా ఇచ్చాము కాని వారు మళ్ళీ వాళ్ల కాళ్లమీద నిలబడి వారంతట వారు కట్టుకునే స్థితిగతులు ఏర్పాటు చేయలేదు. అది సరైన పద్ధతులలో కాని, మోతాదులో కాని చేయలేదు. దివిసీమలో అయితే విపరీతమైన ప్రాణ నష్టం జరిగింది దానిని ఎవరూ కాదనలేరు. బాపట్ల, రేపల్లె తాలూకాలలో జరిగినటువంటి ఆస్తి నష్టం ఇంత అంత అని చెప్పడానికి వీలులేదు. బాంబులు వేస్తే ఎలాగ గ్రామాలు శిధిలావస్థలో వుంటాయో అలాగ వున్నాయి. సిమెంటు కాంక్రీటుతో కట్టిన భవనాలు తప్ప మిగిలినవి కూలిపోయాయి. పెద్దపెద్ద ఫ్యాక్టరీల పైకప్పులు ఎగిరిపోయాయి. కర్లపాలెం గ్రామం చూస్తే కడుపు తరుక్కుపోతుంది. వారికి 5, 10 సంవత్సరాలు మంచి పంటలు పండితే తప్ప వారు కోలుకోలేరు. రూ 100 కోట్ల విలువ చేసే ఆస్తి నష్టం మనం ఏ విధంగా పూరించగలం, ఏవిధంగా రైతులకు సహాయం చేయగలము అని ఆలోచన చేస్తే దీనిని పూర్తిగా విస్మరించాము అనిపిస్తుంది. రు. 150 లు ఇచ్చిన తరువాత కొన్నిసదుపాయాలు ఇవ్వడానికి ప్రయత్నంచేసారు. బొంగులు, తాటాకులు, వస్త్రాలు ఇటువంటివి పంపించారు అక్కడికి. ఆ నెల 25 వ తేదీన బాపట్లలో ఆల్ పార్టీస్ కమిటీ వేసి అవన్నీ పర్యవేక్షించాము. బాపట్లకు 70 వేల బొంగులు పంపించారు. అచ్చట పోయిన ఇళ్ళ సంఖ్య 74 వేలు. ఇంటికి ఒకబొంగు కూడా రాని పరిస్థితి వుంటే వారికి ఏవిధంగా ఇవ్వాలి? ఇలాగ ఏవి కూడా చాలినంత రాలేదు. అన్నీ కూడా సరిగా రాకపోవడం జరిగింది. ఆ రోజులలో వున్న ప్రభుత్వం వీటి గురించి చెప్పాలి. దివిసీమలో ఎక్కువ సహాయం జరిగింది. మిగిలిన చోట్ల నిర్లక్ష్యం చేయడం జరిగిందనే అభిప్రాయం ప్రజలలో లేకపోలేదు. పోయిన ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగారు ఒక పొరబాటు చేశారు.మండలి వెంకట 9-20 a.m.
కృష్ణారావుగారు కృష్ణాజిల్లాలో మంత్రిగా ఉన్నారు. వారు దివి సీమలో తుఫానుకు ఎఫెక్టు అయినవారు. వారిని రిహాబిలిటేషన్ మంత్రిగా నియమించడంతో వారు నిర్ణయాలు తీసుకునే అవకాశం లేకపోయింది. వచ్చిన సహాయం అంతా దివిసీమకే వెళ్ళింది అనే మాట వచ్చింది. వారు పంపిన సహాయం ఏమిటో డిటైల్సు చెబితే గాని ఈ కలిగిన అభిప్రాయం సరైందో కాదో చెప్పే పరిస్థితిలో లేను. సామా

న్యంగా ఎక్కువ అల్లరి చేయగలిగిన వారికి, గట్టిగా ఏడ్వగలిగిన వాళ్ళకే లాభం వస్తుంది; తప్ప నోరు మెదపలేనివారికి రాదు. ఏ ఏ ప్రాంతంలో ఎంత ఈ రిలీఫ్ పంపిణి చేయబడింది చూశాము. కేంద్ర ప్రభుత్వం టీమ్సు వచ్చాయి. జనతాపార్టీ వారు వచ్చారు. కాంగ్రెసు పార్టీవారు వచ్చారు. వారంతా వచ్చి చూసి ఒకే అభిప్రాయం చెప్పడం జరిగింది. ప్రాణనష్టం ఎక్కువగా దివిసీమలో జరిగింది. అపారమైన ఆస్తి నష్టం రేపల్లె, బాపట్ల తాలూకాలలో జరిగింది. అయితే మేము అల్లరి చేయనందువల్ల మాకు రావలసిన సహాయం కుంటుపడింది. శిస్తు రెమిషన్ ఇచ్చారు. ఎకరానికి దాదాపు వెయ్యి రూపాయలు ఖర్చుపెట్టే రైతుకు 50 రూపాయలు రెమిషన్ ఇచ్చినంత మాత్రాన పెద్దగా వచ్చే లాభం ఏమీ లేదు. పంటలు ఈ సంవత్సరం పోవడమే కాదు. గత సంవత్సరం కూడా పోయినాయి. బాపట్ల, రేపల్లె, తెనాలి తాలూకాలలో అంతకు ముందు సంవత్సరం కూడా పోయినాయి. చేలో మురిగిపోతున్న పంటను బయటికి తేవడానికి కూడా డబ్బులేని పరిస్థితి ఏర్పడింది. కొద్దోగొప్పో పంట బయటికి తెచ్చే పరిస్థితిలో కూడా దానిని కొనే వారు లేకపోతే ఇంక పరిస్థితి ఏమిటి? దాళ్వాకు కొంత సహాయం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నించింది. ఆ సహాయం రెండున్నర ఎకరాల లోపు ఉన్నవారికి అందింది తప్ప, రెండున్నర, అయిదు ఎకరాల మధ్య వారికి తక్కువ అందింది. అయిదు ఎకరాలపైన ఉన్నవారికి అసలే అందలేదు. ఇది ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాము. కానీ ఈసారి జరిగింది ఘోర ప్రమాదం. పేదవారే కాకుండా భాగ్యవంతులు కూడా దెబ్బతిని ఈ సంఘమే పూర్తిగా నాశనమైపోయే పరిస్థితి ఏర్పడింది. రైతులను పునరావాసం చేసి ఈ సంఘాన్ని పునర్నిర్మాణం చేయవలసిన అవసరం ఉంది. కనుక ఇందులో తరతమ బేధం లేకుండా అందరికి సహాయం చేయవలసిన ఆగత్యం ఉంది. పోనీ అప్పులన్నా ఇవ్వమని అడిగారు. అది కూడా ఇవ్వకపోతే రైతు ఏమి చేస్తాడు? కాటను, టొబాకో, మిరప పంట రెండువేలదాకా సర్వనాశనం అయిపోతే భార్య పుస్తెలతో సహా అమ్ముకుని ఋణాలు చెల్లించే పరిస్థితిలో ఉన్నప్పుడు 2, 3 ఏళ్ళకు మారిటోరియం ప్రకటించి గాని, లేక తక్కువ వడ్డీతో అప్పులు ఇచ్చి రైతులను ఆదుకోనడం గాని చేయవలసియుంటుంది. దాదాపు రెండు, మూడు సార్లు హైదరాబాదు వచ్చి ఛీఫ్ సెక్రటరీని, ఎగ్రికల్చర్ సెక్రటరీని, ముఖ్యమంత్రి గారిని కలుసుకొని ఈ పరిస్థితి వారికి చెప్పాను. అయినా సరైన ఫలితాలు అందలేదు. ఋణాలు కొద్దిమందికి ఇచ్చినా ప్రొసీజరులో లోపాలు ఉన్నాయి. రెండవ పంట వేయాలనుకున్నా దాదాపు రెండు, మూడువేల రూపాయలు ఖర్చవుతుంది. ఈ ఋణాలు ఇచ్చేదానిలో కేష్ కంపోనెంటు, మెన్యూరు కంపోనెంటు అని ఉంది. ఒక సోర్సులోనుంచి అప్పు తీసుకుంటే ఇంకో సోర్సులో ఇవ్వరు. మెన్యూరు స్కీమ్ క్రింద రెండు వందలో, మూడువందలో అప్పు ఇస్తే అది సరిపోదు. రైతు సాగుచేసుకోడానికి డబ్బు ఆరేడువందలు కావాలి. బ్యాంకుల నుండి తెచ్చుకోమన్నారు. బ్యాంకులో తెచ్చుకోవాలంటే బ్యాంకులో మెంబరు కావాలి. కోపరేటివ్ సొసైటీలలో మెంబరుగా చేరడానికి రూల్సు స్లాకెన్ చేశాము. కానీ ఒక గ్రామంలో ఉన్న రైతులందరూ ఒక ప్రయిమరీ సొసైటీలో సభ్యులుగా ఉన్నారని చెప్పలేము. మెంబరుగా ఉన్నవాడు కూడా వంద రూపాయలు అప్పు అడిగితే 10

రూపాయలు కట్టాలి. వెయ్యి రూపాయలు కావాలంటే వంద రూపాయలు కట్టాలి. అంటే ముందు వంద రూపాయలు ఎక్కడన్నా బదులు తెచ్చుకొని కట్టాలి. బ్యాంకుల మీద టెక్నికల్ కమిటీ ఒకటి ఉంటుంది. వారు రూ. 600 అప్పుగా నిర్ణయించారు. రైతుకు కావలసిన పూర్తి ఋణసహాయం ఇచ్చే ఏర్పాటు చేయాలి. ఖరీఫ్ పంటలో కూడా రైతులు ఈ జిల్లాలలో వ్యవసాయం చేయగల పరిస్థితిలో లేరు. దీనిని గమనించి రైతులకు ఇతోధికంగా తోడ్పడడానికి చర్యలు తీసుకోవాలని నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఈ సంవత్సరం కూడా పంట కొంత దెబ్బతిన్నది. పంట వేల బస్తాలు నిల్వ ఉండిపోయింది. మిల్లర్లు కొనరు. ఎఫ్.సి.ఐ. వాళ్ళు తీసుకునే స్టాండర్సులో కొంత రిలేక్సేషన్ ఇవ్వడం మూలంగా రైతుల దగ్గర 4,5 బస్తాలు కొని తెలంగాణాలో గాని మరో చోట గాని బాగా పండిన చోట కొన్న ధాన్యంతో వీటిని కలిపి వేస్తున్నారు. రైతులు పండించిన పంట 64 రూపాయలకు కొనవలసిన బస్తా 40 రూపాయలకో 50 రూపాయలకో కొనే పరిస్థితి చేయలేక పోయాము. రైతు దేశానికి వెన్నెముకవంటివాడు. అటువంటి రైతు ఇరుకున పడ్డారు. అటువంటి రైతును ఆదుకొని తీర్చిదిద్దడానికి ఎవరూ ముందుకురారు. ఇకముందయినా ఈ దృక్పథములో మార్పురావాలి. ఈ విషయాన్ని నేను మరొకసారి మనవి చేస్తున్నాను. అంతే కాదు అధ్యక్షా, మా బాపట్ల తాలూకాలో సముద్రతీరమైన ఇసుక ప్రాంతములో ఒక్కొక్క మనిషి 20, 25 సెంట్లలో దొరువులు త్రవ్వి చేతిలో నీరు తీసుకొచ్చి వంగనారు,మిరపనారు వగైరాలు పెట్టుకుంటే అవి అన్నీ నాశనమయ్యాయి. ఎకరానికి 400 రూపాయలు మొన్నటి దెబ్బతో పోయింది. వారి పరిస్థితిని గమనించి వారికి కావలసిన సహాయం చేయమని అనేక పర్యాయ ములు మేము ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినా వారికి న్యాయం జరుగలేదు. యిక టవున్సులో చాలామంది మధ్య తరగతి కుటుంబీకులు ఉన్నారు. వారు తమ తాత తండ్రులు కట్టించిన ఇళ్ళలో ఉంటూ, అద్దెకిచ్చి దానిమీద వచ్చే డబ్బుతో జీవిస్తూ ఉన్నారు. ఈ తుఫాను వల్ల ఇంటి గోడలో, చూరులో కూలిపోవడము వల్ల వారు మరల వాటిని మరమ్మతు చేసుకొనే పరిస్థితిలో లేరు.మరమ్మతు చేయించు కోడానికి కావలసిన ధనము కూడా వారి దగ్గర లేదు. వారి బ్రతుకంతా అద్దె డబ్బులమీదే ఆధారపడిఉంది. అటువంటి వారికి కనీసం లోన్సయినా ఇప్పించమని అడిగాం, అది కూడా వారి ఇళ్లు తాకట్టు పెట్టుకొని ఇమ్మన్నాం. ఈ విషయం కూడా పోయిన ప్రభుత్వము ఖాతరు చేయలేదు. పైపెచ్చు మునిసిపాలిటీ వారు ఇప్పుడు పన్నులు వసూలు చేయడానికి సిద్ధపడుతున్నారు. వారికి వచ్చే ఆదాయ ముతో పన్నులు కట్టే పరిస్థితిలో లేరు. ఈ పన్నుల వసూలు రెండు మూడు సంవత్సరాలు వాయిదా వేయాలని వారికి ఇళ్లు మరమ్మత్తులు చేయించుకోడానికి ఋణ రూపములో ధన సహాయము ఇప్పించవలసిందని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 9-30 a.m.

గవర్నరు గారి ప్రసంగములో 1979 మార్చి ఆఖరుకు 20 వేల పక్కా ఇళ్లు కట్టిస్తామని వారు చెప్పడం జరిగింది.

మిస్టర్ స్పీకరు:—గౌరవసభ్యులు 10 నిముషాలలో పూర్తి చేయాలి.

శ్రీ కోన ప్రభాకరరావు:—చాలా ఉంది, అధ్యక్షా.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:—వారు ప్రభుత్వ పక్షము వారు అధ్యక్షా.

మిస్టర్ స్పీకరు:—మీ టైము వారికి ఇవ్వడానికి మీరు ఒప్పుకుంటారా?

శ్రీ కోన ప్రభాకరరావు :— ఈ ఇళ్ళు కట్టే ప్రోగ్రాములో లాంగు స్టాండింగు బేసిస్‌లో చేపట్టవలసిన అవసరం ఉంది. ఇది లాంగు స్టాండింగు బేసిస్‌లో చూడవలసిన సమస్య. నేను ఇందాకా చెప్పినట్లుగా మా బాపట్ల తాలూకాలో 74 వేల ఇళ్లు ఉన్నాయి. మొత్తము కృష్ణా, గుంటూరు జిల్లాలలో 20 వేల ఇళ్ళు కడితే మనము ఈ ప్రాబ్లమ్ యొక్క అంచును కూడా మనము తాకిన వారము కాము. కాబట్టి దీనిని లాంగ్ రేంజ్ పాలసీగా తీసుకొని కేవలము సైక్లోన్ ఎఫెక్టెడ్ ఏరియాకు మాత్రమే పరిమితము చేయరాదు. మనము పేదలకు ఇళ్ళ స్థలాలు ఇస్తామన్నాము. వారికి ఇళ్ళు కట్టించి ఇవ్వవలసిన బాధ్యత కూడా ఉన్నది. దీనికి ఒక మాస్టరు ప్లాన్ వేసి ఈ కార్యక్రమము త్వరగా పూర్తి చేయవలసినదిగా నేను కోరుతున్నాను. గవర్నరుగారి ఎడ్రస్‌లో స్టేట్ ఎకానమీ స్టడీగా ప్రోగ్రెస్ అవుతోందని చెప్పారు. నిజమే. నాకు బాగా జ్ఞాపకము ఉంది. 1968-69, 1969-70 సంవత్సరాలలో మన వార్షిక ప్రణాళిక ఏటా రూ. 84 కోట్లు వుండవలసిన దానిని రు. 64 కోట్లతోటు సరిపెట్టుకొని తృప్తి పడవలసిన పరిస్థితి ఉండేది. ఇటువంటిది ఇప్పుడు రూ. 449 కోట్లకు మన ప్రభుత్వ అధ్వర్యములో అయింది. ఇది నిజంగా మనము సాధించిన ప్రగతి అని చెప్పుకోవలసిన విషయము ఉంది. దీనిని వెయిట్ ఆఫ్ ప్రోగ్రెస్‌గా కుంటు పడకుండా మనము ముందుకు యింకా తీసుకోవలసిన అవసరం ఉంది.

నేను ప్రధమంగా 1967లో ఎమ్.ఎల్.ఎ. అయ్యాను. ఇరిగేషన్ విషయం వచ్చేసరికి అప్పుడు శ్రీకాకుళము, విశాఖపట్టణము జిల్లాలకు చెందిన సభ్యులు మా జిల్లాలు చాలా వెనుకబడి ఉన్నాయి అని చెపుతూ ఉండడము జరిగేది. పోయిన 3, 4 సంవత్సరాలలో కొంతలో కొంత సహాయము జరగడం తటస్థించింది. అయితే రాయలసీమను తీసుకున్నట్లయితే, మీకు తెలుసు, శ్రీబాగ్ పాక్టు కానివ్వండి లేక ఖోస్లా కమిటీ కానివ్వండి-అనేక కమిటీలు వచ్చాయి. రాయలసీమలో దాదాపు 3,4 ఏళ్ళకు ఒకసారి కరువు వస్తూ ఉంటుంది. 1952-53లో ఘోరమైన కరువుకు గురయింది. ఈ కరువు నివారణోపాయంగా రాయలసీమ ప్రజలకు సహాయము చేయాలంటే కృష్ణా జలాలను సక్రమంగా రావలసిన వాటిని కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలకే కాకుండా నెలూరు జిల్లా అప్‌లాండ్స్‌కి కూడా సరయిన పద్ధతిలో అందించేలా చూడాలి. ఆ అవసరము ఇప్పుడు వచ్చింది. మనము శ్రీశైలం ప్రాజెక్టుకు తీసుకున్నాము. ఇది కేవలం ఒక హైడ్రో జనరేషన్ ప్రాజెక్టుగా కాకుండా మల్టీపర్‌పస్ ప్రాజెక్టుగా తీసుకోవలసిన అవసరం ఉంది. కృష్ణావాటర్ ట్రిబునల్‌లో మనకు జరిగిన అన్యాయాన్ని సరిచేసుకొని మనము ఈ వేళ మద్రాసుకు 5 టి.యమ్.సి. మంచినీరు, మిగతా రెండు రాష్ట్రాలు 5 .ఎమ్.సి. చొప్పున ఇవ్వడానికి ఒప్పుకున్నాము.

శ్రీ యస్. రాఘవరెడ్డి (నక్రికల్) :— గవర్నరుగారి ప్రసంగము మీద తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ విమర్శ చేస్తున్నారు అంటే వారి ప్రసంగాన్ని విమర్శిస్తున్నట్లా లేక బలపరుస్తున్నట్లా.

శ్రీ కోన ప్రభాకరరావు :— నేను ఇదివరకు చేసిన దానిని గురించి చెపుతూ ఇకముందు చేయబోయే వాటి విషయంలో కొన్ని సూచనలు చేయవలసిన అవసరం ఉంది. చేస్తున్నాను. ఇప్పుడు రాయలసీమలో ఇరిగేషను చాలా బ్రహ్మాండముగా జరుగుతూ ఉన్నది. నిజమే, కాని ఇంకా చేయవలసినవి కూడా ఉన్నాయని జ్ఞాపకం చేస్తున్నాను. ఇప్పుడు ఓపెన్ కెనాల్సు ద్వారా నీటిని సోమశిల ప్రాజెక్టు వరకు మన కంట్రోల్లో పెట్టుకుని మద్రాసుకు 5 టి.ఎమ్.సి. నీరు ఇచ్చే బాధ్యత మనము తీసుకున్నప్పుడు రాయలసీమ వారికి చాలా న్యాయము చేసిన వారము అవుతాము. దీనిని ప్రభుత్వము దృష్టిలో పెట్టుకుని పోయిన ప్రభుత్వము చేసిన అన్యాయాన్ని సరిదిద్దవలసిన అవసరం ఉందని నేను తమ ద్వారా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, సమయం ఎక్కువగా లేదు కాబట్టి, యింక టూకిగా కొన్ని 9-40 a.m. విషయాలు మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తాను. ఇప్పుడు కృష్ణా డెల్టా వుంది. ఈ పాత డెల్టాలో ఒక్కొక్క కాల్వ క్రింద అయిదు వేల ఎకరము నిర్ణీతమైన డిజైన్‌లో వుంటే, ఇప్పుడు పది వేల ఎకరం సాగు అవుతున్నది. దీనిని రిడిజైన్ చేయాలి. ఒకప్పుడు ప్లాన్ వేశారు; ఎస్టిమేట్స్ వేశారు. 60 కోట్ల రూ.లు అవుతుంది అన్నారు. దీనిని వెంటనే టేకప్ చేయాలని నేను మనవి చేస్తున్నాను. అలాగే, కృష్ణా బరాజ్‌కు, నాగార్జునసాగర్ డామ్‌కు మధ్యలో రిటెన్షన్ రిజర్వాయర్ కట్టి, సకాలంలో నీరు అందచేయడానికి దోహదం చేయవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే నాగార్జునసాగర్ పూర్తిగా డెవలప్ అయిన తరువాత తమకు నీళ్లు రావని ఓల్డు డెల్టాలో వున్న వారిలో ఒక అభిప్రాయం వున్నది. అందువలన అక్కడ రిటెన్షన్ రిజర్వాయర్‌ను ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

ఇంక, పవర్ విషయమున్నది. దీని గురించి ఎంతో చేశాము. రామగుండం థర్మల్ వచ్చిన తరువాత మన ఏరియా అంతా కూడా విద్యుద్దీకరణ చేయడానికి అవకాశం ఏర్పడింది. అయితే, పవర్ జెనరేషన్‌కు ఏర్పాట్లు చేసుకున్నాముతప్ప డిస్ట్రిబ్యూషన్‌కు సరియైన ఏర్పాటు చేసుకోలేకపోవడంవలన ఒక గ్రామము ఎలక్ట్రిఫై చేయాలన్నా ఫండ్సు లేవు అంటున్నారు బోర్డువారు. అందువలన, డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌ను కూడ డెవలప్ చేసుకోవడానికిగాను వారికి కావలసిన ఫండ్సును యివ్వవలసిన బాధ్యత ప్రభుత్వంపై వున్నది. అలాగే ఒక బ్లూ ప్రింట్ వేసుకోవాలి, మన డెవలప్‌మెంట్‌కు సంబంధించి, రాయలసీమ వుంది. అక్కడ మంచి మినెరల్స్ దొరకుతాయి. అక్కడ లభ్యమయ్యే మినెరల్స్‌ను దృష్టిలో వుంచుకొని, వాటికి సంబంధించిన మైనింగ్ యిండస్ట్రీస్‌ను ఎర్పాటు చేయాలి. ఆ మినెరల్స్‌ను టేప్ చేసుకుని అక్కడ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేసుకోవాలి. పెద్ద పెద్ద ప్రాజెక్టులు, ఇండస్ట్రీస్ కంటే మీడియం స్కేల్ ఇండస్ట్రీస్ ఒక్కొక్క జిల్లాలో పది, ఇరవై వరకు పెడితే అక్కడ ఎంప్లాయ్‌మెంట్ ప్రాబ్లెం కొంత

సాల్వ్ అవుతుంది. అనేక విధాలుగా ఫీల్డు డెవలప్‌మెంట్ జరుగుతుంది. అలాగే తెలంగాణా ప్రాంతం వుంది. ఇక్కడ కూడ మినెరల్స్ వున్నాయి. ఫారెస్టు వెల్తు వుంది. వీరిని వుపయోగించుకుని యిక్కడ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయాలి. అలాగే, వైజాగ్, శ్రీకాకుళం ప్రాంతంలో అక్కడ దొరికే మినెరల్స్‌ను బేస్ చేసుకుని ఇండస్ట్రీస్ అక్కడ ఏర్పాటు చేయాలి. అందువలన, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి ఒక బ్లూ ప్రింట్ తయారుచేసి, దానిని అమలు జరిపే ఆలోచన చేయాలని మనవిచేస్తున్నాను.

ఇంక వీకర్ సెక్షన్స్ గురించి, వారికి హౌస్ సైట్స్ యిచ్చే కార్యక్రమం వుంది. ఇది చాలా కాలంనుంచీ దీనిని అమలు జరుపుతున్నాం. కాని, మనం ఆశించినంత త్వరితగతిని యిది జరగటం లేదు. కారణం డబ్బు యిస్తున్నాంగాని, దీనిని అమలు జరపవలసిన స్టాఫ్ లోయర్ లెవెల్‌లో, డిస్ట్రిక్టు లెవెల్‌లో, తాలూకా లెవెల్‌లో — లేదు. పది కోట్లు దీనికొరకు యిచ్చినప్పుడు, ప్రత్యేకమైన స్టాఫును, ఫీల్డు లెవెల్‌లో కూడ వేసుకని త్వరితగతిని యీ సమస్యను పరిష్కరించకపోతే, ఎప్పుడూ చెప్పడమే తప్ప చేసేవారం కాము అని ప్రజలలో అభిప్రాయం కలిగే ప్రమాదమున్నది.

తరువాత, మరొక ముఖ్యమైన విషయం—లాండ్ రిఫార్మ్స్ మీకు తెలుసు— 1972 లో బిల్లు పెట్టాము. పెట్టంగానే ఆంధ్ర యాజిటేషన్ వచ్చింది ఇది ఎవరి కొరకు వచ్చిందో, ఎందుకొరకు వచ్చిందో అది వేరే విషయం. నరసింహారావుగారి మినిస్ట్రీ పడిపోతే తప్ప దీనినుంచి తప్పించుకోలేము అనుకున్నారు భూస్వాములు. చట్టం పాస్ అయింది, నరసింహారావుగారి మినిస్ట్రీ పోయింది మళ్ళీ కొత్త ప్రభుత్వం వచ్చింది. కొత్త ప్రభుత్వం లాండ్ రిఫార్మ్స్ అమలు జరుపుతామని హామీ యిచ్చారు. వారు చేసిన పొరపాటు ఒక్కటే, రెవిన్యూ ఇనస్పెక్టరునుంచి బాగా లంచాలు తినమరిగిన ఆఫీసర్సు ఎవరున్నారో వారిని ట్రిబ్యునల్స్‌లో వేసేటప్పటికి, యింక చెప్పనక్కర్లేదు, వాళ్ళు రెండుచేతులా సంపాదించి లక్షాధికారులయిపోయారు. స్టాటిస్టిక్స్ చూస్తే తెలుస్తుంది. వంద ఎకరాలున్న ఆసామీనుంచి ఒక్క యెకరం కూడా పోలేదు, మనం చెబుతూ వుండడమే తప్ప లాండ్ రిఫార్మ్సు అమలు జరగలేదు.

తరువాత, ఒక విషయం గవర్నరుగారి ఎడ్రెసులో ప్రస్తావించడం మరచి పోయినారు. బహుశా ఎక్కువ టైము లేనందువలన అనుకుంటాను వారు ఇందులో చెప్పలేదు. ఈ రాష్ట్రమంతా కూడా ఎదురు చూస్తున్న ఎడ్యుకేషన్ బిల్లు గురించి, దాని విషయంలో ఏమి చేస్తున్నారో యిందులో ఏమీ చెప్పలేదు. చాలా అడ్వాన్స్ స్టేజికి యిది రావడం జరిగింది. చాలా లోతుకుపోయి జాయింట్ సెలెక్టు కమిటీ కూడా విచారణ చేయడం, రిపోర్టు యివ్వడం జరిగింది దీనిని త్వరితగతిని ప్రభుత్వం వారు తీసుకువస్తారని నేను ఆశిస్తున్నాను.

ఇంక ఎలక్షన్స్ టు గ్రామ పంచాయత్స్, బిల్లు యిదివరకే పాస్ అయింది; క్రిందటిసారి అసెంబ్లీలోనే. అప్పుడువున్న పంచాయతీరాజ్ మినిస్టరుగారు యీ ఎలక్షన్ జరిపే తీరు గురించి అనుమానం వెలిబుచ్చారు. అది పునరాలోచన

వుండేమో తెలియదు. ఒక వేళ అది పునరాలోచనలో వుంటే, ఎలక్షన్సులో కనీసం గ్రామపంచాయతీ ప్రెసిడెంటుకు సంబంధించి అయినా డైరెక్టు ఎలక్షన్ వుంటే బాగుంటుంది, పంచాయతీ సమితి ప్రెసిడెంటు గురించి యిప్పుడు వున్న ఆలోచన మార్చదలచుకుంటే, దానిని బాగా ఆలోచించి మరీ చేయవలసిందిగా కోరుతున్నాను.

ఇకపోతే, అతి ముఖ్యమైన విషయమొకటి వున్నది. ప్రతి అభివృద్ధి కరమైన పనికీ పునాది—కరప్షన్ లేని సాంఘిక వ్యవస్థ కావాలి. ఇది మనం స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుంచీ చెబుతూనే వున్నాం. అందరం విమర్శిస్తూనే వున్నాం. కాని, యిది రోజు రోజుకూ పెరిగిపోతున్నదేతప్ప తగ్గడం లేదు. ఒకప్పుడు లంచం తీసుకునే వాడికి సంఘం ఏహ్యంగా చూస్తుందనే భయం వుండేది. ఇప్పుడు లంచం తీసుకున్నా, మరో మార్గంలోనయినా పదిలక్షలు సంపాదిస్తే వాడిని గొప్ప వాడిగా సంఘం ఎప్పుడయితే చూస్తున్నదో ఇంక యీ అవినీతి రోజురోజుకూ ఇంకా పెరుగుతుందే తప్ప తగ్గదు, దీని నెలాగయినా సరి పారద్రోలవలసివుంది. ప్రతిపక్షంలో హేమాహేమీలు వున్నారు. లచ్చన్నగారు, సుందరయ్యగారు, రాజేశ్వరరావుగారు, భాట్టం శ్రీరామమూర్తిగారు వగైరా చాలామంది పెద్దలు, నాయకులు వున్నారు. వీరంతా కూడా దీనిని నేషనల్ ఔట్ లుక్ లో చూసి. ఇది ఒక పార్టీకి సంబంధించింది కాదు, ఇది మొత్తం సంఘానికి సంబంధించింది. రాష్ట్రానికి, దేశానికి సంబంధించింది ఈ రాష్ట్రంలో మనం అవినీతిని పోగొట్ట గలిగితే మొత్తం దేశానికే మనం మార్గదర్శకులం కాగలుగుతాము. అందుకని, దీనికి అత్యంత ప్రాముఖ్యతనిచ్చి, దీనిని రూపుమాపడానికి మార్గాలు అన్వేషించి ఒక ప్రణాళిక రూపొందించాలని నేను కోరుతున్నాను. ఒక సూచన. ఇది చాలా సార్లు చేశాము. కాగితాలపైనే వుంటున్నది. ఒక ఆఫీసర్‌ను అవినీతి పరుడు అని దండించే ముందు మనం, నానఫిషియల్స్‌ము నిష్కళంకంగా, ఒకరు వేలెత్తి చూపించలేని విధంగా వుండడం అవసరం దీనిని మనం ఇంటి నుండి మొదలు పెట్టడటం మంచిది. లెజిస్లేటర్సుగాని, మినిష్టర్సుగాని అందరం కూడా, ఎబౌ బోర్డుగా, ఒకరిని లంచంతిన్నాడు అనే ముందు మనం దానిని సక్రమమైన పద్ధతిలో ఆచరించి చూపించవలసివుంది. అయితే ప్రతి వారిపై ఒక అభాండం వేసే అవకాశం వుంది, అటువంటి హరాస్‌మెంట్ లేకుండా చూసి, ముందు యీ రిఫార్మ్ నానఫిషియల్స్ తీసుకువస్తే, తరువాత మనకొక మోరల్ రైట్ వుంటుంది; ఆఫీసర్సును కరప్టు ప్రాక్టిసెస్ మానమని కోరడానికి అలాగే నానఫిషియల్స్‌లో ఎందుకు యిట్లా కరప్షన్ వస్తున్నది అనేదానిగురించి ఆలోచించి దీనిని రూపుమాపడానికి మార్గాలు అన్వేషించి, ఒక ప్లానువేలో అమలుపరుస్తారని ఆశిస్తున్నాను.

తరువాత, యిదివరకు గవర్నరుగారి ప్రసంగం 30-40 పేజీలు వుండేది. లోపల సరుకు ఎట్లావున్నా మనకు అవులించడంతో సరిపోయేది. అటువంటి బాధ లేకుండా స్వీట్, షార్టు అండ్ క్రిస్పుగా వారు ఉపన్యాసాన్ని అందజేశారు. కొన్ని పాయింట్స్ మిస్ అయ్యాయి, టైము లేక అలా జరిగిందనుకుంటాను. అంతేగాని,

ఆ సమస్యలపట్ల అనాసక్తతగాని, ప్రాధాన్యత యివ్వకూడదనిగాని అనుకున్నారని అనుమానించవలసిన అవసరం లేదు. ఈ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ యింతటితో విరమిస్తున్నాను.

9-50 a.m. *Sri S. Alwar Das (Visakhapatnam-I) :— Mr. Speaker Sir, the Nation fought for our political freedom as one man. Everybody sacrificed everything. Self-sacrifice was the order of the day. After independence this effort should have been intensified. We should have worked with much more devotion, but unfortunately the clouds of selfishness have overtaken and engulfed this country. Rank opportunism has taken the place of patriotism.

శ్రీ జి. బాపనయ్య (నిడుమోలు) :—అధ్యక్షా, తెలుగు రాకపోతే ఇంగ్లీష్ మాట్లాడడం సబబు. ప్రొహిబిట్ చేయడం కాదు. ఆంధ్రులం కనుక తెలుగు వచ్చు కనుక తెలుగులో మాట్లాడితే బాగా ఉంటుంది.

మిస్టర్ స్పీకర్ :—వారి అభిప్రాయాలు ఇంగ్లీష్‌లో అయితే బాగా చెప్పడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ జి. లచ్చన్న :—ఏ భాష మాట్లాడినా అభ్యంతరం పెట్టకూడదు. సభలో ఉన్న వారందరికి వారు ఏమి చెప్పారో తెలియడానికి ట్రాన్స్‌లేషన్ చేయిస్తే బాగా ఉంటుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—తెలుగు దేశం అయినప్పుడు తెలుగు ఉండడం అవసరం. అధికార భాష తెలుగు అనడం ఇంగ్లీషులో కార్యకలాపాలు జరగడం. క్రింద పంచాయితీ బోర్డ్‌లో కూడ యిదే పరిస్థితి వున్నది. మన దగ్గర నుంచి ఈ పరిస్థితి మారకుండా ఎక్కడ నుంచో మారుతుంది అనుకోవడం సబబు కాదు.

*Sri S. Alwar Das :—That is the reason why more than 80% of the people have no two square meals a day, not a piece of cloth to cover their nakedness, not to speak of a shelter from rain and sun. This Government which has come out of the recent elections is the result of a class war between the affluent, the rich landlords, moneyed, the capitalists, the blackmarketeers, and the middle class on the one side and the half naked, fishermen, half-starving rickshaw puller and the women and the slum dwellers on the other. The women have equal rights on the statute books but they are slaves at home, because of their economic dependence upon man.

శ్రీ యస్. రాఘవరెడ్డి :—వోటర్స్‌తో తెలుగులో మాట్లాడారు. వోటర్స్‌తో ఇంగ్లీష్‌లో మాట్లాడి రాలేదు.

Sri Ch. Parasurama Naidu :—Some persons will have to express in English. Although some of us can speak both in English and Telugu, some persons cannot speak in Telugu. So, these persistant protests should not be there.

*Sri S. Alwar Das :—The weaker sections have won the battle. Here it is the duty of this Government to represent them truly and try to fulfil their aspirations. To some extent the Governor's Address tries to do this. It is true, but it is not completely covered due to lack of time and further ours is a democracy and progress aught to be by evolution. It is the method which we have adopted and we have got to continue the traits of the old Government for some time before we mend them and our complete policy and outlook is represented in our actions. It may be so within the next six months or by the time of the Governors address next year. Great catastrophy struck in the coastal Andhra (Divi seema) from Srikakulam to Nellore. There was heavy devastation. As my friend has pointed out much was concentrated on Divi and Vizag and Srikakulam districts, especially Anakapalli, Chodavaram, Elamanchili which were completely neglected. Even in Divi much resources have flown from local sources, national and international sources. We have expected that model villages will be built so that it will represent the future India of our dreams. But unfortunately it is not done. So, a thorough investigation is necessary and what we are going to spend should be spent carefully and usefully and not a pie should be wasted.

Another important point in the Governor's Address is about unemployment. People have been waiting in employment exchanges. They are not employment exchanges. In fact they are unemployment exchanges. People are waiting from 68-69. How long can we expect them to survive ? How long can you expect their families to survive ? We should help them with doles. Our Prime Minister has shirked from his responsibility when he said in the Parliament that it is not the business of the Government, but I am happy that our Government has come forward with a scheme in helping them till they stand on their legs. Unemployment doles will go a long way in solving the problem to some extent. It has two fold effect. It will compel the Government to look for some employment for the concerned man and also help the person to survive the ordeal of waiting for employment.

Land Reforms have been talked of since our independence. They were never implemented with sincerity, because our tongue is radical but our heart is reactionary. We talk so much of Land Reforms, land to the tiller but when we get into power and when it comes to implementation we have shirked from our responsibility. They are still on the Paper and nothing reached to the tiller. Now I am happy to know that this Government has taken up this very important problem seriously.

The previous Government brought forth Urban Ceilings.

It is not Urban Ceilings, but it is property ceiling that was promissed. Property ceiling is good, because people hanker after money. People indulge in corruption and try to amass wealth as much as possible without limitation because there is no limit property one can possess. This is the only country where there is no limit for individual wealth and property. If you put some limitation this avariciousness will stop and there will be a great effect in controlling corruption and there would be proper distribution of wealth. I am sure this Government along with the Urban Ceiling will take up property ceiling also.

It is a heinous crime to see a fellow human being fight with a dog and a cow at a dustbin for a morsel of food. Beggars are there since independence. Can't we do something to give them some shelter and some sort of help to make them useful citizens. This is all the more important in case of lepers who are abundant in Vizag. This is not only a beggar problem but they spread the disease. Their own healthy children should be separated and kept aloof. So, the Government should do some thing immediately to solve this beggar problem.

Slums are the cancer of the cities and a curse of humnity. People are living like animals besides big mansions assed by big blackmarketeers and corrupt people. We are never thinking of doing anything for them exceptapproach them at the time of elections. There should be a slum improvement authority as in Madras and in a systematic manner we should try to eradicate those slums. I don't mean they should be uprooted. Their condition and environment should be improved.

Haryana, Punjab and Madras have been claiming that they have electrified their villages cent per cent. We are lagging far behind, but this Government has come forward with a proposal to electrify 1,600 villages now. This is good but it is not enough. We should make a concerted effort to electrify all that villages.

In the same manner rural communications are important. Every village should be connected with the main road. Unless communi cations are improved business will not improve.

I am very happy that we are talking of autonomy of Universities. Universities are the braintrust of the Nation. They should be allowed to grow according to their own genious. Then only you can produce great scientists, great philosophers etc., in our Country. Unfortunately the previous Government have reduced these Universities into Government Departments. Now this Governmentis thinking of releasing the shackles of the Universities. I am sure we will make them really autonomous. Let them grow according to their genious and let us not interfere.

Before concluding we have certain problems at Vizag itself. Foundation for steel Plant was laid in 1971 along with that Salem and Vijayanagaram. The Madras Government was very active. They have provided all the infrastucture facilities. They have gone ahead and forced the Central Government to realise their Plant, whereas Vizag Plant is no where. This Government should take active interest and pursue the matter and do whatever is possible to realise this plant which will bring prosperity not only to that area but to the State at large.

Water is always the problem of Vizag, eventhough a perennial river like Godavari is about 100 miles away. When water is brought from other cities from hundreds and hundreds of miles, there is no reason or meaning in shirking our responsibilty to take up this small project and provide water. In fact Mr. Vengalrao Promised to lay foundation for the project at Polavaram in December 77. I don't know why he could not do it. But anyway this Government should not lose any more time to take up this project, because the prosperity of Vizag. the industrial development of Vizag is dependent upon the provision of water facility.

Recently we have discovered Boxite in large quantities in Chintapalli and other areas. When Orissa Government was providing all the information necessary, our Government had failed and did not provide any information. In fact, the then Collector was pessimistic about the project. Recently when V.P. Rama Rao came, some information was provided and there is every scope that the Plant will be in Andhra Pradesh, both Alnmina and Aluminium Plant with an investment of 500 to 800 crores and the Government should not lose any opportnnity in getting the Plant.

K.G.H. of Vizag has always been famous for its treatment and physicians and surgeons. People from far far South and far far North used to come for treatment but not a brick was added after independence and there is stagnation. In fact the previous Government has drained the hospital of all the good doctors and brought them to Hyderabad. That is the greatest grievance of our parts— from East Godavari to Srikakulam and I hope the Government will soon take measures to improve the hospital and provide all the facilities.

Another important thing is, the weaker sections like rickshaw pullers and others used to get lot of loans when the previous Government was there. I have not seen apparently any change in this policy of the Government of India butthe banks are reluctant to provide them loans. The Government should take this with the banks and see that loans are expeditiously sanctioned and they are not put to any inconveniences. 10-00 a.m.

Mr. Speaker Sir the Governor's Address is only an indication of things to come. I second the motion and urge the House to unanimously pass it. I am aware of the constructive criticism and cooperation of the opposition. Experienced leaders like Mr. Vengal Rao, Mr. Sundarayya, Mr. Latchanna and other gentlemen are there and I hope they will certainly back whatever the Government is doing with their constructive criticism. Thank you.

శ్రీ జి. లచ్చన్న :—అధ్యక్షా, ప్రప్రథమంగా సభవారి ముందున్న అభినందన తీర్మానంతో నేను ఏకీభవించలేకపోయినందుకు విచారిస్తున్నాను. మంచి నీరు అనేది చాలా ప్రధానమైన కనీస అవసరం. మంచి నీటి కొరత గురించి గవర్నరుగారి ఉపన్యాసంలో ఎక్కడా ఉదహరించబడకపోవడం ప్రభుత్వం యొక్క ఉదాసీనతను నిర్లక్ష్య భావాన్ని తెలియచేస్తుంది. సామాన్య ప్రజల కనీస అవసరాల పట్ల వారు చూపుతున్న ఉదాసీన వైఖరికి ఇది ప్రత్యక్షమైన ప్రజల నిదర్శనమని నా మనవి. ఇక వైద్య సౌకర్యాలు. గ్రామాలలో ఉన్న ప్రాథమిక వైద్య కేంద్రాలు ఏ విధంగా నిష్ప్రయోజనకరంగా నిరర్థకంగా జీతాలు మాత్రమే తింటూ ప్రజలకు ఉపయోగం లేకుండా ఉన్నాయో—ఆ విషయం కూడా ఇందులో ప్రస్తావన లేదు. ఇవి కనీసమైన అవసరాలు. అనేక విషయాలతో బాటు హడావిడిగా ఆతరతతో సాంప్రదాయంగా చేయవలసిన వ్యవహారంగా గవర్నరుగారి చేత నాలుగు మాటలు చెప్పించాలి కదా అని రాజ్యాంగ చట్టం యొక్క సాంప్రదాయం పాటించడానికి తొందరగా తయారు చేయించిన ఉపన్యాసమే తప్ప జాగ్రత్తగా ఆలోచించి ప్రభుత్వం తగిన శ్రద్ధ వహించి చేయలేదు కనుక ఈ అభినందన తీర్మానంతో నేను ఏకీభవించలేక పోతున్నందుకు విచారిస్తున్నాను.

10-10 a.m. ప్రతిపక్షమనేది ఏదో పోటీకి వుండే భావము కాదనే విషయము అధికార పక్షములో వున్నవారు గమనించి వుంటారని. ప్రతిపక్షములో ఏ పార్టీ వారువున్నా ప్రభుత్వము మంచి చేసినపుడు మంచి అని చెప్పడానికి సందేహించరని మనవి చేస్తున్నాను. ఏదైనా తొందరపాటువల్ల గాని, పార్టీ దృక్పథముతోగాని ఏమైనా తప్పులు చేసినపుడు ఆ తప్పులను ఎంచి చూపిస్తే వాటిని ప్రభుత్వము సరిదిద్దుకొంటుందనే భావముతో ప్రతిపక్షము వుందనేది గమనిస్తారని అనుకొంటున్నాను. ప్రతిపక్షాలు చేసిన నిర్మాణాత్మకమైన విమర్శలను ప్రజాస్వామ్య సాంప్రదాయాల దృష్ట్యా తగిన పరిశీలన చేసి, మా మాటకు ఎదురు చెప్పారనే పద్ధతిలో కాకుండా, చెప్పిన దానిలో నిజము ఎంత వుంది అనేది పరిశీలన చేసి సవరించుకొనడానికి చెన్నారెడ్డిగారి నాయకత్వములోని ప్రభుత్వము పని చేస్తుందనే ఆశిస్తున్నాను. గవర్నరుగారు తమ ఉపన్యాసములో ఎక్కువగా ఇటీవల చరిత్రలో ఎక్కడా జరగని ఉప్పెన, తుఫాను ప్రమాదము గూర్చి ముందుగా చెప్పారు. కాని కేంద్ర ప్రభుత్వము యిచ్చిన రూ. 86 కోట్ల 52 లక్షలు ఏ విధంగా వినియోగించారు. ఎంతమందికి వినియోగించబడింది అనే వివరాలు ఏమీ ఇందులో లేవు. భారత దేశము మొత్తము మీద తూర్పు బెంగాలును మినహాయిస్తే మరి ఎక్కడా ఇటువంటి ప్రమాదము సంభవించలేదు అని ప్రస్తావన చేశారు. ఈ ప్రమాదము

జరిగి 3 మాసాలు దాటినది. అఖిలపక్ష రిలీఫ్ కమిటీలను వేశారు వారు ఒక సారైనా కూర్చొన్నారో లేదో తెలియదు. అందులో మా పార్టీ అధ్యక్షులైన విశ్వనాథంగారు సభ్యులుగా వున్నారు. పార్టీకి ఒకరిని చొప్పున సభ్యునిగా తీసుకున్నారు, నేను వారితో సంప్రదించినపుడు మీటింగ్ నోటీసు ఎన్నికల టైములో వచ్చింది, అది జరిగినట్లు లేదు, దాని ప్రొసీడింగ్సు ఏమీ వారికి అందలేదని చెప్పారు. అవసరమని భావించి నియమించిన రిలీఫ్ కమిటీ ఈ విధంగా వుంటే రిలీఫ్ ఏ విధంగా వుంటుందనేది అర్థము కాకుండా వుంది. బడ్జెటు చర్చలు వున్నాయి. అందులో ఈ సమస్యలన్నీ చర్చించవచ్చుననే భావం ఒక అలవాటు అయింది. బడ్జెటు టైములో అత్యవసర పరిస్థితిపైన టైము కావాలంటే బడ్జెటు పైన చర్చ వుంది. కావాలంటే దానిలో మాట్లాడవచ్చును అని చెప్పడం అలవాటుగా వుంది. దానిని మీరు పాటించరని విశ్వసిస్తున్నాను. అ సంప్రదాయాన్ని మళ్ళించి మీరు ప్రత్యేకముగా ఈ ప్రమాదపరిస్థితిపైన చర్చించడానికి ఒక రోజు కేటాయిస్తారని విశ్వసిస్తున్నాను. ఏ పనులు ఎంతవరకు జరిగాయి అనే పూర్తి వివరాలను అందచేయాలని కోరుతున్నాను. అధికార పార్టీ సభ్యులైన ప్రభాకరరావుగారు, విశాఖపట్టణమునకు చెందిన గౌరవసభ్యులు చెప్పిన భావాలు అధికార పార్టీ భావాలుగా భావించడము న్యాయసమ్మతము. వాటిని అధికార పార్టి పాటించవలసిన ధర్మము వుంటుంది. ఆ భావాలను పాటించి ఈ విషయము పైన ఒక రోజు చర్చను కేటాయించాలని మనవి చేస్తున్నాను. మరొకసారి చెప్పిన మాటను చెబుతున్నానని అనుకోకుండా బడ్జెటు ప్రసంగాలలో చెప్పవచ్చుననేది కాకుండా ప్రత్యేకముగా ఒక రోజు కేటాయించాలని మనవి చేస్తున్నాను; ఇంతవరకు జరిగిన కార్యక్రమ వివరాలను అందజేయాలని కోరుతున్నాను. మన బడ్జెటు సంవత్సరం సంవత్సరం పెరిగిందని చెప్పారు. ప్రణాళికా వ్యయము రు. 148 కోట్ల నుంచి 449 కోట్లకు మూడింతలు పెరిగినట్లు తరువాత చెప్పారు. వ్యయము పెరిగిన దామాషాలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగినవా అనేది తెలుసుకొనడానికి జరిగిన అభివృద్ధి కార్యక్రమాల జాబితాను సభానాయకులు అందచేయాలని కోరుతున్నాను. భారీ ప్రాజక్టులను గురించి నీటి వనరులగురించి, ఇకముందు మధ్యతరహా, చిన్నతరహా ప్రాజక్టులగురించి ఎక్కువ శ్రద్ధ తీసుకుంటారని చెప్పారు. ఎలక్ట్రిసిటీ ఉత్పత్తి పెరిగినదాన్నిగురించి ఒకమాట చెప్పినందుకు అభినందిస్తున్నాను. కాని ఇప్పుడు అమలులోవున్న ఎలక్ట్రిసిటీ పంపకములో ఎన్నో అవకతవకలు ఉన్నాయి. రోజుకు ఎన్నిసార్లు దీపాలు ఆరిపోతాయో, ఫ్యాక్టరీలలో పని నిలిచిపోతుందో చెప్పలేము. ఇక భారీ ప్రాజక్టులన్నిటికి అవాంతరాలు ఏర్పడుతున్నాయి. రోజు విడిచిరోజు మరమ్మతు చేసుకోవవలసిన పరిస్థితి వస్తున్నది. సాంకేతికమైన లోపాలవలన జరుగుతున్నవి. వాటిని సరిదిద్దుకొని అమలుచేయగలుగుతారని విశ్వసిస్తున్నాను. అనేకసార్లు ఈ విధంగా చేస్తాము. ఆ విధంగా చేస్తామని చెప్పిన మాటలు కాగితముమీదే వుంటున్నది కాని ఆచరణలో పెట్టడము జరుగుటలేదు. ఉపాధికల్పన గురించే సూచన ప్రాయంగా చెప్పారు. ప్రతి రెవెన్యూ తాలూకాలోను ఎక్కడి ప్రజలకు అక్కడే ఉపాధి కలిగే విధంగా మధ్య తరగతి, చిన్నతరగతి పరిశ్రమలను కనీసం

ఈ ఏడాదినుంచి అయిన ఒక్కొక్కటి ప్రారంభించడానికి అవసరమైన కార్యక్రమాన్ని రూపొందించవలసిన అవసరం వుంది. తమకు తెలియనిది కాదు. అనేక ప్రాంతాలలో ప్రజలు ఇంకొకచోటకు తరలిపోవడము జరిగుతూవుంటుంది. బస్తీలకు వచ్చి అకలిమంటలతో మురికికాలువల వెంబడి కాపురం చేయవలసిన గతి ఏర్పడుతున్నది. ఉపాధికల్పన విషయములో గ్రామీణ ప్రాంతాలకు ప్రత్యేక ప్రాధాన్యత యిచ్చి కార్యక్రమాలను రూపొందించవలసిన అవసరం వుంది. వీకర్ సెక్షన్స్‌గురించి నాలుగు మాటలు చెప్పారు. ఈ విషయములో ఒకమాట మనవిచేయవలసివుంటుంది. వివరాలు ఆయా సమస్యలు వచ్చినపుడు మాట్లాడుతాము. బలహీన వర్గాలకు సేవ చేస్తూన్నామంటూ ఈ ప్రపంచంలో శాశ్వతంగా పేరు నిలపెట్టుకోవాలనే తాపత్రయాన్ని అధికారములో వున్నవారు పెడుతున్నారనే సందేహము వాటి మంచి చెడ్డలను ఆలోచిస్తే అవగాహన అవుతుంది. బలహీనవర్గాలనే మాట చెప్పడం జరుగుతోంది. గత 30 సంవత్సరంల పరిపాలనలో కేంద్రములోను, రాష్ట్రములోను కూడ చూస్తే బలహీనవర్గాలు ఇంకా బలహీనపడినారు కాని బాగుపడలేదు. వారి సేవ చేస్తామని ప్రచారం చేస్తున్నవారు బలపడ్డారు సాంఘికముగా, ఆర్థికముగా బాగు పడినారు కాని బలహీనవర్గాలు మరింత బలహీన పడినారనేది నగ్నసత్యము. నామకః స్కాలర్ షిప్స్ యిచ్చామని చెబుతారు. బలహీనవర్గాలు పిల్లల, స్కూల్ ఫైనల్, ఇంటర్ మీడియట్ చదువుకొన్నవారు నూటికి 80 మంది వరకు వున్నారు. డిగ్రీ కోర్సులు చదివినవారు నూటికి 10,15 మంది వున్నారు. వారికి బ్రతుకుతెరువు లేదు. బ్యాంక్ లోన్స్ వసూలుకు ఈ మధ్య జప్తులకు దారితీసాయి. వారు ఏవిధంగాను అభివృద్ధికాలేదనేది స్పష్టము. ఒక ఆచరణయోగ్యమైన కార్యక్రమంద్వారా ఒక నిర్ణీత కాలములో చర్యలు తీసుకోవాలి. ఈ సంవత్సరం యింతమందికి ఆయాప్రాంతాలలోనివారికి ఇళ్లవసతే కాకుండా బ్రతకడానికి వీలైన సౌకర్యాలు కల్పించాలనే పద్ధతిని అవలంభించిననాడే బలహీనవర్గాలవారు సమాజములో సమానమైన ప్రతిపత్తిని పొందడానికి అవకాశము కలుగుతుందని మనవిచేస్తున్నాను.

ఈ సందర్భంలో ఒక విషయం చెప్పాలి. ఇండ్లు కట్టించే కార్యక్రమంలో ప్రభుత్వం ఈ పద్ధతి ఎందుకు అవలంభిస్తున్నదో నాకు అర్థం కావడం లేదు. హరిజనులకు ఒక చోట, గిరిజనులకు ఒకచోట, ఎరుకలకు ఒకచోట, ఏనాదులకు ఒక చోట, లంబాడీలకు ఒకచోట ఎక్కడో గ్రామాలకు దూరంగా ఇండ్లు కట్టిస్తున్నారు. వూరు బయట కట్టిన ఇండ్లు ప్లాన్ ప్రకారం కట్టబడినాయో లేదో కాని ప్రారంభోత్సవం జరిగిన ఏడాదికే ఆ ఇండ్లలో దేవతలు, దెయ్యాలు ప్రవేశిస్తున్నాయి. వాటిలో మానవులు వుండే పరిస్థితి మాత్రం వుండటం లేదు. ఏదో అమ్మవారి గుడిసె మాదిరి, దేవత గుడిసె మాదిరిగా, దెయ్యాలు వుండే గుడిసె మాదిరిగా వుంటున్నాయి. ప్రజల సొమ్ము ఈ విధంగా దుర్వినియోగం అవుతున్నది. గాంధిగారి ఆశయాలను త్రికరణశుద్ధిగా ఆచరణలో పెడతామనే ఉద్దేశం వుంటే, మానవ సమాజంలో ఒక భాగంగానే హరిజనులను, గిరిజనులను భావించాలనే అభిప్రాయమే వుంటే గ్రామాల మధ్య, బస్తీల మధ్య వారికి ఇండ్లు కట్టించి ఇవ్వాలి.

ఇక, ల్యాండ్ రిఫార్మ్సుకు సంబంధించి దానిని జౌండ్ ప్రోగ్రాం ప్రకారం 10-20 a. m.
నులు చేస్తామని చెప్పారు మనకు స్వరాజ్యం వచ్చినప్పటి నుండి ల్యాండ్ రిఫార్మ్స నాదం పుట్టింది. మొట్టమొదట నీలం సంజీవరెడ్డిగారు ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఒక చట్టం చేయబడింది. వారి తరువాత ముఖ్యమంత్రి యిన సంజీవయ్యగారు వున్నప్పుడు ఒక చట్టం చేయబడింది. ఆ చట్టం సరిగా దని బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు మరొక బ్రహ్మాండమైన ట్టం తీసుకువచ్చారు. వారి అనంతరం వచ్చిన పి. వి. నరసింహారావుగారు యింకో ట్టం చేశారు. అదీ సక్రమంగా లేదని ఆ తరువాత వచ్చిన వెంగళరావుగారు రొక చట్టం తీసుకువచ్చారు. ల్యాండ్ రిఫార్మ్స జరగటం మాట ఎలా వున్నా ట్టాలు మాత్రం అయిదుసార్లు రిఫార్మ్ చేయబడ్డాయి. ఎక్కడి భూమి అక్కడే ంది. నాకు తెలిసినంతవరకూ పనికి వచ్చే భూమి, సాగుకు లాయకి అయిన మి ఎక్కడా దున్నపడకుండా ఉండలేదు. వాటికి పట్టాలు ఇవ్వలేదు కాబట్టి ప్రభుత్వ లెక్కలోకి రాకుండా వుండివుండవచ్చు కనుక ఎన్ని వేల ఎకరాల బంజరు భూమి వుందని లెక్కలు చూపటం అలవాటు అయింది. ఆ భూములన్నీ ఎవరో ఒకరి స్వాధీనంలోనే వున్నాయి. ఎమర్జన్సి కాలంలో పేదలకు బంజర్లు పంచే కార్యక్రమం చేపట్టినప్పుడు జరిగిన సంఘటనలు చాలా మందికి గుర్తు వుండి వుండవచ్చు మంత్రులు పర్యటనకు వెళ్ళినప్పుడల్లా కలెక్టర్లకు ఆర్డర్లు ఇవ్వడం, కలెక్టర్లు, తహసిల్దార్లుకరణా లకు ఆర్డరు ఇవ్వడం, పట్టాలు తయారు చేయండి అని చెప్పడం జరిగింది కాని ఎవరి భూమిని పేదవారికి ఇచ్చారని చూస్తే నిజం తెలుస్తుంది. కడుపుకాలే వాడి భూమిని తీసుకున్నారు. పేదవాడు చేసుకుంటున్న భూమిని పేదవాడికే ఇచ్చారు. దానితో వీరిలోవీరు కొట్లాడుకోవడం, పోలీసు కేసులు, కోర్టులు చుట్టూ తిరగడం జరిగింది కాని వున్నవాడి దగ్గర నుండి భూమి తీసుకుని లేనివాడికి ఇచ్చిన సంఘటని వుందని ప్రభుత్వం చెబితే నేను సంతోషిస్తాను. ఇదాంతా ఏదో షో పద్ధతిలో జరుగుతున్నది. నిజంగా పేదలకు భూములు ఇవ్వాలనే అభిప్రాయం ప్రభుత్వా నికి వుంటే గొప్పవారి అధీనంలో వున్న భూమిని గవర్నమెంటు స్వాధీనం చేసుకొని తమ ఉద్యోగుల ద్వారా పేదలకు ఆ భూములను దఖాలు పరచి దానిని సాగు చేసుకోటానికి అవసరమైన పెట్టుబడి సహాయం చేసి, వారికి ఎవరి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరైన రక్షణ ఇచ్చే పద్ధతిలో ఈ బంజర్ల పంపకం జరిగినప్పుడే పేదలకు న్యాయం కలుగచేశామని చెప్పే పరిస్థితి వుంటుంది. ఇప్పటికైనా ప్రభుత్వం ఆ విషయంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని పేదలకు సహాయ పడుతుందని ఆశిస్తున్నాను. ఈ సమయంలో ముఖ్యమంత్రిగారు సభలో లేరు ఏ మంత్రిగారు మేము చెప్పేవి నోటు చేసుకుంటున్నారో నాకు తెలియదు. మాకు సమాధానం చెప్పేటప్పుడు ముఖ్యమంత్రిగారు వీటికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను. ఎబాలిషను ఆఫ్ ల్యాండ్ రెవిన్యూ గురించి చెప్పారు. రెండున్నర ఎకరాల మాగాణికి, అయిదెకరాల మెట్టకు మినహాయింపు ఇచ్చామని చెప్పటానికి విడియం లేకపోయింది. నేను చెప్పేది లాండు రెవెన్యూను పూర్తిగా రద్దు చేయాలని. ఇది ప్రతిపక్షంలోవున్నాను కనుక చెబుతున్నానని కాదు. లాండు రెవెన్యూ కలెక్షనుకు ఎంత ఖర్చు అవుతున్నది. ఎంత వసూలు అవుతున్నది. ఎంత కమీ

పనుల క్రింద పోయి వాస్తవంగా ఎంత మిగులుతున్నది అని లెక్కలు చూస్తే సున్నకి సున్న, హళక్కికి హళక్కి మాదిరిగా కన్పిస్తున్నది. ఇప్పుడు ఆ వివరాలు నా దగ్గర లేవు కాని దానివల్ల లాభం లేదు కనుక ల్యాండు రెవెన్యూను పూర్తిగా రద్దు చేయాలి. ఏదో ఉపకారం చేశామని చెప్పటానికి ఇలా నామమాత్రంగా చేయవద్దని మనవిచేస్తున్నాను. అర్బను సీలింగు గురించి ఒక మాట చెప్పారు. అసలీ ఉపన్యాసం చూస్తుంటే ఏమో నాలుగు సూత్రాలు చెబుదాం అన్న ధోరణిలో తయారుచేసినట్లుగా కన్పిస్తున్నదిగాని వాస్తవ దృష్టిలో ఆలోచించి తయారుచేసినట్లుగా కన్పించడం లేదు. దానిలో వున్న ఇబ్బందులేవో చప్పలేదు. ఇబ్బందులు వున్నాయని తెలుస్తునేవుంది. వాటి గురించి కేంద్రంతో చర్చించవచ్చు, వాటిని ఏవిధంగా సవరించదలచుకున్నారో ముఖ్యమంత్రిగారు తమ సమాధానంలో చెప్పాలని మనవిచేస్తున్నాను. ఇక, స్టేటు ట్రాన్స్‌పోర్టు గురించి చెబుతూ బస్సులు ఎక్కువ చేస్తామని చెప్పారు. ఎన్ని వేల బస్సులు ఎక్కువచేసినా ప్రయాణీకుల ఇబ్బందులు తీరేటట్లు కన్పించడం లేదు. ఒక స్త్రీ మూట పట్టుకుని నిలబడి వుంటే ఆ మూటను అదుకొనే వాడు కన్పించడం లేదు. గర్భిణి స్త్రీ అయితే ఆమె పడే బాధ ఆ దేవుడే తీర్చాలి. ప్రజలకు సౌకర్యాలు కలుగజేయటానికి బస్సులను జాతీయం చేయడం జరిగింది. జాతీయం చేసిన తరువాత సౌకర్యాలు పెరగడం లేదు కాని రేట్లు మాత్రం పెరుగుతున్నాయి. సిబ్బంది ప్రయాణీకులను తూలనాడే పరిస్థితులు, స్త్రీలను నీచంగా సంబోధించే పరిస్థితులు కూడా వున్నాయి. ఏమైనా రవాణా సౌకర్యాలు ఎక్కువ చేస్తామని చెప్పినందుకు అభినందిస్తున్నాను. ఒకసారి ట్రాన్సుపోర్టుమంత్రిగారు మారు వేషం వేసుకొని బస్సు ప్రయాణం చేస్తే ప్రజలు పడే ఇబ్బందులన్నీ వారికి స్వయంగా తెలుస్తాయని వారికి మనవిచేస్తున్నాను. రోడ్డు లేని గ్రామాల గురించి చెప్పారు. కరువు కాటకాలు వచ్చినప్పుడు, తుఫాను వచ్చినప్పుడు, ప్రకృతివల్ల ప్రమాద పరిస్థితులు ఏర్పడినప్పుడు రిలీఫ్ పనుల క్రింద రోడ్లు వేయడం ఆచారంగా వుంది.

10-30 a. m. యీ రిలీఫ్ వర్క్సు క్రింద మట్టి రోడ్సును వేస్తారు. రిలీఫ్ గ్రాంటు పూర్తి అయిందని చెబుతారు. ఆమట్టి రోడ్సు మట్టిలో కలసిపోవడం జరుగుతుంది. వేసినరోడ్సును గట్టి పరచుకోడానికి శాశ్వితంగా ప్రజలకు వుపయోగపడేట్లు రూపొందించుకునే ధోరణి ఆనాటి నుండి యీనాటి వరకు 30 ఏండ్లుగా యీ ప్రభుత్వానికి లేదు. అది సరిదిద్దుకోవలసిన అవసరం వుంది. యిలా ఎన్ని అయినా వుదాహరణలు చెప్పవచ్చు. వ్యవధి లేదు. ఇంతవరకు కాటకాల రిలీవ్ క్రింద మరో దాని రిలీవ్ క్రింద వేసిన రోడ్సును గట్టిపరిచి ప్రజలకు వుపయోగపడేటట్లు చేయాలని మనవి చేస్తున్నాను. విద్యా రంగము క్రింద విద్యార్థులలో క్రమశిక్షణ కలిగేట్లు విద్యా విధానము మార్చాలని యూనివర్సిటీలలో పరిపాలనా విధానం మార్చాలని ప్రభుత్వము చెబుతున్నందుకు సంతోషమే గాని విద్యా విధానమునకు సంబంధించి రాజ్యాంగ చట్టము చూస్తే పది ఏండ్లలోపు ప్రతి బాలుడిని విద్యావంతుడిని చేస్తామని యిచ్చిన హామీ 30 ఏండ్లు అయినా పూర్తి కాలేదు. అందుకని ప్రాథమికంగా గ్రామాలలో వున్న పాఠశాలలను చూడాలి. వాటిని చూస్తే గొడ్ల చావిడికంటే అన్యాయంగా వుంటాయి. గొడ్ల చావిడిలో ప్రజలు కుర్చోడానికి అయినా

వీలుంటుంది గ్రామాలలో పంచాయతి సమితులద్వారా పాఠశాలలు అని వేసిన పాకలలో ప్రజలు కూర్చోడానికి ... లు చదవడానికి ... ఇ. ఓ. రెండు మూడు నెలలకు ఒకసారి వచ్చి ... తకము చేయడం ... ది. ... ల్నలు చెప్పడం జరగడం లేదు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతి బాలుడు చదువుకో డానికి వీలైన వాతావరణాన్ని సృష్టించి పాఠశాలలను స...మ ... కొ్యపిస్తే క్రమశిక్షణను డెవలప్ చేయడానికి వీలుంటుంది. పోతే మన యూనివర్సిటీల పరి పాలనా విధానాల గురించి పరిశీలన చేయడానికి ... స్థాయి ... కమిటీని వేయాలని కోరుతున్నాను. ఆ విషయం శ్రద్ధతో పరిశీలిస్తారని ఆశిస్తున్నాను. ఇక పంచాయతిరాజ్ సంస్థలకు ఆరు మాసాలలో ఎన్నికలు జరపాలన్నారు. సంతో షమే. సహకార సంఘాల గురించి ప్రస్తావన లేదు. ... ఆయిపోయినవి. పర్సన్ యించార్జి అని ఏదో పెట్టారు. పర్సన్ యించార్జ్ ... ర్జ్. చీఫ్ యించార్జ్ అర్థం కాకుండా పోతున్నది. ... కార సంస్థలకు వెంటనే ఎన్నికలు జరిపించి ఎక్కడైతే ... లు జరి గాయో, బంధుప్రీతి ఆశ్రితపక్షపాతం లేకుండా కటినచర్య ... దానికి బాధ్యులైన వారి మీద తీసుకోనగలిగిననాడు ప్రజలలో వి...ం కలుగుతుంది. కో ఆపరేటివ్ సంస్థలు అంటే ఆపరేటివ్ సంస్థలనే ... ప్రజలలో వుంది. వాటని సవరించవలసిన అవసరము వుందని మనవి చేస్తున్నాను.

పోతే పెద్దలు కొన్ని మాటలు చెప్పారు. ఎన్నికల గురించి ప్రభాకర రావుగారు చెప్పిన మాటలు ప్రభుత్వం యొక్క ... ని నమ్ముచున్నాను. ఎన్నికలు సక్రమంగా జరిగాయని చెప్పారు. రెండవ వైపు కల్లు, డబ్బు విరివిగా వినియోగించారన్నారు ఏది నమ్మాలో తెలియడం లేదు ముందు చెప్పిన మాట నమ్మితే రెండవ మాట తప్పు అవుతుంది. ఏమైనా యీనాడు జరిగినటు వంటి పరిస్థితిని బట్టి కాస్త ఆలోచన చేయవలసిందే. అయితే వారు చెప్పిన దానిలో అతిశయోక్తి వుందని చెప్పడం ...; ... రు వచ్చి ... లోచన చేసినా కల్లు లేకుండా ఎలక్షన్సు జరుగవని గా...కొని ప్రోత్సాహించవను సిద్ధాంతాన్ని సవరించేవారు. కాని వారు 12 అడుగుల లోతు పునాదిలో రాక్ గార్డెన్ లో పడియిగా. ప్రశాంతంగా నిద్ర పోతున్నారు. ఏమైనా యీ విషయా లను పరిశీలించడానికి ఒక కమిటీని వేయండి. నిజంగా ఎన్నికలలో జరిగే అరా చకాలు రోజుకు మితి మీరిపోతున్నాయనే భావం అందరి మనస్సులో వుంది గాబట్టి ఒక కమిటీని వేయండి. జయప్రకాశ్ నారాయణ్ గారు ఒక కమిటీని వేశారు. నీతిగా చక్కగా ఎలక్షన్సు జరగడానికి అని— డబ్బుకు విలువ లేకుండా ప్రజలు న్యాయానికి ధర్మానికి కట్టుబడి ఓటు వేసే విధానాన్ని రూపొందించడానికి ప్రభుత్వానికి వుద్దేశం వుంటే కమిటీని వేయుమని మనవి చేస్తున్నాను. ఇక ధాన్యం అమ్మకం గురించి వారు చెప్పిన శోచనీయ పరిస్థితి. రైతులు బాధపడు తున్నారు. అని అధికార పక్షంలోనుండి ప్రస్తావన రావడం యీ విషయాలను ప్రభుత్వం పరిశీలించి తీవ్రంగా ఆలోచిస్తుందనే నమ్మకం ధైర్యం కలుగుతుంది అన్నప్పుడు ఆ ధైర్యానికి కార్యరూపం చూపించాలని కోరుతున్నాను. వెంటనే నిల్వలను అన్నింటిని అమ్మివేయడానికి తగిన చర్యలు తీసుకోవలసిన అవసరము వుంది. ల్యాండు రిఫార్మ్సు శిస్తుల గురించి మనవి చేశాను, ఇక క్లైము అయి

పోతున్నది. న్యాయంగా ప్రభుత్వ పక్షము నుండి ప్రతిపాదన వచ్చినప్పుడు ప్రతిపక్షము వారికి పది నిమిషాలు ఎక్కువ టైము యిచ్చినా తప్పు ఏమీ లేదు. ఇంకా అవకాశాలున్నాయి. తర్వాత మాట్లాడవచ్చు. అభివందన తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ అధికార పక్ష పెద్దలు ఆఖరున ప్రభుత్వ లోటుపాట్లను గురించి చెప్పారు. వాటిని సరిదిద్దడానికి ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను. కృష్ణా రావుగారు రిహాబిలిటేషను మంత్రిగా వుండినారు. వారు ఒక్కరే అధికార పక్షములోకి రావాలని అదుర్దా పడుతున్నారేమో తెలియదు.

## Business of the House

10-40 a.m.

Sri Ch. Parasurama Naidu: Point of order. I want to bring it to your notice that under rule 27. it is the imperative that the last 21/2 hours of the sitting on Friday shall be allotted for the transaction of private members business. This appears to be not brought to your notice. Yesterday I gave a notice of a resolution remembering that to-day is Friday and the business will have to be allotted for the private members business. If it were brought to your notice we have to be told whether it was considered and another day is allotted in substitution for this day because the Proviso Says "Provided further that if there is no sitting of the House on a Friday, the Speaker ma direct that two and a half hours on any other day in the week may be allotted for private members business". So, in substitution for this day, it is open to the Hon'ble Speaker in consultation with the Leader of the House to allot us a day for private members business.

But the point here is this. This should have been done earlier. My resolution should have been brought to your notice. No doubt, under rule 77 "Any member or a Minister who wishes to move resolution shall give ten days notice of his intention and shall together with the notice submit the text of the resolution which he intends to move: Provided that the Speaker may allow it to be entered in the list of business with shorter notice than ten days".

We were sworn in day before yesterday. The Speaker himself was elected yesterday, and therefore there is obsolutely no possibility for us to give notice. Within that contingent I have noticed at the earliest time and I have come within the purview of the provision. At any rate it should have been brough to your notice. My understanding and my information is, as I have enquired from the staff, that it has not been brought to your notice and it is very very regretable that it should not have been brought to your notice. Therefore, I request that a ruling may be given for the allotment of a day in substitution of this day, the Friday.

Sri A. Eshwara Reddy (Tiruathi): — The Hon'ble Member is correct with regard to the given statement But they have

circulated a supplement to the rules and an amendment for that rule 7 which says : 'for the words 2 1/2' the word 'two' shall be substituted. Therefore, there are only 2 hours.

Sri Ch. Parasurama Naidu : — Even then it does not matter much.

మిస్టర్ స్పీకర్ :— 7 రోజులు నోటీసు కావాలి. వ్యవధి లేదు. అందువల్ల ఇవ్వడానికి వీలులేక పోయిందని మీరు మనవిచేసారు. కాబట్టి దానిని గురించి లీడర్ ఆఫ్ ది హౌస్‌తో మాట్లాడి ఇంకొక రోజు ఏదైనా వీలుంటే చూస్తాము.

Sri Ch. Parasurama Naidu :—Was it brought to you notice, is the point which I have raised ?

మిస్టర్ స్పీకర్ :— నిన్నే అధికారంలోకి వచ్చాము. ఆఫీసర్సు అందరూ సెట్ చేసుకొంటున్నారు. It will be brought to the notice.

Sri Ch. Parasurama Naidu :—The Chair has come to the rescue of the Staff.

శ్రీ జి. లచ్చన్న :— 7 రోజుల నోటీసు అనేది ఎగ్జంప్షను మీకు ప్రివిలేజి ఉంది. సభా నాయకునితో కాని ప్రతిపక్షాలతో కాని మాట్లాడవలసిన అవసరం లేకుండా ఏ విధంగా ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయో అలాగే మీరు చేయవచ్చు. ఈ వేళ శుక్రవారం. అధికారరీత్యా సక్రమమైన నోటీసుతో అనధికార తీర్మానం లేదు అనే కారణం మీరు తీసుకొనడానికి బదులుగా ఈ అవసరాన్నిబట్టి ఎగ్జంప్షను ఇచ్చి ఈ రోజున గవర్నమెంటు బిజినెస్ తీసుకొంటున్నాము కనుక దీనికి ప్రత్యామ్నాయంగా మరొక రోజు నిర్ణయించడంలో మీరు ఇప్పుడే నిర్ణయించడానికి పూర్తి అవకాశం ఉన్నదని నా మనవి.

మిస్టరు స్పీకరు :— ఇప్పుడే ఈ విషయాన్ని నా దృష్టికి తెచ్చారు. అందుచేత దాని విషయం ఆలోచించి తరువాత ఇంకొక రోజు కేటాయించడానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ సిహెచ్. పరశురామనాయుడు :—వచ్చేవారంలో మాకు శుక్రవారం వస్తుంది. ఇప్పుడు ఈవేళటికి బదులు ఇంకొక రోజు ఇవ్వాలి. అందుచేత వచ్చేవారం రెండు రోజులు నాన్ అఫీషియల్ బిజినెస్ వస్తుంది.

మిస్టరు స్పీకరు :— ఒకే రోజు 4 గంటలు ఇవ్వవచ్చు కదా,

Motion on Address by the Governor

శ్రీ జి. లచ్చన్న :—అధ్యక్షా, మంత్రివర్గం నిర్మాణ స్వరూపం విషయంలో దేశంలో తీవ్రమైన అసంతృప్తి పొందుతున్నారు క్యాబినెట్ రాంకులో మొత్తం 22 మంది మెంబర్సు ఉంటే 12 మందిని తెలంగాణా నుంచి 10 మందిని ఆంధ్ర నుంచి వేయడం జరిగింది. మిగిలిన రాంకుల్లో కొన్ని అటు ఇటు జరిగాయి. ఆ వివరాలన్నీ అవసరమైన సమయంలో నేను సభలో మనవిచేస్తాను. శోర్టుఫోలియో

లలో కూడా ఆ 10 సూత్రాల సమర్థత లేనివారిని ఎంచుకున్నారా? లేక ఎంచుకున్న వారిలో సమర్థత [illegible] గైన పోర్టుఫోలియోలు ఇవ్వలేదా? అన్న ఆందోళన, అలజడి కూడా [illegible] దేశంలో ఉంది. ముఖ్యంగా సభానాయకులు ఈ విషయంలో ఆలోచన చేయాలి. ఎందుకంటె తెలంగాణా మువ్‌మెంటును నడిపినవారు శ్రీ డా. ఎం. చెన్నారెడ్డిగారు అప్పుడు 8 సూత్రాల పథకం ఇచ్చినవారు శ్రీమతి ఇందిరాగాంధిగారు. అలాగా ఆంధ్ర ఉద్యమంలో మీరు కూడా పాలు పంచుకున్నారు. [illegible] సీనియర్ సభ్యులూ పాలుపంచుకున్నారు. అప్పుడు [illegible] సూత్రాలు పోయి 6 సూత్రాలు వచ్చాయి ఈ 6 సూత్రాలను [illegible] ఒక్కటి కూడా అమలులో లేనట్లు ఉంది. అవి కంటికి కనిపించడం లేదు ఇందిరాగాంధిగారి నాయకత్వాన నడుస్తున్నా, ఇందిరా గాంధి కాంగ్రెస్ వారి [illegible] ఉన్నా ఈ సూత్రాలు మాయం అయిపోతే దేశంలో పరిస్థితులు ఎలాగ పరిణమిస్తాయో కొంచెము ఆలోచించి వాటిని గురించి తప్పని [illegible] చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వర రావు :—అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగంచాలా సంతృప్తంగా ఉంది [illegible] సంతృప్తంగా, సూటిగా సమస్యలను ఎత్తి చూపుతూ, పరిష్కార మార్గాలను చూపెడుతూ ఏ ఉపన్యాసము ఉన్నా ఆహ్వానించదగినదే. కాని దురదృష్టవశాత్తు నాడు గవర్నరుగారి ఉపన్యాసం అటువంటి పద్ధతులలో, అటువంటి విధానంలో లేనందుకు దానిని సమర్థించకుండా వ్యతిరేకించవలసిన అవసరం వచ్చినందుకు విచారిస్తూ కొన్ని వివరాలను మనవిచేస్తాను. ఈసారి రాష్ట్ర ఎన్నికలలో చాలా పెద్ద సంచలనం జరిగింది. ఆంధ్ర దేశంలో ముఖ్యంగా అట్టడుగున ఉన్న సామాన్య ప్రజలు ఈ ఎన్నికలను ఒక సవాలుగా తీసుకొని తమ ఆభిప్రాయాలను వెలిబుచ్చి తమకు ఇష్టం వచ్చిన పద్ధతులలో పరిపాలన ఏర్పాటు చేసుకుందామని కదిలారు. ఎన్నికలలో పాల్గొనే సందర్భాలలో మీకు మాకు అందరికి బాగా తెలుసు. గ్రామసీమలలో మనమంతా పనిచేసాము. వారు ఏ పార్టీకి ఓటు వేసినా. ఏ గుర్తుకు ఓటు వేసినా ఈ సారి లక్షలమంది ఓటర్లు ఉప్పెనలాగ ఉవ్వెత్తున లేచి పాల్గొన్నారు ఇందిరాగాంధిని, ఇందిరాగాంధి కాంగ్రెసు పార్టీని గెలిపిస్తే, చేయి గుర్తును గెలిపిస్తే తమ సమస్యలన్నింటికి పరిష్కారం అవుతాయని కొండంత ఆశతో వారు ఎన్నికలలో పాల్గొని ఓటువేశారు, మన దేశంలో ఉన్నటువంటి ప్రజానీకం యొక్క ఈ విశ్వాసం అమాయకత్వంలో వచ్చిందా ? మన దేశం మన రక్తంలో వరనరాల జీర్ణించుకొనిపోయిన మూఢ విశ్వాసాల ఫలితంగా వచ్చిందా ? వ్యక్తి ఆరాధన, వ్యక్తి పూజ అలవాట్ల ఫలితంగా వచ్చిందా ? లేక ఈ దేశంలో సాంప్రదాయ సిద్ధంగా ఉన్నటువంటి సనాతన ధర్మపరిధిలో వచ్చిందా ? ఆసమస్యలన్నీ చర్చించడానికి ఇది సమయం కాదు. ఏ మూర్ఖత్వం వచ్చినా, మూఢాచారాలు వచ్చినా, మూర్తి విగ్రహం ఆరాధనవల్ల వచ్చినా ఈ [illegible] ఈ ప్రభంజనం, ఈ దేశంలో [illegible] సమస్యలను పరిష్కరించుకొనేటటువంటి చక్కని అవకాశం వచ్చిందనే [illegible] [illegible] ఈ ఎన్నికలలో ఈ ప్రభుత్వాన్ని గెలిపించారు. దానిని [illegible] [illegible] [illegible] వ్యతిరేకించవచ్చు. కొంతమంది మిత్రులు [illegible]

మాత్రం ఈ విషయాన్ని స్పష్టంగా గుర్తిస్తున్నాను. ఈ బాధ్యతను, ఈ రాన్ని ఈ ప్రభుత్వం మోస్తుందా? ఈ ప్రజా విశ్వాసాన్ని, ఈ రథాన్ని ందుకు లాగుతుందా అనే ప్రశ్నను వారికి వేయడం సమంజసమని భావిస్తు న్నను. జరుగుతుంది. చరిత్రలో చాలా పరిణామాలు వచ్చాయి. అనేక ణామాలు మౌలికమైన మార్పులను తీసుకొని వచ్చాయి. ఈదేశంలో నేకాదు పంచంలోని అనుభవాలు చూస్తే చాలా పెద్దపోరాటాల ఫలితంగా, చాలా ద్ద త్యాగాల ఫలితంగా, రక్తపాతం,హింస ఫలితంగా వచ్చిన మార్పులన కూడ నం మరచిపోలేము. ఆ హింసను రక్తపాతాన్ని మానవనష్టాన్ని, ప్రాణ ష్టాన్ని తాత్కాలికంగా అనుభవించినా తాత్కాలికంగా మంచి చెడ్డ అని విమ ్శించినా దాని పర్యవసానంగా వచ్చినటువంటి ఆర్థికమార్పులు సాంఘిక మార్పులు విప్లవాత్మకమైన మార్పులు ఎన్నో చూసాము. అవి ప్రపంచంలోని రతిమూల బ్రహ్మాండమైనమౌలికమైనమార్పులకు దారితీసి ప్రపంచానికి ఆశాజ్యో గా చక్కటిమార్పులు తీసుకొని వచ్చినటువంటి ఉదంతాలు ఘట్టాలుచూసాము ఈనాడు శాంతియుత ఎన్నికల ద్వారా, ఓటు ద్వారా, ఈ దేశంలో మౌలికమైన మార్పులు తెస్తామని, విప్లవాత్మకమైన మార్పులు తీసుకవచ్చి సాంఘిక పునాదు ను మార్చి, విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చామని ఇందిరాగాంధి వారి అనుచరులు, కాంగ్రెసు నాయకులు చేసిన వాగ్దానాల ఫలితంగా ప్రజలు ఎన్నిక లో పాల్గొన్నారు. ఓట్లు వేశారు, గెలుస్తామో లేమో అని అనుమానం ఉన్నవారు కూడా గెలిచారు. పార్టీ నాయకత్వంలో ఉన్న బలంవల్ల గెలవడం ఒక విచిత్రమైన, ప్రత్యేకమైన, సరికొత్త పరిణామం వచ్చిందని మనం మరచిపోలేము. ఈ పరిస్థితులలో వచ్చిన మార్పులను దృష్టిలో పెట్టుకొన్నప్పుడు లక్షలమంది ప్రజల ఓట్లు ఎందుకు వేసినారు? గ్రామాలలో గత 30 సంవత్సరాల స్వరాజ్యం తరు వాత అనేక మార్పులు తీసుకువస్తామని కాంగ్రెసువారు నిరంతరం పరిపాలన చేస్తూ వాగ్దానాలు అమలులోకి రాకపోడంవల్ల కనీస సమస్యలు, బంజరు భూముల సమ స్యలు, మంచినీటి సమస్యలు, రవాణా సమస్యలు, ఇళ్ళ స్థలాల సమస్యలు, వైద్య సమస్య, విద్య సమస్యలు, సామాన్య నాగరికునిగా బ్రతకడానికి అవసరమైన కనీస సమస్యలు, పరిష్కారం కాకపోవడంవల్ల ఇప్పటికి గ్రామాలలో ఏ భూస్వామ్యవర్గ మైతే, ఏ ధనికవర్గమైతే, ఏ పెట్టుబడిదారీవర్గమైతే ప్రజలను నిత్యం పీడిస్తూవుందో, వారి భూములు లాక్కొని, వాళ్ళకు ఇచ్చిన ఇళ్ళస్థలాలను కూడా వారికి కబ్జా కాకుండా, ఆక్రమించుకోనివ్వకుండా, ఇళ్లు కట్టుకోనివ్వకుండా ఇబ్బంది పెడుతున్నారో ఆ భూస్వామ్యవర్గం, ఆ పెట్టుబడిదారీవర్గం, ఆ ధనికవర్గం, ఆ వతందారీవర్గం గ్రామసీమలలో కాంగ్రెసుపార్టీనో, జనతాపార్టీనో బలపరుస్తుంటే ఆ భూస్వాము లకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేస్తూ వీళ్ళ అధికారాన్ని ఓడిస్తామని వీళ్ళ పార్టీని ఓడిస్తామని పెద్దఎత్తున ప్రజలు ఈనాడు ఇందిరాగాంధికి ఓటుచేసి ఈ పరిణామాన్ని తీసుకువచ్చిన తరువాత ఇప్పుడు ఈ గవర్నరుగారి ఉపన్యాసం వచ్చింది గవర్నరు ఉపన్యాసంలో ఈనాడు ఈ ప్రజలయొక్క కోర్కెలను, అపారమైన విశ్వాసాన్ని దృష్టిలో పెట్టుకొని మౌలికమైన మార్పు తేవడానికి ఏమైనా ప్రయత్నం చేస్తుందే మోనని ఆశించాను. ప్రధానమైన చర్యలను పూనుకుంటుందేమోనని ఆశించాను.

ఏమైనా ప్రారంభోత్సవం చేస్తుందేమోనని ఆశించాను. ఈ శాసనసభలో బడ్జెటు సందర్భాలలో గవర్నరు ప్రసంగం సందర్భంలో, అధికార పార్టీ ఎలాంటి పార్టీ ఎలాంటి ఉపన్యాసాలు ఇచ్చిందో, ఎలాంటి వాగ్దానాలు చేసిందో అవే మళ్లీ తిరిగి చెప్పడం జరిగింది గాని దానిలో కొత్తదనం మౌలికమైన మార్పులు గానీ ఏమీ లేదు. అధికార పార్టీకి బలం తగ్గిందా? అధికార పార్టీ ఎన్నికలలో కొద్దిపాటి మెజారిటీతో వచ్చిందా? ఎందుకు వాళ్ళకు ఈ తికమకలు? ఎందుకు వాళ్ళకు ఈ అనుమానాలు వచ్చాయి ? ఎందుకు ఈ గవర్నరు ఉపన్యాసం ద్వారా వాళ్లు ఎన్నికలలో చేసిన వాగ్దానాలను స్పష్టంగా ప్రకటించి, ఆచరణలో పెడతామని ఖచ్చితమైన చర్యలు తీసుకోవడానికి సాహసించడం లేదు ? ఎందుకు ధైర్యం చాలడం లేదు ? ఎందుకు ఉత్సాహం రావడం లేదు? ఎందుకు ముందుకు అడుగు వెళ్ళడం లేదు ? వారికి ఆటంకం లేదు. సంఖ్యాబలం ఉంది చూసుకోండి. 175 మంది ఉన్నారు. ఇంకా రోజూ అయిదుగురో, పదిమందో చేరుతున్నారు, రెండువందలమంది కావచ్చు. రెండువందలమంది దాటవచ్చు. అంత సంఖ్యాబలం పెట్టుకొని లక్షలాది, కోట్లాది ప్రజలు, ఓట్లు వేసిన ప్రజలు ఈ శాసనసభ వేదిక నుంచి ఏ మార్పులు వస్తాయో, ఏ చట్టాలు వస్తాయో, ఏ వాగ్దానాలు అమలు పరచడానికి ముఖ్యమంత్రిగారు చర్య తీసుకుంటారో అని ఎదురుచూస్తున్న ప్రజల సపోర్టు బహిరంగంగా ఉన్నప్పుడు, శాసనసభలో బలం ప్రజల బలం ఉన్నప్పుడు ఎందుకు సాహసించడం లేదంటే ఈ పార్టీ నాయకత్వానికి, ఈ పార్టీ అధికారంలో వచ్చిన నాయకత్వానికి, పరిపాలనలో బాధ్యత తీసుకున్నవారికి మౌలికమైన మార్పులు చేవడానికి ఇష్టంలేదు. సంకల్పబలం లేదు. సంకల్పబలం లోపించడం వల్ల కాంగ్రెసుపార్టీ వాగ్దానాలు చేస్తూ, వాగ్దానాలపైన ఆధారపడుతూ ఈ ప్రజాస్వామిక దేశంలో అధికారం పట్టుకువేళ్ళాడుతూ వస్తున్నది. అదే సాంప్రదాయసిద్ధమైన, అదే ప్రజావ్యతిరేకమైన, ప్రజలను మోసగించే లక్ష్యసిద్ధితో, మౌలికమైన మార్పులు తీసుకువచ్చే కార్యక్రమాన్ని ప్రకటించలేని ప్రభుత్వాన్ని, ప్రజల సమస్యలయెడల సహృదయంతో, విశ్వాసంతో, సానుభూతితో, విశ్వాసంతో సానుభూతితో వ్యవహరించని ప్రభుత్వాన్ని నేను విమర్శించక వదిలిపెట్టడానికి వీలులేదు. భూసంస్కరణల గురించి చెప్పారు. ఈ దేశంలో గ్రామసీమలలో గూడుకట్టుకొన్న పెట్టుబడిదారులు అధికారాన్ని చేతిలో పెట్టుకొని, గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు-ప్రభుత్వం ఉత్తర్వులు చేసినప్పటికి కూడా వాటిని అమలులోకి రానివ్వకుండా, పేదవారిని హరిజనులను, గిరిజనులను తొక్కిపెడుతూన్న భూస్వామ్యవర్గం ఇప్పటికి అధికారంలో ఉంది. అది కాదనడానికి వీలు లేదు. పునాదులను పెకళించి సమూలమైన, ప్రజాహితమైన మార్పులు తీసుకువస్తేనేగాని వీలులేదు. అయితే ఎన్ని ఎకరాల భూములు వస్తాయి అన్న సమస్య కాదు. 10 లక్షల ఎకరాలు ఉంటుందని అప్పటి రెవిన్యూమంత్రి నర్సారెడ్డిగారు చెప్పారు. చివరికి వచ్చేటప్పటికి మిగిలింది 5 వేల ఎకరాలు కూడా లేవు. ఈ భూసంస్కరణలను మొదట ఆశించినట్లుగా సరిగ్గా ఎందుకు అమలు చేయలేదు ? వెంగళరావు ప్రభుత్వానికి శక్తి చాలకనే. ఖచ్చితమైన కాలనిర్ణయం పెట్టుకొని ఈ భూసంస్కరణలను అమలు పరచడం జరుగుతుందని ఈ గవర్నర్ ఉపన్యాసంలో చెప్పారు. మొత్తం దేశవ్యాప్తంగా ప్రజానీకం గంపెడు విశ్వాసంతో తమకు ఎంతో మేలు

జరుగుతుందనే ఆశతో, మనఃపూర్వకంగా ఓట్లు వేశారు. ఈ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చారు. కాని ఈ ప్రభుత్వం వారికి ఎంతో ఆశాభంగం కలిగిస్తున్నది, 6 మాసాలలోగా ఇన్ని లక్షల ఎకరాలు పంపిణీ చేయడం ఎలా సాధ్యం ? భూసంస్కరణల అమలును పర్యవేక్షించేందుకు కమిటీలను వేయమని కోరాము. తాలూకా స్థాయినుంచి రాష్ట్రస్థాయి వరకు అన్ని పక్షాలకు చెందిన వారితో ఈ కమిటీలను వేస్తే వారు అధికారులకు సహాయంగా పనిచేస్తారని, భూసంస్కరణల సక్రమ అమలుకు ఈ ప్రజాతంత్రవాదులందరూ కృషి చేస్తారని, ప్రజలకు ఎట్టి అన్యాయం జరుగకుండా చూస్తారని అడిగితే ఇట్టి సబబైన కోరికను ప్రభుత్వం అంగీకరించలేకపోయింది. ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వచ్చి, భూస్వాముల ఆధీనంనుంచి బయటపడి ఈ భూసంస్కరణలను నిజాయితీతో అమలు జరపదలిస్తే మా పార్టీ వారికి సంపూర్ణంగా సహకరిస్తుంది. అప్పుడప్పుడే మనం వింటున్నాం. ప్రతిపక్ష నాయకులు సెలవిచ్చారు, ఈ రాష్ట్రంలో మళ్ళీ అక్కడక్కడ ప్రాంతీయ తత్వాలు, ప్రాంతీయ అభిప్రాయాలు వినవస్తున్నాయి. ఏ ప్రాంతమైనా సరే, ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతముగాని, జిల్లాగాని అభివృద్ధి 11-00 a.m. కానిదే రాష్ట్రము అభివృద్ధి కాదు. అభివృద్ధికాదు. రాష్ట్రములో అన్ని వెనుకబడిన ప్రాంతములు సర్వతోముఖంగా అభివృద్ధి చెందవలసిన అవసరం ఎంతయినా ఉంది మనకు ఉన్న వెనుకబడిన ప్రాంతాలను రెండు మూడు సంవత్సరాలలో అభివృద్ధి చేయాలి. ఈ రాష్ట్రాభివృద్ధి సమస్యను ప్రధాన సమస్యగా తీసుకొని అన్ని ప్రాంతాలను సంతృప్తి పరచవలసిన బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉంది. నేను ఏదో ఒక ప్రాంతము గురించి చెప్పడము లేదు మొత్తం రాష్ట్రాన్ని దృష్టిలో పెట్టుకొని మాట్లాడుతున్నాను, నేను ఈ సందర్భములో మనవిచేసేది ఏమంటే ప్రతి ప్రాంతములోను వెనుకబడిన జిల్లాలు ఉన్నాయి. అన్నీ కూడా సర్వతోముఖమైన అభివృద్ధిని సాధించాలి. ఈ విషయం గురించి గవర్నరుగారి ప్రసంగములో ఏమీ లేదు. ఈ వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి పరచవలసిన విషయం గురించి ప్రభుత్వం చేపట్టవలసిన విధానం గురించి ఏమీ చెప్పలేదు. ఈ విషయంలో ప్రభుత్వం నిర్ద్వంద్వంగా తక్షణం ప్రకటన చేయవలసిన అవసరం ఎంతయినాఉందని మరొకసారి మనవి చేస్తున్నాం.

మన రాష్ట్రములో ఈ మధ్య కొన్ని ప్రాంతాలలో కనివినీ ఎరుగనటువంటి తుఫాను సంభవించింది. ముఖ్యంగా దివిసీమలో చాలా ప్రాణ నష్టం, గుంటూరు జిల్లాలో చాలా ఆస్తి నష్టం జరిగింది. ఈ తుఫానుకు గురయిన ప్రజలను ఆదుకోడానికి ప్రభుత్వము, ప్రతిపక్షాలు ముందుకు వెళ్ళాయి. అనేక స్వచ్ఛంద సంస్థలు, పార్టీ కార్యకర్తలు రిలీఫ్ కార్యక్రమాలలో పాల్గొని తుఫాను బాధితుల సమస్యలను పరిష్కరించడానికి పూనుకోవడం జరిగింది. ఇది ఆర్థిక సమస్యకు సంబంధించినది. తుఫాను బాధితులను చేసిన సహాయము తాత్కాలికమైనది. వారికి అందజేయవలసిలసిన సహాయములో కనీసం 5 లేక 10 శాతమయినా ప్రభుత్వం అందించలేక పోయింది. కేంద్ర ప్రభుత్వము 58 కోట్ల 52 లక్షల రూపాయలు ప్రణాళికలో ఇచ్చే సొమ్మును అడ్వాన్సుగా మాత్రమే రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చింది. ఇది ఏమాత్రము సరిపోదు. ఆ ప్రాంతాలు తిరిగివచ్చిన అధికారులు, ముఖ్యమంత్రిగారు చెప్పినది చూస్తే అక్కడ

జరిగిన ఆస్తి నష్టము రు. 200 కోట్లు పైనే ఉండవచ్చును. కేంద్ర ప్రభుత్వము ఇప్పుడు ఇచ్చిన 56 కోట్ల 55 లక్షల రూపాయలు ఏమాత్రము సరిపోదు. పైగా ఇచ్చినది కూడా ప్లాను అసిస్టెన్సు ఎడ్వాన్సు మాత్రమే. మరి గవర్నరుగారి ప్రసంగములో కేంద్ర ప్రభుత్వాన్ని సహాయం గురించి అడుగుతున్నట్లు గాని, ఎంత అడుగుతున్నది గాని, ఏ విధంగా అడుగుతున్నది గాని చెప్పడం జరగలేదు చెన్నా రెడ్డిగారి ప్రభుత్వానికి ఈ బాధ్యత ఉంది. రాష్ట్ర ప్రభుత్వం కనీసం 200 కోట్ల రూపాయలకు తక్కువ కాకుండా ప్రణాళిక సొమ్ముకు అతీతముగా అడగవలసిన అవసరం ఉందని నేను మనవి చేస్తున్నాను ఈ విషయంలో ప్రభుత్వ వైఖరి ఏమిటని నేను తమ ద్వారా ప్రశ్నిస్తున్నాను.

రాష్ట్రి సమగ్రాభివృద్ధి మాత్రమే మనయొక్క నిజమైన అభివృద్ధి అని మనము చాలా కాలంగా చెబుతూ ఉన్నాము. మన రాష్ట్రములో కొన్ని ప్రాంతాలలో వర్షపాతము లోపించడంవల్ల అవి వెనుకబడిన ప్రాంతాలుగా ఏర్పడ్డాయి. అటువంటి ప్రాంతాలలో రాయలసీమ ప్రధానమైనది. దాదాపు ప్రతి సంవత్సరము ఆ ప్రాంతము క్షామానికి గురువుతూనే ఉంటుంది. రత్నాలసీమ వంటి రాయలసీమ రాళ్లసీమగా మారిపోయింది. రాయలసీమను రత్నాలసీమ అనడం కవిత్వంలో మాత్రమే. కాని అక్కడికి వెడితే మనకు అడుగడుగునా తగిలేవి రాళ్ళే. అక్కడి పేద ప్రజలు వారికి కావలసిన దైనందిన అవసరాలయిన కూడు, గుడ్డకు కూడా చాలా బాధపడవలసి వస్తోంది. ఈ సందర్భములో రాయలసీమకు చెందిన నాయకులు, బాధ్యత కలవారు, రాజకీయంగా ఉన్నవారు అనేక సంవత్సరాల నుంచి ఈ రాష్ట్రములో మాకు న్యాయము జరుగదని ఏ పార్టీ అధికారములోకి వచ్చినా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవడం లేదని చెప్పడం జరుగుతూ ఉంది. వారు చాలా నిరుత్సాహముతో బాధపడుతున్నారు. ఈ సమస్య అనేక సార్లు వచ్చింది. ఈ సమస్యను పరిష్కరించే మార్గాలు లేవా? నిజంగా లేవా? చెన్నారెడ్డిగారి ప్రభుత్వం ఏర్పడిన ఈ రోజు గవర్నరుగారి ప్రసంగములో ఈ సమస్య గురించి పేర్కొనడం జరగలేదు. పేర్కొనలేదు. రాయలసీమకు కృష్ణా జలాలు తరలించే పద్ధతి ఏమిటి? వాగ్దానాలు చేయడం ప్రధానం కాదు. అమలు పరచడం ప్రధానమైనది. ఈ విషయంలో పరకమైన రాజకీయాలకు తావు ఇవ్వక ఈ సమస్య వెంటనే పరిష్కరించడానికి సంసిద్ధము కావలసిన అవసరం ఉంది. ఈ సమస్యను సత్వరమే పరిష్కారం చేయాలి. నేను ఒకటే చెప్పుతున్నాను. ఎంత త్వరగా వ్యవసాయానికి కృష్ణా జలాలు రాయలసీమకు తరలించే ఏర్పాటు జరిగితే అంత త్వరగా ఈ సమస్య పరిష్కారమయి రాయలసీమ ప్రజలకు విశ్వాసం ఏర్పడుతుంది కేంద్రప్రభుత్వ నాయకులు, జనతా నాయకులు వారి ఉద్దేశం చెప్పారు. మంచి నీటి కోసం మద్రాసుకు కృష్ణా జలాలు ఇవ్వాలన్నారు. ఈ విషయంలో వారు నిర్దిష్టంగా చెప్పారు. ఈ సమస్య యొక్క సాధకబాధకాలు ఆలోచించి ఈ విషయంలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు వెంటనే జోక్యం చేసుకోవాలని నేను కోరుతున్నాను.

11-10 a.m. (శ్రీ ఏ. ఈశ్వరరెడ్డి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

శ్రీ జి. పావనయ్య :— మద్రాసు ప్రభుత్వానికి, మన ప్రభుత్వానికి యీ నీటి గురించి జరిగిన ఒప్పందం టేబుల్ పైన పెడితేగాని యిది సక్రమంగా అర్థం

కాదు. దానిని కూడా పరిశీలించవలసి వుంది. అందుకని దానిని టేబుల్ పైన పెట్టించవలసిందిగా కోరుతున్నాను.

*శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— మంచిదే, ఆ ఎగ్రిమెంటు మనం కూడా చూడడం అవసరమే. మన రాష్ట్రం చాలా ఉదారమైన రాష్ట్రం. మన ప్రజలు చాలా ఉదార హృదయులు; సోదర మద్రాసు ప్రజలకు మంచినీరు యివ్వవచ్చును. తప్పకుండా ఆ ప్రతిపాదనను బలపరుస్తాము. ఆ వివరాలన్నీ తరువాత చూద్దాము. అయితే, మళ్ళీ కొన్ని వేలూ, లక్షలూ ఖర్చు కాకుండా, ఆ కాల్వను వెడల్పు చేసి రాయలసీమకు వ్యవసాయం నిమిత్తం నీరు యివ్వవలసిన బాధ్యత మనపై లేదా? కేంద్ర ప్రభుత్వంపై లేదా? ఈ విషయంలో ఒకరికొకరికి సంబంధంలేకుండా మాట్లాడడం, రాష్ట్రం యొక్క భవిష్యత్తును, రాష్ట్ర సమస్యలను నిర్లక్ష్యం చేసే వైఖరితో, బాధ్యతారహితంగా మాట్లాడడం మంచిది కాదు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం తిరిగి తన అభిప్రాయాన్ని స్పష్టం చేయాలి. మన ప్రభుత్వం జోక్యం చేసుకుని రాయలసీమకు వ్యవసాయం నిమిత్తం నీళ్ళు యివ్వాలని నేను మనవిజేస్తున్నాను. ఇది ఎంత త్వరగా చేస్తే అంత లాభం కలుగుతుందని కూడా నేను మనవిజేస్తున్నాను.

అధ్యక్షా మరొక ప్రధానమైన విషయం. రాజకీయ ఖైదీల సమస్య. ఇప్పటికి రాజకీయ ఖైదీలు జైళ్ళలో వున్నారు. కొత్త మంత్రివర్గం అధికారంలోకి వచ్చిన తరువాత యీ రాజకీయ ఖైదీలపట్ల కొత్త దృక్పధాన్ని—న్యూ లుక్—తీసుకుంటారని ఆశించాము. రాజకీయ ఖైదీలు ఎందుకు వచ్చారు? వీరంతా నక్సలైట్స్ ఏ ఏ కార్యక్రమాలలో పాల్గొన్నారు? వీరికిగల సిద్ధాంతాలు ఏమిటి? ఏ కారణాల వలన వీరు యీ విధంగా నెట్టబడ్డారు? ఇదంతా చరిత్ర. పునశ్చరణ చేయడం అప్రస్తుతమేగాని, ఏదయితేనేమి, యీనాడు పరిస్థితులు మారినాయి; చాలామంది నక్సలైట్స్—యిందులో మూడు నాలుగు గ్రూపులు వున్నప్పటికీ—వారు జనతా ప్రభుత్వం వచ్చిన తరువాత—మాకు కొంత ఆశ్చర్యంగా, విచిత్రంగా అనిపించినప్పటికీ—సంతృప్తి కూడా కలిగించిన విషయం కూడా వుంది—చాలా మంది నక్సలైట్ సిద్ధాంతవాదులకు జనతా పార్టీతో స్నేహం ఏర్పడింది; ఏ కారణమైతేనేమి అందరూ కలిసి పార్లమెంటరీ రంగంలోకి, ప్రజాస్వామ్య రంగంలోకి దిగి, ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా, యీ దేశంలో అపరిష్కృతంగా వున్న అనేక సమస్యల విషయంలో పార్లమెంటరీ పంథాలో పరిష్కారం చేయడానికిగాను ముందుకు రావడం నిజంగా అహ్వానించదగిన విషయం. నేను యీ పరిణామాన్ని హృదయపూర్వకంగా అహ్వానిస్తున్నాను. అయితే, కేంద్ర జనతా ప్రభుత్వం యీ రాష్ట్ర ప్రభుత్వానికి తగిన సలహానిచ్చి తక్షణమే యీ ఖైదీలు విడుదలయేటట్లు ఎందుకు చూడలేదు? ఇంటరప్షన్ చెప్పారట. అయితే వినని వారు ఎవరో, ఎందుకు వినలేదో; ఎప్పుడు వింటారో; ఏ షరతులపై వింటారో; ఈ మారిన పరిస్థితులలో, యీ మారిన రాజకీయ పరిస్థితిని అర్థం చేసుకోలేని రాజకీయ నాయకులు ఎందుకు యింకా అధికారంలో వుంటారో; (ఇంటరప్షన్) అధికారంలోకి రాకపూర్వమే ఆలోచించవలసింది. ఇంకా యీ విషయంలో, నిర్దిష్టమైన చర్యలు తీసుకోవడానికి సంబంధించి వేచి చూడవలసిందిగాని, ఆలోచించవలసిందిగాని ఏమిటి? ఆలోచించడానికి—మీకు రికార్డు తెలియక కాదు. మీకేమీ తెలియక కాదు ఈనాడు యీ

మారిన పరిస్థితులలో కూడ, 300 మంది రాజకీయ ఖైదీలు, నక్సలైట్ ఖైదీలు జైల్స్‌లో వున్నారు. మొదట వారిని రాజకీయ ఖైదీలుగా గుర్తించండి. వారు రాజకీయ ఉద్దేశాలతో, సిద్ధాంతాలతో ఆత్మత్యాగంతో పాల్గొన్నారు, స్వార్థం కొరకో, డబ్బు సంపాదించుకోవడానికో, సహకార సంఘాలను స్వాహా చేసి, ప్రభుత్వ ఆస్తులను దుర్వినియోగపరచి, లక్షలు కోట్లు సంపాదించిన దుర్మార్గులు యింకా అధికారంలో వుంటే వీరు దేశ పరిస్థితులను చూసి, దోపిడీని చూసి వున్నారు త్యాగాలతో, దేశభక్తిపూరితంగా, రాజకీయబద్ధమైన ఉద్యమంలో ఏ విధంగానో, ఏ పరిస్థితులవలననో దేశసమస్యలను వేరేవిధంగా పరిష్కారం కావలని, వారు అనుసరించిన పద్ధతుల వలన అమాంతం తెల్లవారుఝామునే పరిష్కరించాలనే ఆదుర్దాతో, తొందరతో, దేశభక్తి పూరితంగానే, పొరపాటుపడినప్పటికి, వారు పాల్గొనడం జరిగింది. ఇప్పుడు పరిస్థితులు మారాయి. మారిన పరిస్థితులకను గుణంగా వారు కూడ ప్రజాస్వామ్య పద్ధతులలోకి రావడం, పార్లమెంటరీ పంథాను అనుసరించడం, ఎన్నికలలో పాల్గొనడం, ఒక సభ్యుడు గెలవడం కూడా జరిగింది. ఈనాడు యింకా పరిస్థితులు మారలేదని మంత్రిగారు అనుకుంటున్నారంటే వారా విధంగా ఎలా అనుకుంటున్నారో నాకు మాత్రం అర్థం కావడం లేదు. (ఇంటరప్షన్) అట్లా అయితే, వారి నాటికే ప్రకటించివుండవలసింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తెల్లవారే వారిని విడుదల చేసి వుండవలసింది. ఇంకా ఆలోచన ఏమిటి ? ఇంకా పంచాంగాలు చూస్తున్నారా ? ఇది యీ ప్రభుత్వం చేసిన చాలా పెద్ద పొరపాటు. చాలా పెద్ద బాధ్యతను విస్మరించిన ప్రభుత్వం యిది. ఇప్పటికయినా 48 గంటలలోగా వారు దీనిపై చర్య తీసుకుంటే నేను యీ సభావేదిక నుంచి వారిని తప్పకుండా అభినందిస్తాను. చాలా సత్వర చర్య తీసుకోవలసిన సమస్యగా నేను దీని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఇక, బలహీనవర్గాలకు కొన్ని సౌకర్యాలు చూపించారు. నిరుద్యోగభృతిని పోలిన విధంగా కొన్ని రాయితీలు చూపించారు. ఇందులో హరిజనులు గిరిజనులు ఉన్నారు: ఆయా వెనుకబడిన బలహీనవర్గాల వారు వున్నారు. ఆ వివరాలలోకి యిప్పుడుపోనుగాని, ఆర్థికంగా వెనుకబడిన వారు. వారి కులం ఏదయినా, ఆర్థికంగా వారి వెనుకబడినతనాన్ని గీటురాయిగా తీసుకుని, వారి ఆస్థుల వివరాలు చూడండి, వారి కుటుంబానికి, తలిదండ్రులకు భూములుగాని, యితర ఆస్తిపాస్తులు ఏమున్నాయో చూడండి, వారు నిజంగా ఆస్తిపాస్తులు లేనివారయితే అటువంటి నిరుద్యోగ యువకులకు, లేక చాలా మార్జినల్, స్మాల్ ఫార్మర్స్ వంటి వారయినా, అటువంటి వారికి కూడా నిరుద్యోగ భృతిని యిస్తామని నిర్ద్వంద్వంగా ప్రకటించండి. ఇచ్చినట్లు, యిస్తున్నట్లు, యివ్వబోతున్నట్లు, అస్పష్టంగా, అసమగ్రంగా కాకుండా, చాలా స్పష్టంగా, ధైర్యంగా యీ రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన నిరుద్యోగులకు నిరుద్యోగ భృతిని, ముఖ్యంగా హరిజనులు, గిరిజనులు, యితర వెనుకబడిన కులాల వారికి నిరుద్యోగ భృతిని యిస్తామని ప్రకటించండి. ఒకటి రెండు సంవత్సరాలలో వారికి ఏ వృత్తిలోనయినా నైపుణ్యం సంపాదించేవిధంగా ట్రెయినింగ్ యిచ్చి, వారి కాళ్ళపై వారు నిలబడేటట్లుగా చేయండి. అంతేగాక, యీ భృతి క్రింద కేటాయించింది కూడా దీనికి ఏ మాత్రం సరిపోదు. దీనికి మించి వున్నవి

అవసరాలు. కాబట్టి, తక్షణమే ప్రభుత్వం యీ సమస్యను గురించి కూడా ఆలోచించి పరిష్కరించడానికి పూనుకోవాలని మనవిజేస్తున్నాను.

అలాగే, ఇంక అనేక సమస్యలు ప్రభుత్వదృష్టికి తీసుకురావలసినవి వున్నాయి. అందులో ముఖ్యమైనది ఇళ్ళస్థలాల సమస్య, వేల గ్రామాలలో యింకా పీటిని యిప్పటికీ యివ్వలేదు. కాగితాలపైన, పంపకం చేసిన సర్టిఫికెట్లు వున్నవితప్ప వారికి మాత్రం అవి యింకా దక్కలేదు. హరిజనులు గుడిసెలు వేసుకోవడానికి వెడితే పోలీసు పటేల్, మాలిపటేల్, భూస్వామి వచ్చి వారిని గెంటేసి వారిని ఇళ్లు కట్టుకోనివ్వడం లేదు. అందువలన, ఇళ్ళస్థలాలు యివ్వబడలేదు. ఇళ్లు కట్టుకోబడలేదు. ఇది అన్నిటికంటే కూడ చాలా పెద్ద సమస్య. స్టీల్ ప్లాంట్సు పవర్ జెనరేషను ప్లాంట్సు అటుప్రక్కన పెట్టండి, ఆర్థిక, పారిశ్రామిక మొదలయిన అన్ని ప్రోగ్రామ్సుకంటే కూడ దీనికి అత్యధిక ప్రాముఖ్యాన్నిచ్చి, అన్నిటికి మూలకందమైన మానవతాదృష్టితో చూసి, ఇళ్ళస్థలాలు, మంచినీటి వసతులు కల్పించడానికి ప్రభుత్వం పూనుకోవాలి

ప్రభుత్వం వెంటనే యుద్ధ ప్రాతిపదికపైన ప్రజలు యిచ్చిన తీర్పును ఆధారం చేసుకొని ప్రజా బలాన్ని కొంతవరకు కాపాడుకోండి. ప్రజలు మీపైన పెట్టుకొన్న భ్రమలు తొలగించుకోకుండా వారి విశ్వాసం కాపాడుకోండి. దేశ సమస్యల పరిష్కారానికి పూనుకోండి. అందరము సహకరిస్తాము ఆ పార్టీ ఈ పార్టీ అని తేడా లేకుండా రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి పూనుకుందాము. సంకుచిత్వంతో భూస్వామ్య వర్గాలకు అవకాశాలు యిచ్చి పాత పద్ధతిలో నడుస్తారా? అలా అయితే మళ్ళీ ఈ రాష్ట్ర ప్రజలు యింతకు ముందు ఎన్నాళ్లు పోరాడినారో, ఏ విధంగా పోరాడినారో ఏ త్యాగాలు చేసినారో అంతకంటే యినుమడించిన త్యాగాలు చేసి ఈ ప్రభుత్వానికి తగిన సమాధానం చెపుతారనే విశ్వాసం ప్రకటిస్తూ సెలవు తీసుకుంటున్నాను. 11-20 a.m.

శ్రీ గొట్టుముక్కల రామచంద్రరాజు (ఇం-డి): — అధ్యక్షా, నిన్న విధాన మండలి ఉభయసభలలో మన గవర్నరుగారు యిచ్చిన ఉపన్యాసంలో తమయొక్క ప్రభుత్వం ఏమి చేయబోతున్నదో, ఏమి చేయాలని సంకల్పించుకొన్నదో అది చాల క్లుప్తంగా చెప్పినారు. ఆ ప్రసంగం చాల చరిత్రాత్మకమైనది అది శాస్త్రీయమైనది, చాల విప్లవాత్మకమైనది. అని గర్వంగా చెపుతున్నాను. ఇందిరా గాంధి ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఏర్పడిన తరువాత ఏమి చేయబోతున్నదో, ఏమి చేస్తున్నదో ప్రభుత్వం యొక్క విధానాలను మన గవర్నరుగారు సభకు నివేదించారు అది చిత్రవిచిత్రమైన ప్రశంసలకు, విమర్శలకు గురి కావడం ఈ ప్రజాస్వామ్యంలో సహజమే ఈ సహజంలో అసహజం ఉండకూడదని కోరుతున్నాను. విప్లవాత్మకమైన పదాలు వాడారు. నేను మహా విప్లవకారుడను. దేశంలో బ్రిటిష్ వారితో యుద్ధం చేసినవారు ఈ నాడు ఇందిరాగాంధి ప్రభుత్వంలో ఉన్నారని సగర్వంగా చెపుతున్నాను. గవర్నరుగారు చేసిన ఉపన్యాసం చరిత్రాత్మకమైనదే కాదు. విప్లవాత్మకమైనది మేము కొత్తగా రావడానికి వచ్చిన వాళ్ళం మేము చేయబోతున్నది ఏదో అని మాత్రమే చెప్పాము. ఇప్పుడు చెప్పిన మిత్రులు చాలముంద తలచుకొనే విమర్శలు చేసే సాహసం, శక్తిసామర్థ్యం, నాలెడ్జి మాకు వున్నది. పోయిన

ప్రభుత్వం ఎన్ని తప్పులు చేశారో, ఆ ప్రభుత్వం భాగస్థులై 5 ఏళ్లు కాపురం చేసిన వారు యిప్పుడు విమర్శిస్తుంటే నవ్వుతామా, విచారిస్తామా? ఇప్పుడు మేము క్రొత్త కాపురానికి అడుగుపెడుతున్నాము. మేము చేయబోయే విధానాలను గవర్నరు ద్వారా సభకు విన్నవించాము. మేము ఏమి చేస్తామో చేయమో మీరు వేచి చూడండి అని సభ్యులను కోరుతున్నాను. మా గవర్నరు చేసిన ప్రసంగంలో కొన్ని కొన్ని సంక్షిప్తంగానే ఉన్నాయి. భోజనం పెడతాము యింటికి రమ్మంటే-కూరలు, పులుసులు పెడతామని చెప్పడానికి అవకాశం లేక మంచి భోజనం పెడతామని ఆహ్వానించాము. అంత మాత్రం చేత మా భోజనంలో రుచికరమైన పదార్థాలు లేవని విమర్శించడం సమంజసం కాదని సభ్యులకు మనవి చేస్తున్నాను. ప్రజలు వారి సమస్యలు పరిష్కరిస్తామనే సమతుంతో ధైర్యంతో గురుతరమైన బాధ్యతతో వోట్స్ చేశారని మరచిపోయే అవకాశం లేదు. అసెంబ్లీలో సీనియారిటి లేకపోవచ్చుగాని రాజకీయంగా చరిత్రగలిగిన వాళ్లం. మా ఎన్నికల ప్రణాళికలో మేము ఏమి చేస్తామని చెప్పామో అవన్నీ చేసి తీరుతామని ఆవిడ తమ ప్రసంగంలో చెప్పారు. కొట్టుకు పోయినవారిలో అన్ని వర్గాల వారు ఉన్నారు. వరదలలో కొట్టుకు పోయినవారిలో అన్ని వర్గాలవారు ఉన్నారు. అన్ని కులాల వారు ఉన్నారు. అన్ని పార్టీల వారు ఉన్నారు. వారిని ఆదుకోవడంలో అన్ని పార్టీలు, కులాలు అంతర్జాతీయ సహకారం అందించారు. ఆ సహాయం అందజేయడంలో తప్పులు జరిగాయని మా పూర్వపు పార్టీపైన విమర్శ చాలా వున్నది. దానిని విమర్శించకుండా వారు ఈ పని చేశారు మిగిలిన పని మేము చేయబోతున్నాము. చేయబోయే పనికి చేయూతనివ్వమని మీరందరు సహకరించమని గవర్నరు తమ ప్రసంగంలో విన్నవించారు. ప్రజాస్వామ్యంలో నూతన భావాలతో నూతన చట్టాలు చేయడం గురించి గవర్నరు మా పార్టీ ఇచ్చిన ఇన్‌ఫర్మేషన్‌ను అందించారు. పరిశ్రమల గురించి చెప్పినప్పుడు చిన్న పరిశ్రమలను చిన్న చూపు చూడడం లేదు. వివరాలు తక్కువ ఉన్న మాట వాస్తవ. చిన్న చూపు చూడకుండా వాటికి కూడ తగిన ప్రాతినిధ్యం యిచ్చాము. విద్యుచ్ఛక్తి చాలా అభివృద్ధి చేస్తున్నామని చెప్పాము. నీటిపారుదల విషయంలో సర్వ సౌకర్యాలు చేస్తామని చెప్పినప్పుడు మంచినీళ్లు లేవు అన్నారు. భోజనం దగ్గర నెయ్యి ఉంటుంది. నెయ్యి ఎక్కువైతే మంచినీళ్లు అవసరం అవుతాయి. మా గవర్నరు యిచ్చిన ఉపన్యాసాన్ని ఏకగ్రీవంగా అంగీకరించినప్పుడు ప్రజాస్వామిక యుగంలో మనం చేయబోయే పనులవల్ల పేదవాడు కూడ రాజ్యాంగంలో సమాన భాగస్థుడు కావాలని కోరుతున్నాము. మేమే కాదు. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రణాళికలో ఏవైతే యిచ్చారో అవన్నీ గవర్నరుగారు ఇచ్చిన ఉపన్యాసంలో యిమిడి ఉన్నాయనే ప్రపంచ సత్యాన్ని గ్రహించాలని కోరుతున్నాను. భూమి శిస్తు తీసివేస్తాము అన్నారు. ఒక పార్టీవారు విమర్శించారు. నేను విచారించాలో, సంతోషించాలో తెలియదు.

ఒక గౌరవ సభ్యుడు :— మా గవర్నరుగారు అంటున్నారు. ఇందిరా కాంగ్రెస్ గవర్నరు కాదు. మా గవర్నరు అనే మాట విత్‌డ్రా చేసుకోమని కోరుతున్నాను. మా గవర్నరు అని అనాలని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. బాపనయ్య :— భూమి శిస్తు అంటే నీటి తీరువ కలిసా ఊరికే లాండ్ రివెన్యూ మాత్రమేనా ?

శ్రీ జి. రామచంద్రరాజు :— మన గవర్నరు గారు ఇక్కడ చేసిన ప్రసంగం మనం మంచి హృదయంతో ప్రశంశించే పరిస్థితిలో ఉన్నాము. మన గవర్నరు గారి ప్రసంగంలో విద్యా రంగంలో తెచ్చే మార్పులను విప్లవాత్మకమైన వాటిని మేము సూచన మాత్రంగానే చెప్పాము. వివరాలు చెప్పలేకపోయాం. మన గవర్నరు గారి ఉపన్యాసంపై ఇక్కడ చర్చ జరిగేటప్పుడు ప్రభుత్వంలో ఉన్న పార్టీని ఏ పద్ధతిలో విమర్శించారో అది కూడా జ్ఞాపకం చేసుకోవాలని చెబుతున్నాను. ఆ ప్రసంగం హద్దులలోనే మాట్లాడితే బాగుండేది. నక్సలైట్లు గురించి వెళ్లారు. భూసంస్కరణల గురించి చెప్పారు. ఆ చట్టానికి మేము భాగస్థులం కాము. అది జరిగినప్పుడు మేము యువకులం. భూసంస్కరణలకు సంబంధించి ఇన్ని సంవత్సరాలుగా వాటాదారులుగా ఉంటూ ఇన్ని సంవత్సరాలుగా ఒక బిడ్డను కనలేని మీరు మమ్మల్ని గొడ్డుబోతులు అంటారా ? ఐదు సంవత్సరాలుగా ఈ చట్టంతో కాపురంచేసి ఎందుచేత బిడ్డను కనలేకపోయారని అడుగుతున్నాను. 11-30 a.m.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (హిమాయత్‌నగర్) :— ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్ - గౌరవ సభ్యుడు డైరక్టుగా మాట్లాడకూడదు. తమ ద్వారా మాట్లాడవలసి ఉంటుంది.

శ్రీ జి. రామచంద్రరాజు :— గవర్నరు గారి ఉపన్యాసంలో ప్రతి విషయం లోను ఎన్నికల ప్రణాళికలో చెప్పినవి ప్రతిబింబిస్తున్నాయి. ప్రతి గ్రామానికి బస్సులు వెళ్లేట్లు చూస్తాం అన్నాం. విద్యారంగంలో మార్పులు తెస్తాంఅన్నాం. రివెన్యూ తగ్గిస్తాం అన్నాం. నిన్నటివరకు డెమాక్రెసీ అట్టడుగున ఉన్న సంస్థలలో పంచాయతీలకు పరిషత్తులకు సహకార సంఘాలకు వారి ఇష్టం వచ్చిన వారిని నామినేట్ చేసే పద్ధతి రద్దు చేసి ఎన్నికలు పెడతాం అని గవర్నరుగారు చెప్పి నందుకు ఎంతగా ప్రశంసించవలసి ఉన్నదో చెప్పవలసిన పని లేదు.

శ్రీ బి. టి. ఎల్. ఎన్. చౌదరి (అనంతపురం) :— అధ్యక్షా, శ్రీ కోన ప్రభాకరరావుగారు గవర్నరుగారి ప్రసంగమునకు ధన్యవాదాలు అర్పిస్తూ ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. గౌరవ సభ్యులు రాజేశ్వరరావుగారు వెనుకబడిన ప్రాంతాలు గురించి మాట్లాడారు. ఉచితానుచితముల జోలికిపోకుండా నేను ఒకటి చెబుతాను. నేను రాయలసీమ ప్రాంతం నుంచి వచ్చిన వాణ్ణి. వారు ఈ విధంగా లిప్ సింపతీ, కనీస సానుభూతి ఐనా చూపినందుకు వారికి హృదయ పూర్వకమైన కృతజ్ఞత తెలియచేస్తున్నాను. ఐతే గడచిన సంవత్సరాలలో రాయల సీమకు జరిగిన అన్యాయాలు మీరు గమనించారా, గత శాసన సభలో కూడా ఇదే వైఖరిని అవలంబించారా అని ప్రశ్నిస్తున్నాను. తుంగభద్ర ఎగువ కాలువ అనండి, నీటి పారుదల పథకాలు మంజూరు చేయడం విషయంలో కానివ్వండి. రాయలసీమలో ఆ రోజున జరిగిన అవకతవకలు గురించి దృష్టిలోనికి తీసుకున్నారా అని సవినయంగా ప్రశ్నిస్తున్నాను. ప్రాంతీయ తత్వాలను రెచ్చగొట్టే వేదికగా

ఈ గౌరవనీయమైన సభను ఉపయోగించుకోకూడదని రాజేశ్వరరావుగారికి మనవి చేస్తున్నాను. ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమలలో ప్రాంతీయ తత్వాలను రెచ్చగొట్టే విధంగా వారు ఉపన్యాసం చేసారు. నాబోటి కించితజ్ఞునికి కలిగిన భావమది. అటువంటి స్థాయిలో పెద్దలైన వారు మాట్లాడి మాబోటి యువకులను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయవద్దని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు మా పట్ల సహకారం అందిస్తామని మా పార్టీ అవలంభించే నిర్మాణాత్మకమైన కార్యక్రమాలకు సంపూర్ణమైన మద్దతు ఇస్తామని మాట మాత్రంగానైనా అన్నందుకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను. ఈ రోజున సంఖ్యాబలంతోనే కాక నైతిక బలంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్న వారం మేము. మావైపు హెచ్చు సంఖ్యలో పేదలు, అల్ప సంఖ్యాకులు, బలహీన వర్గాల వారు ఉన్నారు. అందువల్లనే మేము మెజార్టీతో వచ్చాం. మిగతా రెండు పార్టీలవారు సంఘంలోని పై తరగతులకు ప్రాతినిధ్యం వహించేవారిని మరిమరీ నొక్కిచెప్పవలసిన అవసరం లేదు. మా ఎన్నికల ప్రణాళికను చిత్తశుద్ధితో అమలుచేస్తాం. ఐతే గవర్నరుగారి ప్రసంగంలో మరికొద్ది విషయాలుంచే బాగుండేదేమో అని నేను సవినయంగా సూచిస్తున్నాను. ప్రణాళికేతర నిధులను సమకూర్చడంలో కేంద్ర ప్రభుత్వం కాస్త చిన్న చూపు చూచినప్పటికి కాస్తో కూస్తో ప్రణాళికేతర నిధులు మన రాష్ట్రానికి వస్తున్నాయి. వాటి పంపకంలో వెనుకబడిన ప్రాంతాల సమగ్రాభివృద్ధి అనే అంశం ఉంది. ఆరు సూత్రాల పథకంలో కడపటి అంశమైన వెనుకబడిన ప్రాంతాల సమగ్రాభివృద్ధి ఉంది. మనకు 90 కోట్ల రూపాయిల ప్రణాళికేతర నిధులు వచ్చిన సంగతి తెలిసినదే. వాటి పంపకం విషయంలో గడచిన ప్రభుత్వం ఘోరమైన తప్పిదం చేసిందని మనవి చేస్తున్నాను. ఆ పంపకం 5 : 3 : 2 నిష్పత్తిలో జరిగింది. ఇది ఏ ప్రాతిపదికపైన జరిగింది ? ఏ అంశాలను దృష్టిలో పెట్టుకుని చేస్తారు ? జనాభాను ప్రాతిపదికగా తీసుకుంటే తెలంగాణా, రాయలసీమ జనాభాలు సరి సమానంగానే ఉంటాయి. విస్తీర్ణాన్ని దృష్టిలో పెట్టుకుని పంపకం చేసినా సరి సమానంగానే ఉంటాయి. వెనుకబడినతనం దృష్టిలో తీసుకుంటే, ప్రకృతి అనుకూలించిన వెనుకబడినతనం తెలంగాణాది ఐతే ప్రకృతి అనుకూలించని వెనుకబడినతనం రాయలసీమదై ఉంది ఈ నిష్పత్తిని సవరించి ఇకమీదట వినూతనమైన చైతన్యాన్ని అభివృద్ధిని వెనుకబడిన ప్రాంతంలో మాకు తమ ద్వారా అందించాలని అభ్యర్థిస్తున్నాను. మరొక విషయం కూడా గవర్నరుగారి ఉపన్యాసంలో పొందుపరచి ఉంటే బాగుండేది. త్రాగు నీటి సమస్య. మిగతా ప్రాంతాల విషయం నాకు తెలియదు కాని అనంతపురం ప్రాంతంలో ఈ సమస్య చాలా ఎక్కువగా ఉంది. వేసవి కాలం రాబోతోంది. పురపాలక సంఘాలు ఏర్పాటు చేసిన కొద్ది కుళాయిల వద్ద కడవల బారులు ఎక్కువయ్యే సమయం ఆసన్నం అవుతున్నది. మంచి నీటిసమస్య ఇందులో పొందుపరచి ఉంటే బాగుండేది. ఆ విధంగా పొందు పరుస్తారనే దృఢ విశ్వాసంతో ఈ అవకాశం ఇచ్చినందుకు అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పీరం సన్యాసినాయుడు (యలమంచిలి) :— అధ్యక్షా, నిన్న శాసన సభలో గవర్నరుగారు చేసిన ప్రసంగములో ప్రజాయుత కార్యక్రమాల పరిశీలన అనేది తప్ప సంస్కృతికరమైన భావాలు ఏమీ కన్పడలేదని మనవి చేస్తున్నాను. ఎన్నికలు ప్రశాంతముగా జరిగాయి అన్నారు. సంతోషము. కాని ఒక విషయము తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఎలమంచిలి నియోజకవర్గములో పంచాయతీ సమితి అటెండర్ లాలంకోడూరులో తానే స్వయముగా జనతాపార్టీ అభ్యర్థికి మార్కు చేసి ఓటు ఓటరు చేతికి యిచ్చి పెట్టెలో వేయాలని చెబితే ఆ ఓటరు తెలిసినవారు కాబట్టి దానిని ఎదిరించి ప్రిసైడింగ్ ఆఫీసర్ కి కంప్లెయింట్ యిచ్చారు. ఆ ప్రిసైడింగ్ ఆఫీసరు రిటర్నింగ్ ఆఫీసర్ కి వ్రాశారు. ఇంతవరకు చర్య తీసుకొనలేదు అంటే న్యాయమని భావిస్తున్నారా అనే సందేహము కలుగుతున్నది. ఈ విషయములో న్యాయమైన చర్య తీసుకోవాలి. గత సంవత్సరం నవంబరులో దివిసీమలో వచ్చిన ప్రళయము గూర్చి చెప్పారు. చాల జన నష్టము జరిగింది. విశాఖపట్నము జిల్లాలో కూడ వరదలు వచ్చి పంట నష్టము, ప్రాణ నష్టము జరిగింది. విశాఖ జిల్లా ప్రజలు వరద బాధితులైనారు అనే దృష్టి ప్రభుత్వములో వున్నట్లు కన్పించడము లేదు. భూమి శిస్తు మాఫీ చేస్తామని, రెమిషన్ యిస్తామని, ఈ సంవత్సరం పన్నులు వసూలు చేయము అని ఎన్నో వాగ్దానాలు చేశారు. ఇంతవరకు ఆ కార్యక్రమాలు ఏమీ జరగలేదు. ఫిబ్రవరిలో ఎన్నికలు అయిపోయిన తరువాత మార్చి 1 నుంచి రెవెన్యూ అధికారులు జీపులు వేసుకుని తిరుగుతూ రైతులపైన వత్తిడి తెస్తూ పన్నులు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వము ఒక నిర్దిష్టమైన కార్యక్రమానికి లోబడి సరియైన సహాయాన్ని అందించకపోతే రైతులు ఎట్లా బ్రతుకుతారు ? ఋణాలు యిస్తామన్నారు. తక్కావీ ఋణాలు లేవు. ఐ. యం. యస్. లోన్స్ సమితికి రు. 40 వేలో, 50 వేలో యిస్తే ఎవరికి ఇవ్వడానికి వస్తుంది ? రైతుల పంటలు పోయాయి, పశువులు పోయాయి. బ్యాంక్స్ అప్పులు యివ్వలేదు. చాల తీవ్రమయిన నష్టానికి గురి అయినారు. రైతులను ఎట్లా ముందుకు తీసుకువెళ్ళాలనేది ప్రభుత్వము ఆలోచించాలి. శారదా నది గట్టు ప్రక్కనే వున్న మెలిపాక, యాదగిరిగడ్డ గ్రామాలలో 12 అడుగులలోతు నీరు వచ్చినది. ఆ గ్రామాలలో వున్న 5, 6 పెంకుటిళ్ళలో జనము అంతా తమ ప్రాణాలను కాపాడుకొంటూ వుండవలసివచ్చింది. వరద ముంపుకు గురి అయ్యే గ్రామాలలో కమ్యూనిటీ హాల్స్ కట్టిస్తామని అన్నారు. ఇంతవరకు ఒక్కచోట కట్టలేదు. ప్రతి 3,4 సంవత్సరములకు వరదలు వస్తూనే వుంటాయి. ఎలమంచిలి తాలూకాలో శారదా, వరాహా, తాండవా నదులు ప్రళయాన్ని సృష్టిస్తూనే వుంటాయి. విపత్కర పరిస్థితులు ఏర్పడకుండా ప్రతి గ్రామములోను కమ్యూనిటీ హాల్స్ ని కట్టించాలని కోరుతున్నాను. ఆ ప్రాంతములో హరిజనులకు ఇదివరకు కాలనీస్ కట్టించి యిచ్చారు. 4, 5 సంవత్సరముల క్రితము. దానితో ఆ స్కీమును ఆపివేశారు. 11·40 a.m.

ఈరోజున ప్రతి గ్రామములోను ఇటువంటి కాలనీస్ కావాలనే ఉత్సాహం వుంది. ప్రతి గ్రామములోను కాకపోయినా కనీసము వరద ముంపు గ్రామాలలో అయినా కాలనీస్ కట్టించి హరిజనులకు ఫ్రీగా యిస్తే మంచిది కానపుడు సులభ వాయిదాలపైన తీర్చుకొనే పద్ధతిని ఏర్పాటు చేసి ప్రభుత్వం సహాయం చేయడం అవసరము ఏటిగట్టురు 5,6 అడుగుల క్రింది లెవెల్‌లో వున్న గ్రామాలు చాలా వున్నాయి. ఏటిగట్టు ఎక్కడ తెలిపోతుందో అనే భయము వుంటుంది కనుక ఏటిగట్టు పొడుగునా రివెట్‌మెంటు చేయాలి. కోఆపరేటివ్ లోన్సు కూడ ఈ సంవత్సరం చెల్లించనక్కర్లేదు. మధ్య తరగతి అప్పుల క్రింద మార్పు చేస్తూ 3 సంవత్సరాలలో తీర్చుకొనే అవకాశమును కలుగజేస్తామని చెప్పారు. అట్లా ఒప్పుకోలేదు. వాటిని కట్టాలని రైతులను నిర్బంధము పెట్టినపుడు వారు తీవ్రమైన ఇబ్బందులకు గురి కావలసివస్తున్నది. ఇక పరిశ్రమలు పెద్ద పట్టణాలలోనే వస్తున్నాయి. గ్రామాలలో హెచ్చుమంది రైతులు, కూలీలు వుంటారు. వారికి సంవత్సరంలో 3 నెలలు పని దొరుకుతుంది. మిగతా కాలమంతా వస్తులు వుండడము జరుగుతోంది కనుక పరిశ్రమలను గ్రామస్థాయిలో ఏర్పాటు చేస్తే వ్యవసాయ కూలీలకు పని దొరుకుతుంది. విశాఖపట్నం జిల్లాలో హెల్లర్ రైస్ మిల్లులు 50 వరకు వున్నాయి. అది కూడ పరిశ్రమ క్రింద వస్తుంది. ప్రభుత్వము 7,8 సంవత్సరముల క్రితము ఈ రైస్ మిల్స్ మీద లెవీ ఏర్పాటు చేశారు. విశాఖ జిల్లాలో పండిన పంట ఇతర ప్రాంతాలకు ఎగుమతి కాదు జిల్లాలోవున్న ప్రజలకే సరిపోతుంది. ఈ మిల్స్ ఆడకుండా చేసి ఈ మిల్లుల ఓనర్స్‌కి ఇబ్బంది కల్గించారు. ఆ ప్రాంతపు ప్రజలకు ఇబ్బంది కలుగచేస్తున్నారు. ఎక్కువ దిగుబడి వచ్చే ఈ రైస్ మిల్లుల మీద లెవీ తీసివేసి ఈ మిల్లులలో రైస్ ఆడించుకొనే ఏర్పాటు చేయాలి. నీటి పారుదల విషయం చెప్పక్కర్లేదు. గోదావరి జలాలు మళ్ళింపు జరిగితే తప్ప విశాఖపట్టణానికి వేరే గత్యంతరం లేదు ప్రభుత్వము వెంటనే ఈ కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలకు ఉపకారము చేస్తారని ఆశిస్తున్నాను. ఉప్పరగడ్డ స్కీము, శేషగడ్డ రిజర్వాయర్ పథకము మధ్య తరహా ప్రాజక్టుల క్రింద వస్తాయి. పెద్ద ఖర్చు లేకుండా వాటిని తీసుకొనవచ్చు. త్వరలో వాటిని చేపడతారని ఆశిస్తున్నాను. బస్సు రూట్సు గురించి చెప్పారు. ఇది చాల ముఖ్యమైన విషయము. జాతీయకరణ ఎందుకు జరిగిన తర్వాత ఎంతో ఉపకారము జరుగుతుందని ఆశించారు. బస్సులు తిరగడం చూచిన తర్వాత జాతీయకరణ జరిగినదో అర్థము కావడము లేదు. అనకాపల్లి-విశాఖపట్టణము మధ్య సుమారు 10,15 ట్రిప్ బస్‌లు అంటూ వుండేవి. ప్రతి అర్థ గంటకు బస్ నడిచేది. అనకాపల్లి బస్ స్టాండ్‌లో 15 నిమిషాలు అయ్యేటప్పటికి 200 మంది ప్రయాణీకులు చేరతారు. బస్సు ఎక్కడ నుంచో వస్తుంది. దానిలో సగము మంది ప్రయాణీకులు వుంటారు. మిగతా సగము

సీట్స్ కోసము జనము కొట్లాడుకొని ఎక్కవలసివస్తుంది. 12 గంటలు టైము పట్టినా విశాఖ చేరే అవకాశము కన్పించడం లేదు. ఆర్.టి.సి అధికారులను అడిగితే బస్‌లు లేవు అంటారు బస్‌లు లేనపుడు జాతీయీకరణ ఎందుకు? ఎక్కడనుంచి అయినా అప్పు తెచ్చిఅయినా బస్‌లు కొనాలి. లేకపోతే రూట్స్ వేలం వేసి కంట్రాక్టు బస్‌లను ప్రవేశపెట్టకూడదు? ఇట్లా అనకాపల్లి విషయమే కాదు ఇతర చోట్ల కూడ వుంటుంది. కనుక ప్రభుత్వము ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకని ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరుతూ ఈ అవకాశమును ఇచ్చినందుకు తమకు నా ధన్యవాదాలు చెబుతూ విరమిస్తున్నాను.

శ్రీ టి. అమృతరావు (తాడికొండ) :—అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగం చారిత్రాత్మకమైనదని భావిసూ నేను హృదయపూర్వకంగా పమర్థిస్తున్నాను. బల హీనవర్గాల యొక్క సంక్షేమమేగాక యావత్ ఆంధ్రప్రజల యొక్క సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వారు అనేక విషయాలను తెలియచేశారు. అటువంటి వారి ప్రసంగాన్ని బలపరుసూ వారికి నా ధన్యవాదాలు అర్పిస్తున్నాను. తుఫాను బాధితుల గురించి ఒక విషయం చెప్పదలచుకున్నాను. వెంగళరావుగారి ప్రభుత్వం చేయవలసినంత చేయలేదు. జనతాప్రభుత్వంలోని కేంద్రమంత్రులు ఒకటికి నాలుగుసార్లు తుఫానుకు గురైన ప్రాంతాలకు వచ్చారు కాని ఎలాంటి సహాయమూ చేయలేదు. వెంగళరావుగారు రు. 300 కోట్లు మాకు కావాలని కోరినప్పటికీ జనతా ప్రభుత్వం సహాయం చేయలేదు. కేంద్రప్రభుత్వం ఇవ్వలేదని వెంగళరావు గారు తాము ఏమీ చేయలేదని ఇలా ఒకరి మీద ఒకరు చెప్పుకొని తుఫాను బాధితులకు న్యాయం కలుగచేయలేదు. మన ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు ముఖ్య మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే తుఫానుకు గురైన ప్రాంతాలలో పర్యటించి వారి క్షేమాన్ని విచారించారు. వారికి సహాయపడటానికి సిద్ధపడుతుంటే ప్రతిపక్షంలోని వారు లేనిపోనివి సృష్టించటానికి ప్రయత్నిస్తున్నారు ఎన్నికలలో తమవారు ఓడిపోయారనే అసంతృప్తిలో ఇక్కడ లేనిపోనివి సృష్టిస్తున్నా రనిపిస్తున్నది. ప్రతిపక్షం అంటే కేవలం ప్రభుత్వాన్ని విమర్శించడం కాదు. నిర్మాణాత్మకమైన సూచనలు చేసి ప్రభుత్వంతో సహకరించాలి. వేరే దృష్టితో ప్రవేశించి, విమర్శనాత్మకమైన దృష్టితో వ్యవహరిస్తే మేము కూడా చాలా దూరం వెళ్ళవలసివుంటుందని హెచ్చరిస్తున్నాను. 11-50 a.m.

ప్రతిపక్షం వారు మాట్లాడుతూ శిస్తు రెమిషను గురించి ప్రస్తావించారు. ఇప్పుడు అటు వున్నవారు ఇదివరలో స్వతంత్రపార్టీలో వున్నవారే, ఇప్పటికీ వారి చేతుల్లో వందల ఎకరాల భూమి వుంది. అందుకే వారు పూర్తిగా భూమి శిస్తు వుండకూడదని అంటున్నారు. అది చాలా అన్యాయం. భూమి శిస్తు వుండాలి. ఇదివరకు మంత్రిగావున్నప్పుడు విశ్వనాథంగారు శిస్తు తీసివేసేసమస్య విషయంలో నేను సెక్రటేరియట్ వద్ద ఉపవాసం చేశాను. ఇప్పుడు చెన్నారెడ్డిగారు కొంతవరకూ తగ్గించారు, శిస్తు వుండవలసిందే.

ఇండ్ల స్థలాల విషయంలో 20 సూత్రాల పథకం గవర్నమెంటు అమలు పరుస్తుందని గవర్నరుగారి ప్రసంగంలో వుంది. పెండింగ్‌లో వున్న కేసులను

నిత్వరంగా పరిష్కరించి ఇండ్ల స్థలాలు లేనివారికి ఇప్పించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. రామిరెడ్డి (మహబూబ్‌నగర్) :—అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగాన్ని బలపరుసూ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. మిత్రులు ప్రతిపక్షం నుండి ఒక మాట చెప్పారు. గత ఎన్నికలలో ఓటర్లు ఒక మూఢ నమ్మకంతో, వ్యక్తి ఆరాధనతో, అవిద్యతో ఓటు చేశారని చెప్పారు. అది చాలా పొరబాటని మనవిచేస్తున్నాను. సామ్యవాద సిద్ధాంతంతో ప్రజాస్వామ్యంలో గట్టి నమ్మకం వుంచుకొని వారు ఓటు చేశారు. ఇందిరాగాంధిగారి నాయకత్వంపై విశ్వాసం వుంది. తరతరాలుగా అట్టడుగున వుంటున్నవారు ఈనాడు కళ్ళుతెరచి వెలుగును చూశారు. ఒక వోటును ఒక రూపాయకి అమ్ముకున్నవాడు నేడు ఆర్థిక సమానత్వం రావాలని గ్రహించి ఇందిరాగాంధి నాయకత్వం క్రింద అయిదెకరాల భూమిని సంపాదించుకున్నాడు. బావులు త్రవ్వుకున్నాడు. బ్యాంకుల నుండి అప్పులు తీసుకొని గొర్రెలు, పశువులు కొనుక్కొన్నాడు. తాను అభివృద్ధి చెందానికి రాగలననే విశ్వాసంలో ఓటు చేశాడు. అటువంటి గట్టి నమ్మకంలోనే ఓటు చేశాడని నేను ప్రతిపక్ష సభ్యులకు చెబుతున్నాను. ఆ విశ్వాసంతోనే మేము కూడా డైనమిక్ లీడర్ చెన్నారెడ్డిగారిని మా నాయకుడుగా ఎన్నుకున్నాము వారు తమ చేతుల్లోనే ల్యాండు రిఫార్మ్సు పెట్టుకున్నారు దీనిని బట్టే దానికి వారు ఎంత ప్రాముఖ్యత ఇచ్చారో గ్రహించవచ్చు. కన్సాలిడేషను ఆఫ్ టెనన్సి యాక్టు, ఆంధ్రకు తెలంగాణాకు రావాలని ఆయన అన్నారు. I am asking the opposition benches whether they are prepared to accept that proposition. I know that. సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండి రామచంద్రారెడ్డిగారు రెవెన్యూమంత్రిగా వున్నప్పుడు నేను ఆనాడు ప్రతిపక్షంలో సోషలిస్టుపార్టీ సభ్యునిగా వున్నాను.

I know that all the opposition benches have opposed consolidated Tenancy Bill.

Sri M. Venkaiah Naidu (Udayagiri) :—Point of order. He is speaking about the President of India. He is not in the opposition. You must give a ruling on that It should not be on recorded. We do not tolerate criticising Sri Sanjeeva Reddy who is the President of India. He must witadraw it.

Chairman :—He has not criticised in that way.

శ్రీ యం. రామిరెడ్డి:—అప్పుడు నేను ప్రతిపక్షంలో వున్నాను. మీరు అప్పుడు ఇక్కడ లేరు. What is a fact I have stated.

Sir M. Venkaiah Naidu :—He is making a serious allegation.

శ్రీ యం. రామిరెడ్డి: —సంజీవరెడ్డిగారి హయాములో కన్సాలిడేషన్ బిల్లును పాసు చేశారు కాని దానిని కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టారని గట్టిగా చెబుతున్నాను.

Chairman :—He said 'during the tenure of office of Sri Sanjiva Reddy'.

శ్రీ పి. శ్రీరామ్మూర్తి (ఆమదాలవలస) :—అధ్యక్షా. పాయింట్ ఆఫ్ ఆర్డర్. మన రాజ్యాంగంలో అత్యున్నత స్థానాన్ని ఆక్రమించిన ప్రెసిడెంటు. వారు అంతకుముందు ఏ పదవిలో వున్నా ఇప్పుడు ఇక్కడ క్రిటిసైజ్ చేయడం, ఈ మన ఎసంబ్లిలో చర్చకు తీసుకురావడం విచారకరం. వారు ఉపయోగించిన పదాలను ప్రొసీడెంగ్స్‌నుండి తొలగించాలని కోరుతున్నాను.

చైర్‌మన్:— వారి పేరు తీసుకువచ్చింది, వారిని కించపర్చటం కాదు.....

Sri M. Venkaiah Naidu :—He said he knows the mentality of the opposition then.

Sri R.M. Manohar (Achampet) :—We are not criticising him. He is our beloved leader from Andhra Pradesh. We have great respect for him. But reference is being made for the loss that has been done during his period.

Sri Ch. Parasurama Naidu :—In support of the point of order I want to speak. The point of order is raised and every member is entitled to support. The name Mr. Sanjiva Reddy, who is the President of India has been brought into this debate, no doubt, in a very indirect form. But still that name has been mentioned in association with something which has been done during his occupation of the Chief Ministership of Andhra Pradesh. That action is said to be a retrograde action on which we are also supposed to be partners, So that sort of indirect criticism has taken place. It is a disgrace that this gentleman should be allowed to do it. He has no grace to withdraw. He is still talking very outrageously.

Mr. Chairman: — It will be examined in full detail,

Sri Ch. Parasurama Naidu: — It is so disgraceful that it needs no examination.

Sri M. Rami Reddy: — With all my respects to our beloved President I again submit that my learned opposition friends have even criticised Indira Gandhi. We did not take such objection.You must tolerate such things. నేను మహబూబ్‌నగరానికి చెందినవాడిని, అది తెలంగాణ ప్రాంతానికి చెందిన 12-00Noon
ఒక జిల్లా. తెలంగాణ ప్రాంతమంతా జాగీరుదారులు, తొత్తు జాగీరుదారులు, యినాందారులు, భూస్వాములు వున్నటువంటి ప్రాంతం. ఈ ప్రాంతములో భూసంస్కరణలు కావాలని అప్పుడు వున్నటువంటి సి.పి.ఐ. సి.పి.యం. బూర్గుల రామకృష్ణారావుగారి మంత్రి వర్గము ప్రయత్నము చేశాయి. అప్పుడు వున్నటువంటి పరిస్థితి. స్వామి రామానందతీర్థ గ్రూపు అద్వితీయమైన ప్రయత్నం చేసింది. దానికి ఎన్నో ఆటంకాలు కలిగినవి 1952 లో తెలంగాణ టెనన్సీ యాక్టు వచ్చింది దున్నేవానికే భూమి కావాలనే నినాదం పెట్టబడింది. రక్షిత కౌలుదార్లకు హక్కులు కలిగించారు. కానీ దానిని 28

సంవత్సరాల తరువాత యింప్లిమెంటు చేశారు. యివాళ రక్షిత కౌలుదారులకు పట్టా భూములు యివ్వబడినవి. ఆంధ్ర ప్రాంతానికి కూడా అదే రక్షణ కల్పించాలని కోరుతున్నాను. దానిని సమర్థించడములో పొరపాటు చేయలేదని భావిస్తున్నాను. ఇక సీలింగు యాక్టు చూద్దాము. పి. వి. నరసింహారావుగారు ముఖ్యమంత్రిగా వున్న కాలములో దీనిని ఎంతో వుధృతంగా ముందుకు తీసుకువచ్చారు, ఒక కన్వెన్షన్‌ను నేను మహబూబ్‌నగరు జిల్లాలో పెట్టాను. 25 వేల జనం వచ్చారు. కె. వి. రఘునాథరెడ్డి గారు ప్రిసైడు చేశారు, పి. వి. నరసింహారావు గారు యినాగురేట్ చేశారు. We wanted a movement that Land Reforms Act should be implemented and all public workers should be involved in its implementation. కాని చాలా శోచనీయం. వెంగళరావు గారి హయాంలో అది దిగజారిపోయినది. ప్రభుత్వ అధికారులకు అప్పగించారు. లంచగొండితనం పెరిగింది. ల్యాండు సీలింగు పూర్తిగా నిరాశ చెందిపోయింది. బ్రహ్మానందరెడ్డిగారి కాలములో సీలింగు చట్టములో భూస్వాములకు కొంత రక్షణ కల్పిస్తూ సెల్ఫ్ ఎక్వయిర్డ్ ప్రాపర్టీలో పిల్లలకు హక్కు వుంటుందని అమెండు మెంట్ పెట్టారు. ఎలక్షన్సులో ఇందిరా గాంధీ గారిపైన విశ్వాసం వుంచి ప్రజలు ఓటు వేశారు. మా పార్టీ బీద జనానికి ఏదైతే విజ్ఞప్తి చేసిందో దానిని సంపూర్ణంగా అమలులో పెడుతుందని హామీ యిస్తున్నాము. వతందారీని రద్దు చేయమనేది ఎన్నో ఏండ్లకు వచ్చింది. బూర్గుల రామకృష్ణారావుగారి హయాములో స్వామి దాయానంద తీర్థ గారి గ్రూప్ వతందారి రద్దుకు బిల్లు కావాలని ప్రయత్నం చేస్తే అనాటి కాంగ్రెస్‌కు పటేలు పట్వారీలు ఛాలెంజి యిచ్చారు. మేమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటామన్నారు, కోర్టులో పోయింది. ఆ బిల్లుకు యిప్పుడు నిజస్వరూపము యివ్వాలనేది కావాలి. How it should be implemented! how clear administration in villages can be given. We expect that our dynamic leader Dr. M. Chenna Reddy will give that leadership and bring name and fame to the State. ఇది చాలా ఫండమెంటల్ యిస్యూ. రూరల్ అప్‌లిఫ్ట్‌మెంటు జరుగక ప్రజానీకము యింతవరకు బాధపడుతున్నారు. అధికారములో వుండేవారి దోపిడి విధానము చెల్లదని మొన్న ఎలక్షన్సులో వర్గపోరాటము ఋజువు చేసింది. ఈ వర్గ పోరాటాన్ని అపోజిషను బెంచెస్ చులకనగా చూడకూడదు.

We have started just now and we will see within an year or so we will have Panchayat elections, we will have municipal elections and co-operative movement and we will prove that people are with us and we will succeed and succeed and finally I support the motion. Thank you.

శ్రీ కె. సత్యనారాయణ (గుడివాడ) :—అధ్యక్షా, ఈనాడు గవర్నరుగారి ఉపన్యాసాన్ని చరిత్రాత్మకమైనటువంటిదిగా ప్రమాణమైనటువంటి గ్రంథంగా ట్రెజరీ బెంచెస్ నుండి వినడం సహజమే. మనము కొంచం లోతుగా వెళ్ళి పరిశీలన చేసినప్పుడు, గవర్నరుగారి ప్రసంగం అంతా చదివినప్పుడు వాగ్దానాలతో కూడి నటువంటి పత్రము తప్ప నిర్దుష్టమైన ఏ చర్య యీనాడు యీ ప్రభుత్వం ఫలానా

దానికి సంబంధించి తీసుకుంటుందని ఉదహరించబడలేదు అని తెలుస్తుంది. ఈ ప్రభుత్వం చాలా విజయం సాధించిందని విజయ గర్వముతో మాట్లాడుతున్నారు. ఆ విజయం తల తిరిగేటటువంటిదిగా వుండకూడదని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. టి. ఎల్. ఎన్. చౌదరి :— అధ్యక్షా, గర్వం, తలతిరుగుడు అనేవి అన్ పార్లమెంటరీ వర్డ్సు.

శ్రీ కె. సత్యనారాయణ :— ఆ రకంగా తీసుకోకూడదని చెబుతున్నాను.

Sri B. T. L. N. Chowdary :— Point of Order. I request the Hon'ble Member to withdraw, those words 'THALA THIRUGU' etc. which are unparliamentary.

చైర్మన్ :— వారు అలా ఉపయోగించడం లేదని చెబుతున్నాను.

శ్రీ కె. సత్యనారాయణ :— ట్రెజరీ బెంచెస్‌లో వున్న నా మిత్రులు 30 సంవత్సరాలుగా పరిపాలనచేస్తూ వచ్చారు. ఆంధ్ర దేశ ప్రజలకు అనేక వాగ్దానాలు ఇయ్యని కబుర్లు 30 సంవత్సరాలుగా చెబుతూ వచ్చారు. దేశములో నిన్న మొన్నటి వరకు కూడా అధికారములో వున్నారు. అయినా దేశములో యితర రాష్ట్రాలలో మిమ్ములను నిరాకరించారు. రెండు కాంగ్రెస్‌లను నిరాకరించారు. ఎందుకు నిరాకరించారనే విషయాన్ని, యీనాడు రాష్ట్రంలో విజయము వచ్చినంత మాత్రాన పునరాలోచన చేసుకోకపోతే ఆ విజయం మరో రకంగా దారి తీస్తుందని చెబుతున్నాను. ఇందిరా కాంగ్రెస్ ఉభయ కాంగ్రెస్‌లకు ప్రాతిపదికగా వుండి దేశములో నిరంకుశత్వానికి కారణమైనాయి. దేశ ప్రజలను యినుప పాదాల క్రింద పెట్టి, బంధిఖానాలలోకి మార్చింది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (వెంకటగిరి) :— అధ్యక్షా, గత సమావేశములో గవర్నరుగారి అడ్రసు మీద యిటువంటి రాజకీయ వుపన్యాసం చేస్తూ వుంటే స్పీకరుగారు ఒక రూలింగు యిచ్చారు. 'Please confine to the Governor's Address. అని అటువంటి రూలింగు యివ్వమని కోరుతున్నాను. లేకపోతే ప్రతిపక్షము నుండి, ప్రతి పార్టీ నుండి యిటువంటి విమర్శలను యీ వేదిక ఎదుర్కోవలసివస్తుంది. ఉద్రేకాలు పెరుగుతాయి. అందువల్ల రాజకీయాలు వదలివేసి గవర్నరుగారి అడ్రసుకు పరిమితం కావాలని కోరుతున్నాను.

Sri S. Jaipal Reddy (Kalwakurthi) : — Governer's Address involves a general debate. We can discuss anything under the sky. I am not aware of the ruling which the Hon'ble Member is referring to. Even though the ruling has been given, there is the need to review that ruling. Governer's Address will involve questions of general nature. Therefore, the point of order is not in order.

శ్రీ ఎమ్. ఓంకార్ (నరసంపేట) :— గతసారి ఈ సమస్య చర్చకు 12-10 p.m.
వచ్చినప్పుడు నేను కూడా హౌసులో ఉన్నాను. సబ్జక్టు కన్‌ఫైన్ అయి ఉండవలసిందే. కాని అదే సమయంలో మిగతా విషయాలు మెన్షన్ చేయకూడదని లేదు. ఎందుకంటే ఇది పొలిటికల్ స్పీచ్, పాలసీకి సంబంధించిన

మాటర్ కనుక దానికి సంబంధించిన ఇతర విషయాలు అన్నీ తడమవచ్చు అని స్పష్టంగా చెప్పారు. గౌరవసభ్యులు చెప్పినట్లుగా నిషేధం లేదు.

శ్రీ పూల సుబ్బయ్య (మార్కాపురం):—అసలు గవర్నరుగారి అడ్రసే రాజకీయాలతో కూడుకొని ఉంది. కాబట్టి రాజకీయాలు లేకుండా సమస్యలు పరిష్కారం కావు అనేటటువంటి విషయం మనకందరికి తెలిసినటువంటిదే. కాబట్టి రాజకీయాలు రాష్ట్ర సమస్యలు పరిష్కారం కోసం ఉన్నాయి. సమస్యల పరిష్కారం కోసం వచ్చినటువంటి గవర్నరు అడ్రెసుపైన గౌరవనీయులైన సభ్యుల అభిప్రాయం వ్యక్తం చేయాలి. వాటిని వ్యక్తం చేస్తే తప్ప ప్రభుత్వం దృష్టికి పోవు అందువల్ల గవర్నరు అడ్రస్‌కే కన్‌ఫైన్ కావడం అనేటటువంటిది సరైనటువంటిది కాదు అని మనవి చేస్తున్నాను.

శ్రీ వి.హెచ్. పరుశురామనాయుడు :—అధ్యక్షా, ఈ పాయింట్ ఆఫ్ ఆర్డరు అంత పొరపాటైనది మరొకటి లేదు. గవర్నరుగారి ప్రసంగములోని మొదటి పేరాలో డెమోక్రసీని చెరిష్ చేస్తున్నాము అని చెప్పారు. ఇంతకన్నా పోకిరీ మాట ఇంకొకటి లేదని వారు అంటున్నారు, తప్పా. గవర్నరు అడ్రెస్‌లో ఉన్నటువంటి దానిని క్రిటిసైజ్ చేస్తున్నాము. గవర్నరు అడ్రెసును క్రిటిసైజు చేయడం అంటే అందులో ఉన్న దానిని క్రిటిసైజు చేయాలి. అందులో లేనిది ఇది గవర్నరుగారు చెప్పలేదు, ప్రభుత్వంవారు ఇది చేయరా, ఆలోచన లేదా అని చెప్పడానికి కూడా మాకు అధికారం ఉంది.

చైర్మన్ :—ప్రతి పక్ష సభ్యులంతా ఇలాగ పాయింటు ఆఫ్ ఆర్డరు రెయిజు చేస్తే సభ్యులు మాట్లాడడానికి అవకాశం రాదు.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ :—ఈ పాయింట్ ఆవ్ ఆర్డరును పాలక పక్ష సభ్యులే తీసుకొని వచ్చారు.

శ్రీ వల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—నేను ప్రిసిడెంటు కోట్ చేస్తున్నాను, రూలింగు కోట్ చేస్తున్నాను. ఆ రూలింగును రివైజ్ చేస్తే తప్ప దానిని ఎలా చేయడానికి అవకాశం ఉండదు, ఆ ప్రిసిడెంటు విషయం పూర్తిగా వినండి నేను ఇదేవిధంగా గవర్నరు ఎడ్రసుమీద గత సమావేశంలో మాట్లాడుతూ ఉన్నప్పుడు ప్రతిపక్షం నుంచి శ్రీ ఎ. శ్రీరాములుగారు పాయింట్ ఆవ్ ఆర్డర్ రెయిజు చేసి గవర్నరు అడ్రెసుకు పరిమితం కావాలి కాని రాజకీయాలు మాట్లాడడం న్యాయం కాదు అన్న తరువాత డెప్యూటీ స్పీకరు శ్రీ రెహమత్ అలీగారు చెయిర్‌లో ఉండి రూలింగు ఇచ్చారు. ఆ రూలింగును మీరు రివైజ్ చేస్తే తప్ప ఇప్పుడు రాజకీయాలు మాట్లాడడానికి అవకాశం లేదు కదా? ఆ రూలింగు స్టాండు అవుతుంది కదా?

చైర్మన్:—మీరు చెప్పినది సబబుగానే ఉంది కాని ఇన్‌సిన్యుయేషను లేకుండా ప్రసంగం కంటిన్యూ చేస్తే బాగుంటుందని మాత్రం నేను రూలింగు ఇవ్వాలని ఉంటుంది. వాళ్ళ నియోజక వర్గాలలో జరిగిన సంఘటనలు తీసుకొనివస్తే తప్పు కాదు,

శ్రీ సి.హెచ్. పరశురామనాయుడు:—గవర్నరుగారి స్పీచ్‌లో హయస్టు ట్రెడిషన్సు ఆఫ్ డెమోక్రసీ గురించి మెన్షను చేసి ఉంటే అది అవునో కాదో డిస్కస్ చేయడం విథిన్ ది స్కోప్ ఆఫ్ ది గవర్నర్సు అడ్రెస్ కాదు అనే మాట ఎక్కడుంది? ఆ రూలింగు ఎక్కడ ఉందో తెలియచేయండి. ఈ సబ్జక్టు మీద గవర్నమెంటుకు ఎటువంటి అభిప్రాయం లేదా అని అడగడానికి మాకు అధికారం ఉంది

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ :— ఎప్పుడో డెప్యూటీ స్పీకరుగారు రూలింగు ఇచ్చారని, ఇప్పుడు దీనిమీద పాయింట్ ఆఫ్ ఆర్డరు లేవనెత్తడం సబబు కాదు.

(Mr. Speaker in the Chair)

* శ్రీ కె. సత్యనారాయణ:—అధ్యక్షా, ఈ సందర్భములో నేను ఒక విషయం మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఈ రోజు ఒక రకంగా విజయం వచ్చినంతమాత్రాన మొత్తం అన్ని విషయాలు తెలుసునను కోవడం పొరపాటు. మంచి, చెడూ మేము నేర్చుకోవలసినవి ఉన్నాయి, వారు కూడా నేర్చుకోవలసినవి ఉన్నాయి. దేశంలో అనేక రాష్ట్రాలలో శాసన సభ ఎన్నికలలో ఓడిపోయినటువంటి ఇందిరా కాంగ్రెసు పార్టీ మొన్న కూడా అస్సాంలో ఓడిపోయింది, మహారాష్ట్రలో ఓడిపోయింది. ఆ విషయం మనకందరికీ తెలుసు. ఇక్కడ, కర్నాటకలో గెలిచారని మేము అంగీకరిస్తున్నాము. ఎందుకు గెలిచారు? కారణం ఏమిటి? పాలక వర్గంగా ఎలాగ వచ్చింది అంటే మేము పాఠాలు తీసుకుంటాము. ప్రధానంగా పేద ప్రజలలో వచ్చిన ఓట్ల సంఖ్య చూస్తే కూడా ఎక్కువ ఓట్లు సంపాదించుకొని పాలక వర్గంలోకి రాలేదు. ఈనాడు ఉన్నటువంటి ఎన్నికల పద్ధతిని ఆసరా చేసుకొని మైనారిటీ ఓట్లతోనే అధికారంలోకి వచ్చిందని మనకందరికీ తెలుసు. బలహీన వర్గాలలోనివారు, హరిజనులు, గిరిజనులు, ఇతర పేద వర్గాలవారు వారికి ఓటు చేసారనేది వాస్తవమే. ఎందుకు ఓటు చేసారనే విషయం గురించి మేము ఆలోచిస్తాము. అది మేము పరిశీలన చేయవలసి ఉంది. మీరు పెట్టిన ఆశలు, వాగ్దానాలు మొదలైన వాటితో కొట్టుకుపోయిన మాట వాస్తవం. 30 సంవత్సరాలుగా వీరు సాగించినట్లు ఇకముందు సాగించడం సాధ్యం కాదని మనవిచేస్తున్నాను. ఈ రోజున అనేక వాగ్దానాలతో గవర్నరుగారి ప్రసంగం ఉందని మనవిచేస్తున్నాను, అందులో ప్రధానమైనటువంటి 1, 2 విషయాలు తమద్వారా సభవారి దృష్టికి తీసుకొని వస్తాను. అందులో తుఫాను గురించి చెప్పారు. ఎన్నడూ ఎరుగని విధముగా భీభత్సంగా నవంబరులో తుఫాను వచ్చింది. దానివల్ల వెయ్యి కోట్ల రూపాయల నష్టం జరిగిందని మనం చెప్పుకున్నాము. ఇప్పుడు పునరావాస కార్యక్రమాలు సంతృప్తికరంగా జరుగుతున్నట్లు, ఆయిపోతున్నట్లు, ఇంకా మిగిలితే త్వరగా పూర్తి చేస్తామని ఈనాడు గవర్నరుగారి ప్రసంగంలో ఉంది. ప్రధానముగా తాత్కాలిక సహాయం జరిగింది తప్ప పునరావాస కార్యక్రమాలు అన్నీ జరుగవలసి ఉంది. ఇటువంటి సంతృప్తి రాష్ట్ర ప్రభుత్వానికి కలిగి ఉంటే తప్పు అని ఈ సందర్భంలో చెప్పవలసి వుంది ఆయా ప్రాంతాలలో అనేక లక్షల ఇళ్ళు పడిపోయాయి. మనమందరం అనేక నియోజక వర్గాలలో తిరిగాము. ఈనాటికి

వారు తమ ఇళ్ళను కట్టుకోలేకపోయారు. అలాగే ఉన్నాయి. ఇదివరకు
ఎప్పుడో నిర్మించిన అనేక కాలనీలు ఉన్నాయి. అవి కూడా కూలిపోయినవి.
అవి తిరిగి పునర్నిర్మించలేదు. అలాగే అనేక రకాల వృత్తిదారులకు సహాయము
జరిగిందని, సంతృప్తికరంగా ఉందని గవర్నరుగారి ప్రసంగంలో చెప్పారు. కల్లు
గీత పారిశ్రామికులు కొన్ని ప్రాంతాలలో ఒక సెక్షనుగా ఉన్నారు. వీరు
బలహీన వర్గానికి చెందినవారు, పేదవారు. ఈ వృత్తిదారులకు సౌకర్యాలేమీ
కల్పించలేదు. ఫిబ్రవరి 28 వరకు కట్టవలసిన కిస్తీలు వాయిదా
వేయడము జరిగింది. గత 15 రోజులనుంచి వారి ఇళ్ళమీద పడి
విపరీతంగా హెరాస్ చేసి కిస్తీలను బలవంతంగా వసూలుచేస్తున్నట్లు కనిపిస్తున్నది.
12-20 p.m కనీసం పేదవారైన కల్లుగీత పనివారికి రెమిషన్ ఇవ్వలేకపోయాము. డ్రయినేజీ
సెస్సుకు రెమిషన్ ఇవ్వలేదు. మునిసిపాలిటీలలో, పంచాయితీలలో ఇళ్ళ టేక్సుకు
కూడా రెమిషన్ ఇవ్వలేదు. పడిపోయిన ఇళ్ళకు కూడా పన్నులు వసూలు చేయ
డం జరుగుతున్నది. ఇంత నష్టంజరిగి, ఇళ్ళు కూలిపోయిన పేదవారికి హౌస్
టేక్స్ ఎగ్జంషన్ ఇవ్వలేదు. చేనేత పనివారికి కొంత అప్పుగాను కొంత గ్రాంటు
గాను ఇవ్వమని కేంద్రం నుంచి ఆదేశాలు ఇవ్వబడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం జారీ
చేసిన ఉత్తర్వు 8 వారాల తరువాత వచ్చిందో మగ్గం పోయిందా లేదా ఏమేమి
పోయింది అని ఎన్యూమరేషన్ ప్రారంభమైంది. చేనేత పనివారి సగం మందికి
ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం రాలేదు. పేదవాళ్ళను గురించి, బలహీన
వర్గాల గురించి ఎన్నో మాటలు చెబుతున్నారు. ఎన్నో వాగ్దానాలు చేస్తున్నారు.
కౌలుదార్ల రక్షణ గురించి మాట్లాడుతున్నారు. ఆనాడు ప్రతిపక్షంలో వుండి
కౌలుదారీ చట్టాన్ని వీరు కారుస్తున్నారని, దేవస్థానాల భూముల్ని మినహా
యించారని చెప్పడం జరిగింది తుఫాను బాధిత ప్రాంతాలలో ల్యాండు రెవెన్యూకు
రెమిషన్ ఇచ్చారు గాని దేవస్థానం భూములు సాగుచేస్తున్న వారికి కౌలు రెమిషన్
మాత్రం ఇవ్వలేదు. సహాయ కార్యక్రమాలు, పునరావాస కార్యక్రమాలు బాగా
జరుగుతున్నాయని గవర్నరుగారి ప్రసంగంలో అంటే అది వాస్తవ పరిస్థితులను
ప్రతిబింబించడం లేదు. ఆంధ్రదేశంలో ఉన్న రైతాంగానికి ఎలాంటి సహాయం
అందలేదు. కొద్దిగా అప్పులు తప్ప ఏరకమైన సబ్సిడి దొరకలేదు రైతులు తిరిగి
వ్యవసాయం చేసుకోగల స్థితిలో లేరు. ఆంధ్ర ప్రాంతంలో వ్యాపార పంటలకు
ఎంతో ప్రాముఖ్యం ఉంది. వాటి ధరలు పడిపోయి వ్యవసాయం గిట్టని పరిస్థితిలో
12-20 p.m. రైతాంగం ఇబ్బందులు పడిపోతున్నారు. పొగాకు పండించే రైతులు 50 వేల
దాకా ఉన్నారు. 4 వేల లక్షల ఎకరాలలో వర్జీనియా పొగాకు పండిస్తున్నారు.
దీనివల్ల కేంద్ర ప్రభుత్వానికి ఎంతో విదేశిమారకం వస్తుంది. అయినప్పటికి ఈ
పొగాకుకు గిట్టుబాటు ధర రావడం లేదు. ఈ పొగాకు వ్యాపారం గుత్త వ్యాపా
రుల చేతులలో ఉండి తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారు. మొత్తం ఆంధ్ర
దేశంలో పొగాకు పండించే ప్రాంతం అంతటిలోనూ పొగాకు వ్యాపారస్థులు,
గుత్త సంస్థలు దీనిని కొనుగోలు చేయడం లేదు. ఈ సంస్థలు చాలా తక్కువ ధరలు
ఇస్తున్నారు. పొగాకు విడుదల కావడం లేదు కనుక దీనిని రాష్ట్ర ప్రభుత్వం
తక్షణ సమస్యగా తీసుకొని, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రైతాంగానికి గిట్టు
ధర రాబట్టడానికి పూనుకోవాలని కోరుతున్నాను.

Sri R. M. Manohar :—Mr. Speaker, Sir, though it is little late, I have got a good fortune to pay a tribute for your unanimous election as Speaker. While supporting the address of our beloved Governor of Andhra Pradesh, I want to discuss few items which have been mentioned in connection with the Cyclone Tidal Wave. Our dynamic leader, leader of the Indira Gandhi Congress Dr.M. Channa Reddy was the first person to reach the cyclone affected area while the people were suffering in need of water clothing and shelter. The former Chief Minister Mr. Vengal Rao while Rome was burning, he was sleeping in Delhi.

(Interruptions).

నా మాతృభాష తమిళం. అయినా నేను ఈ రాష్ట్రంలోనే పెరిగి పెద్దయ్యాను. నాకు తెలుగు భాష మీద ఎంతో గౌరవం అభిమానం ఉన్నాయి. కొంత మంది సభ్యులు నన్ను తెలుగులోనే మాట్లాడమని కోరుతున్నందున నేను ఇక తెలుగులోనే మాట్లాడతానని మనవి చేస్తున్నాను. ఇందిరాగాంధి మహాతల్లి పేదల పాలిట గొప్ప తల్లి. ఆంధ్రరాష్ట్రంలో ఇందిరా కాంగ్రెసును ఏర్పాటు చేసుకొన్నాము. ముఖ్యమంత్రిగా డా. చెన్నారెడ్డిగారిని ఎన్నుకున్నాము. వారు ఎంతో కష్టపడి పనిచేస్తారు. ఈ దేశం అయోమయంలో ఉన్నప్పుడు వారు నాయకత్వం వహించి ముందుకు తీసుకుపోతున్నారు. డాక్టరు చెన్నారెడ్డిగారు ఆలోచన చేసి గవర్నరు పదవిని కూడా విడచి పెట్టడం 12-30 p.m. జరిగింది. అప్పుడు అన్ని పార్టీలకు చెందిన పెద్దలు వారి పేర్లు నేను చెప్పను తమ తమ పార్టీలలో చేరమని వారికి మనవి చేయడం జరిగింది. నేను అప్పుడు అక్కడే ఉన్నాను. ఆయన స్వలాభము చూసుకోకుండా రాష్ట్ర ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకోవడం జరిగింది. నేను మేడ్‌చల్ నియోజకవర్గములో సర్‌పంచ్‌గా పని చేశాను. చెన్నారెడ్డిగారు మేడ్‌చల్ సర్‌పంచ్‌ల నందరిని కలుసుకొని మీటింగు ఏర్పాటుచేసి మేడ్‌చల్ నియోజక వర్గంలో పోటీచేయడానికి అందరూ ఏకగ్రీవంగా ఒప్పుకున్నారు. ఇది కూడా డెమాక్రటిక్ ప్రోసెస్‌లోనే జరిగింది. నేను అచ్చంపేట నియోజకవర్గం నుంచి ఎన్నిక అయ్యాను. అక్కడ పెద్ద నాయకుడు, మంత్రిగారు అయినటువంటి మహేంద్రనాథ్‌గారు పోటీ చేశారు. ఆయనకు హరిజన వెల్‌ఫేర్ మార్కెటింగు మొదలైన పోర్టు ఫోలియోలు ఉండేవి. నేనేమీ పెద్దనాయకుడిని కాదు. ఇందిరా గాంధీ పార్టీ అంటే బీదలకు పేద ప్రజలకు పెద్ద విశ్వాసం ఉంది. మా మిత్రులు, మహబూబ్‌నగర్‌కు చెందిన రామిరెడ్డిగారు చెప్పినట్లుగా అమాయక ప్రజలను మోసగించడము చాలా కష్టము. వారు గట్టిగా నిర్ణయము తీసుకున్నారు. ఈ రాష్ట్రము కానివ్వండి, మరో రాష్ట్రము కానివ్వండి. మహాత్మా గాంధీ చెప్పినట్లు పేదరికాన్ని తొలగించాలి, ఆయన కన్న కలలు నిజము కావాలంటే హరిజన, గిరిజనులను ఆదుకోవాలి. ఇందిరా గాంధీ నా నియోజక వర్గానికి రాకపోయినప్పటికి బ్రహ్మాండమైన 21 వేల వోట్లతో నేను గెలిచాను. మా రామిరెడ్డిగారు చెప్పిన మాట నిజమయినది.

ఇకపోతే టైడల్ వేవ్ వచ్చింది, మీరు కలలు నమ్ముతారో లేదో నాకు 12-30 p.m. తెలియదు. నాకు భగవంతుడు వెంకటేశ్వరస్వామి అంటే భక్తి. 18 వ తేదీ

రాత్రి నా భార్యకు కలవచ్చింది. ఆమె రాత్రి నాలుగు గంటలకు నా కాళ్ళు పట్టుకుంది. మిలటరీ కాదు పోలీసు కాదు. ఏదో కొత్త యునిఫారమ్‌లో ఎవరో వచ్చి పట్టుకు పోతున్నారట. 5 గంటలకు టైడల్ వేవ్ వచ్చింది. అనేక వేలమంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అనేక నష్టాలు వచ్చాయి. పెద్ద లీడరు పాపులర్ లీడరు అయిన వెంగళరావుగారు అప్పుడు ఢిల్లీలో నిద్రపోతున్నారు. ఇక్కడ అర్గనైజింగు యూత్ కాంగ్రెసు సెక్రటరీ రమేష్‌బాబు 200 మంది పిల్లలను వాలంటీర్సుగా అక్కడికి పంపడానికి నిర్ణయించి అప్పుడు ఉన్న రెవెన్యూ మినిస్టరు నరసారెడ్డిగారితోను, ఎక్సయిజు మంత్రి పురుషోత్తమరెడ్డిగారితోను ఫోనులో మాట్లాడితే మీరు ఎందుకు బాధపడతారు అని మామీద పెద్ద అపరాధము పెట్టినారు. ఆ సమయములో చెన్నారెడ్డిగారు వారి స్నేహితులు అంజయ్యగారితోను, రోడామిస్త్రీగారితోను ఆ ప్రదేశాలన్నీ తిరిగి మరొకసారి నష్టాన్ని ఎసెస్ చేసి దేశానికి పెద్ద ఎత్తున అపీలు చేశారు.

పేమెంట్ ఆఫ్ ఎలవెన్సు అని ఎస్. సి. ఎస్.టి లకు, ఇతరులకు ఇవ్వడానికి నిర్ణయించుతున్నందుకు నేను దీనిని బలపరుస్తున్నాను. కాని దీనికన్నా అనెంప్లాయిమెంటు ప్రాబ్లెమును సాల్వుచేస్తే బాగా ఉంటుంది ఏదో కొంత ఇస్తున్నారులే అని ఉద్యోగము లేకపోయినా ఫరవాలేదనే భావము కూడా వీరిలో కలుగవచ్చు. దీనివల్ల అటువంటి భయము ఉన్నది. కేరళలో ఎడ్యుకేషనుకు 55 శాతము, తమిళనాడులో 23 శాతము కేటాయించుతూ ఉంటే ఆ మేరకు మన రాష్ట్రములో జరగడంలేదు. ఆ రాష్ట్రాలతో కంపేర్ చేసి చూస్తే మన రాష్ట్రములో చాలా తక్కువగా కేటాయిస్తున్నారు. ఈ కేటాయింపు మన రాష్ట్రములో పెద్ద ఎత్తున చేయాలని నేను మనవి చేస్తున్నాను.

వ్యక్తిగతమైన కొన్ని అభిప్రాయాలవల్ల మా పార్టీ రెండుగా చీలిపోవడం జరిగింది. ఆ పార్టీలో ఉన్న వారు కూడా మా స్నేహితులే. ప్రతి సభ్యుడు దేశం మొత్తము మీద బలహీన వర్గాలకు సహాయము చేసి వారి విశ్వాసాన్ని పొందాలని నేను చెపుతున్నాను. ప్రతి సభ్యుడు బలహీన వర్గాలను, హరిజన, గిరిజనులను ఆదుకోవాలని నేను మనవి చేస్తున్నాను. ఇంక ఎడ్యుకేషన్ విషయంలో మన రాష్ట్రములో ఉన్న ప్రతి వారికి వారు ఏ మతము లేక కులమయినా హెచ్.ఎస్.సి వరకు ఫ్రీ ఎడ్యుకేషను ఇవ్వాలని కూడా నేను మనవి చేస్తున్నాను. కేరళ, తమిళనాడు రాష్ట్రాలలో ఇటువంటివి జరుగుతున్నాయి. యీ యీస్టు, వెస్టు పాతలు అన్నీ కలిశాయి. యీ వేవ్ నార్తుకు కూడా వీయాలని కోరుకుంటున్నాను. ముఖ్యంగా దక్షిణ రాష్ట్రాలకు చెందిన వారిని ప్రధాన మంత్రిగా చేసుకోవాలని నేను కోరుతున్నాను నేను ఇందిరాగాంధీగారికి, ప్రెసిడెంటుగారికి కూడా మనవి చేసుకుంటున్నాను.

ఇక చెన్నారెడ్డిగారి గురించి ఒక్క విషయము మనవి చేసి ముగిస్తాను. వారి మీద హరిజన, గిరిజన, బలహీన వర్గాలకు పూర్తి నమ్మకము ఉంది. బాధ్యత అంతా వారి మీద పెట్టినాము. వారితో అందరూ సహకరించి హరిజన, గిరిజన, బలహీన వర్గాల అభివృద్ధి కోసము తలపెట్టిన ప్రోగ్రాములు అన్నీ జయవంతము అయ్యేలా

చూడాలని కోరుతూ నాకు ఇంత సమయము ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపు కుంటూ సెలవు తీసుకుంటున్నాను.

شری سلطان صلاح الدین اویسی ( چار مینار ) :- اسپیکر صاحب - خاتون گورنر صاحبہ نے اپنے مختصر خطبہ میں بہت سی چیزوں کا ذکر کیا ہے - اور نئی حکومت ہریجن کمزور طبقات اور اقلیتوں کی حمایت کے نعرہ کی بنیاد پر برسر اقتدار آئی ہے - جب میں اس پورے خطبہ کا جائیزہ لیتاہوں تو میرےسامنے یہ بات آئی ہے لیکن جہاں خطبہ میں یہ تمام باتیں کہی گئی ہیں مسلمانوں کے تعلق سے آپ کیا کرنے والے ہیں اس تعلق سے ایک لفظ بھی موجود نہیں ہے - حالانکہ مسلمان ملک کی سب سے بڑی اقلیت ہے - خطبہ میں جہاں پنچسالہ منصوبہ کا ذکر کیا گیا ہے یہ واضح ہے کہ آئندہ پانچ سال میں آپ کیا کام کرنا چاہتے ہیں - ایسے کئی پنچسالہ منصوبہ گذر چکے ہین - لیکن آج تک پرانے شہر میں جہاں مسلمانوں کی کثیر آبادی ہے - پنچسالہ منصوبہ میں پرانے شہر کی ترقی کے لئے کوئی رقم مختص نہیں کی گئی اس کا نتیجہ یہ ہے کہ پرانا شہر اجڑتا جارہا ہے - آپ نے اقلیتوں اور مسلمانوں کے تعلق سے ہمدردیاں کا اظہار کیا ہے - لیکن پرانے شہر کی ترقی کے کوئی آثار نظر نہیں آرہے ہیں - میں کہونگا کہ چیف منسٹر صاحب پرانے شہر کی ترقی اور بے روزگاری کو دور کرنے کے تعلق سے ایک میٹنگ بلائیں کہ کسطرح سے پرانے شہر کی ترقی ہو اور بے روزگاری کو دور کیا جاسکتا ہے - آپ نے خطبہ میں آب پاشی اور برقی کا ذکر کرتے ہوئے کہا کہ آب پاشی اور برقی کیلئے فوری کام کررہے ہیں - لیکن افسوس کے ساتھ کہنا پڑتا ہے کہ پرانے شہر میں پینے کے پانی کی اتنی قلت ہے کہ آج لوگ دو تین میل سے پانی لاتے ہیں وہاں پینے کے پانی کا کوئی انتظام نہیں ہے اور برقی کے ناقص انتظام کی وجہ سے لوگ بہت پریشان ہیں -

خطبہ میں اس بات کا بھی ذکر کیا گیا کہ چھوٹی چھوٹی زرعی زمینات کے ٹیکس معاف کررہے ہیں - لیکن شہر حیدرآباد کے پرانے شہر میں غریب لوگوں کے جو چھوٹے چھوٹے مکانات ہیں ان لوگوں کو بھی ٹیکس سے مستثنی قرار دیاجائے ورنہ ایک ایسی بات ہوگی کہ ایکطرفہ ترقی چاہتے ہیں اور دوسری طرف ترقی نہیں چاہتے جہاں پر غریب کاشتکاروں کو سہولت دے رہے ہیں اسطرح سے غریب عوام کو بھی سہولت فراہم کی جانی چاہئے -

بے روزگاری اور صنعتوں کے تعلق سے بھی خطبہ میں ذکر کیا گیا ہے میں کہونگا کہ پرانے شہر میں بھی ایک بھاری صنعت قائم کی جائے تاکہ وہاں پر بیروزگاری دور ہو اور وہاں کے عوام اس سے استفادہ کرسکیں - آپ نے خطبہ میں بے روزگاری الونس دینے کے سلسلہ میں ذکر کیا گیا ہے - لیکن اس بات کی وضاحت نہیں ہے کہ کیا یہ الونس صرف ہریجن ہی کو دیا جائیگا یا دوسرے بے روزگاروں کو بھی

دیا جائیگا ۔ دوسرے بے روزگاروں کو بھی یہ سہولتیں دی جائیں تو ٹھیک ہوگا ۔ ہزاروں لوگوں کو جبری وظیفہ پر سبکدوش کیا گیا ہے ۔ جسکی وجہ سے لوگ کامل پریشان ہیں اور اس سلسلہ میں مبہم سی بات کہی جارہی ہے ۔ حکومت اس اس تعلق سے واضح طور پر اعلان کرے تاکہ بے چارے علحدہ کردہ ملازمین حکومت کے اس اقدام سے استفادہ کرسکیں ۔ ایک اور بات میں ہمارے چیف منسٹر صاحب سے یہ کہونگا کہ وہ اس تعلق سے خصوصی طور پر غور کریں ۔ میں ہمارے جنتا پارٹی کے لوگوں سے بھی کہونگا کیونکہ مرکز میں ان کی حکومت ہے ۔ جہاں پر اربن سیلنگ کا قانون لایا گیا ہے اس اربن سیلنگ کے قانون میں مسلمانوں کے ساتھ قطعی نا انصافی کی گئی ہے ۔ کیونکہ مسلمان بالغ لڑکے کو اپنے باپ کی زمین سے حصہ نہیں دیا جاتا ہے تو میں کہونگا کہ آپ جب اقلیتوں کی بات کررہے ہیں تو آپ بتائیں کہ آندھرا پردیشں کے اندر زرعی اصلاحات کا قانون آیا اور اس وقت اعتراض کرنے پر کہا گیا کہ بعد میں اس پر عمل کیا جائیگا ۔ لیکن اب مجھے بڑے افسوس کے ساتھ کہنا پڑتا ہے کہ اربن سیلنگ ایکٹ سنٹرل لا ہے ۔ اس میں ترمیم نہیں ہوئی ہے ۔ اس تعلق سے چیف منسٹر صاحب سنٹرل گورنمنٹ میں نمائندگی کریں اور میں جنتا پارٹی سے خواہش کرونگا کہ اربن سیلنگ ایکٹ میں ترمیم کے لئے جدوجہد کریں چونکہ خاص طور پر ہندوستان میں لڑکے کو باپ کا حصہ مل سکتا لیکن مسلمان لڑکے کو باپ کا حصہ نہیں مل سکتا لیکن مسلمان لڑکے کو باپ کا حصہ نہیں ملتا۔ یہ ایک علانیہ ظلم و جبر ہے ۔

اس ایوان میں ہمارے ہوم منسٹر صاحب موجود نہیں ہیں اگر وہ ایوان میں رہتے تو بہت ہی اچھا تھا ۔ آج سے چند برس پہلے ایک مسلمان سب انسپکٹر کو تقرر کیا گیا تھا اور بعد میں اس کو برخواست کردیا گیا ۔ نئی حکومت نے مسلمان منسٹروں کی تعداد دو سے بڑھا کر تین کی ہے ۔ میں کہونگا کہ تعداد بڑھانے سے زیادہ بہتر یہ ہوگا کہ مسلمانوں کے مسائل حل کرنے کے لئے قدم اٹھاتے ۔ چیف منسٹروں کی تعداد بڑھ سکتی ہے ۔ لیکن اس سے غریبوں کے مسائل حل نہیں ہوتے ۔ شری یم۔یم۔ ہاشم صاحب میرے پرانے دوست ہیں ۔ میں ان سے توقع کرونگا کہ وہ ان امور پر توجہ کریں گے ۔ آج کل پبلک اور مذہبی میٹنگ منعقد کرنے کی اجازت لینے کے لئے فیس بڑھا کر دس روپیہ کردے ہیں اس سے قبل اجازت کی فیس دو روپیہ تھی اور مالک لاؤڈاسپیکر اجازت لیکر آتا تھا۔ لیکن شری یم۔یم۔ ہاشم صاحب آنے کے بعد فیس دس روپیہ ہوگئی ہے اور اس کی اجازت کے لئے میٹنگ کنوینر اور مالک لاؤڈ اسپیکر سب کو درخواست دینا پڑ رہا ہے ۔ آپ آنے کے بعد یہ پہلا اقدام ہے ممکن ہے کہ انکو علم نہ ہو ہوسکتا ہے کہ ان کو بد نام کرنے کے لئے ایسا کیا جارہا ہوگا میں چاہونگا کہ اس تعلق سے وہ غور فرمائیں ۔ شکریہ ۔

శ్రీ యం. వెంకయ్య నాయుడు:—అధ్యక్షా, గవర్నరు గారికి ధన్యవాదాయి 12-40 p.m.
తెలిపే యీ తీర్మానములో నేను ఏకీభవించలేకపోతున్నాను. ఎందుకంటే యీ తీర్మానం, యింతకుముందు; వున్న కాంగ్రెసు ప్రభుత్వం పెట్టిన తీర్మానం, అంతకుముందు వున్న కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన తీర్మానం, ఇంకా అంతకుముందు వున్న కాంగ్రెసు ప్రభుత్వం పెట్టిన తీర్మానం వీటన్నింటిని చూస్తే అప్పటికి యిప్పటికి తగ్గిపోయిందే తప్ప మార్పేమీ లేదు. ప్రజా సమస్యలపట్ల స్పష్టమైన అవగాహన గలిగి రాష్ట్ర ప్రజలయొక్క యిష్టాయిష్టాలను వాలకపక్షం వారు స్వయంగా తెలుసుకుని, ఆ సమస్యలను యిందులో పొందుపర్చడంలో విఫలమైనారని, అసృష్టి లోపించిందని నేను మనవిజేస్తున్నాను. మొట్టమొదట తుఫాను బాధితుల పునరావాస సౌకర్యాల గురించి. ఈ విషయంలో పోయినసారివున్న ప్రభుత్వం ఘోరంగా విఫలమైనదనే విషయం గుర్తించాలి. నేను యీ సంవత్సరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన చెన్నారెడ్డిగారికి మనవిజేస్తున్నాను. తుఫాను వచ్చిన దగ్గర నుండి మొన్నటి వరకూ అనేక సచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి అనేక సహాయ కార్యక్రమాలు చేపట్టి చాలావరకు పని చేయడం జరిగింది. వేసిన ఇళ్లు గాని, యితర కార్యక్రమాలు గాని చేసినది స్వచ్ఛంద సంస్థలే ఆ నాడు వున్న ప్రభుత్వం నుంచి సహాయం, సహకారం చాలా తక్కువగా వచ్చింది. వచ్చిన సహాయం కూడా ఒక జిల్లాకో, తాలూకాకో పరిమితమైంది. నేను కూడా పునరావాస కార్యక్రమాలలో పాల్గొన్నాను కాబట్టి, నేనీ విషయమై స్వయంగా చెప్పగలను, చీరాల, బాపట్ల ప్రాంతాలలో ముఖ్యంగా, మాకు సంబంధించిన వారు కూడ పైన వుంటే మాకు సహాయం లంభించేదిగదా అని అనుకోవడం జరిగింది. ఈ విధముగా వ్యక్తుల బట్టి ఆ యా ప్రాబల్యాలనుబట్టి ఆ కాస్త మీ రా పరిమితమై సహాయం జరిగింది. నేను ఆ ప్రాంతాలన్నింటిని స్వయంగా చూడడం జరిగింది. వెంటనే ఎన్నికలు వచ్చాయి మేము అప్పుడు రెండు రకాలుగా ఆలోచించాము. ఇప్పుడు ఎన్నికలు పెడుతున్నారు, దీనివలన జరుగుతున్న పునరావాస కార్యక్రమం కూడా జరగదేమో, ప్రభుత్వ దృష్టి మరలిపోతుందేమో ప్రజలను పట్టించుకోరేమో అని ఒకటి. మరొకటి ఆ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు యింకా అధికంగా ప్రజలకు సహాయం చేస్తారేమో నని, ఆ ధైర్యంతో ఆ నాడు ఎన్నికలను ఆహ్వానించాము. అయితే నూటికి 25 పర్సెంట్ కూడా ఆ కార్యక్రమం జరగలేదు. మేము ఎన్నికలలో గెలిచాము, అధికారంలోకివచ్చాను, మరొకఅయిదేళ్ళ వరకు మాకేమీ ఫర్వాలేదు అనే ఆలోచనతో మాత్రం అక్కడ చేపట్టవలసిన కార్యక్రమాలను చేపట్టకుండా చెయ్యకుండా ఉదాసీనత వహిస్తే మాత్రం అది చాలా ప్రమాదకరమైన ఆలోచనే అవుతుందని నేను మనవిజేస్తున్నాను. ఈ కార్యక్రమాలకు ప్రథమ ప్రాముఖ్యం నిచ్చి చేపట్టవలసిందిగా కూడా నేను మరొకసారి మనవి జేస్తున్నాను. గవర్నరుగారు తమ ప్రసంగంలో ఇళ్ల గురించి చెప్పారు. ఇప్పటి వరకు సామాన్య ప్రజానీకానికి అక్కడ శాశ్వత ప్రాతిపదికపై గట్టి కట్టడాలేమీ నిర్మించలేదు. అలాగే వారు నీటి పారుదల, కరెంటు సౌకర్యాల గురించి చెప్పారు. వచ్చే సంవత్సరం 1600 గ్రామాలకు యిస్తామన్నారు. నేను

ఉదయగిరినియోజకవర్గంనుంచి వచ్చాను. అక్కడవున్న 400 గ్రామాలలో 20,80 గ్రామాలలోతప్పతక్కినగ్రామాలలో కరెంటుసౌకర్యంలేదు. ఒక నియోజకవర్గంలో ఇన్ని గ్రామాలకు కరెంటు సౌకర్యం లేకపోతే ఇంక రాష్ట్రంలోని అయానియోజక వర్గాలలో ఎన్ని గ్రామాలలో పరిస్థితి యీ విధంగా వున్నదో వూహించుకోవచ్చు. కనుక, రాబోయే సంవత్సరంలో, యివ్వబోయే కరెంటు ఆర్థికంగా వెనుకబడిన, యిప్పటివరకూ పట్టించుకోని ప్రాంతాలలో యీ సౌకర్యం ఏర్పాటు చేయడం జరగాలి. అంతేగాని, నీటి పారుదలవున్న యితర సౌకర్యాలువున్న, ప్రజా ప్రతినిధులు యితరుల ప్రాబల్యం హెచ్చుగావున్న ప్రాంతాలకే యిచ్చి, ఇప్పటి వరకు పట్టిడిచుకోని ప్రాంతాలకు యివ్వకుండావుంటే మాత్రం నిరాశా నిస్పృహాలకు పూర్తిగా లోను కావడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

ఇకపోతే యీ సహాయం అందజేసే విషయంలో నేను పని చేసే వారు, బెస్తవారి గురించి చెప్పారు. రజకులు, మంగలి వారు కూడా ఎంతో నష్టపోయి వున్నారు అప్పుడు నాలుగయిదు రోజలలో, ఒక నెలలో సహాయం చేసి వుండ వచ్చు, ఒక కిలో బియ్యం యిచ్చి వుండవచ్చు ముఖ్యంగా ప్రభుత్వం తుఫానులో దెబ్బతిన్న ప్రజానీకానికి, వారు పూర్తిగా నష్టపోయివున్నారు కాబట్టి, వారి నష్టాన్ని ఏ పద్ధతుల ద్వారా పూరించగలము ఆలోచించి, గ్రాంట్‌గా లోన్స్ యివ్వడంగాని, పెద్ద ఎత్తులో ఏ విధంగా సహాయం చేయగలమో ఆలోచించి వెంటనే ఆ సహాయాన్ని అందజేయడానికి కార్యక్రమాలను చేపట్టవలసిందిగా నేను రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. లేకపోతే ప్రజానీకానికి యీ ప్రభుత్వంపై నమ్మకం పోయే పరిస్థితి ఏర్పడుతుందని చెబుతున్నాను.

అలాగే వాల్మీకి కులస్థులు 40 లక్షలమంది వున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో వారిని ట్రైబ్స్‌గా చూస్తున్నారు. మిగతా ప్రాంతాలలో బాక్‌వర్డు క్లాస్‌గా చూస్తున్నారు. ఒక ప్రాంతంలో ఒక విధంగాను, మరొక ప్రాంతంలో మరొక విధంగాను చూడడంగాక, కొత్త ప్రభుత్వం వచ్చింది కాబట్టి, అన్ని ప్రాంతాల లోను యీ వాల్మీకి కులస్థులను షెడ్యూల్డు ట్రైబ్స్‌గా పరిగణించే విధంగా వుత్తర్వులు జారీ చేయవలసిందిగా కోరుతున్నాను.

భారీ పరిశ్రమలు, ఆ పెద్ద తరహా పరిశ్రమలు. విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించి. స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తాము అన్నారు. నేను కూడ అనెంప్లాయిడ్ గ్రాడ్యుయేట్‌నే. అయితే నేను ఉద్యోగాల కోసం పోవడం లేదు. స్వయం ఉపాధి కల్పన విషయమైన ప్రతి ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలు చూపి ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లిన వారు చాల నిరాశతో తిరిగి వస్తున్నారని మనవి చేస్తున్నాను. స్వయం ఉపాధి కల్పన విషయంలో గ్రామాలలోని నిరుద్యోగులు స్వశక్తిపై వారి కాళ్ళమీద వారు నిలబడగలిగేటట్లు చేయాలంటే దానికి సెపరేట్ ఆర్గనైజేషన్‌ను తయారు చేయాలి. లైసెన్స్‌లు యిచ్చే విషయంలో ప్రభుత్వం యిచ్చే సహాయం విషయంలో, ఎలక్ట్రిసిటి సప్లయి చేసే విషయంలో, ప్రత్యేకమైన వ్యవస్థ ఏర్పాటు చేయాలి. నా మిత్రుడు ఒకడు బి.కాం. గ్రాడ్యుయేట్. హైదరాబాద్ నగరంలో ప్రింటింగ్ ప్రెస్ పెట్టాలి అను కొన్నాడు. లైసెన్స్ వచ్చినది. రాజకీయంగా అందరితో పరిచయం వున్నవాడు

కాని ఎలక్ట్రిసిటీ సప్లయి సంపాదించుకోవడం సులువు కాలేదు. కనుకనే సెన్స్ యిచ్చే విషయంలో, ఎలక్ట్రిసిటీ విషయంలో సమగ్రంగా అన్ని విషయాలు స్పష్టంగా చెప్పే వ్యవస్థ లేనిదే ఎవరూ ముందుకు రారు. ప్రభుత్వం దీనిపై శ్రద్ధ 12-50 p.m
ఆవుతుందని మనవి చేస్తున్నాను. బలహీన వర్గాలు, షెడ్యూల్డ్ తెగలు షెడ్యూల్డ్ కులాలకు నిరుద్యోగ భృతి కల్పిస్తాము అంటున్నారు. వీరితో పాటు యితర కులాలలో కూడ నిరుద్యోగం ప్రబలివున్నది. సమాజంలో యిది ఒక పెద్దసమస్యగా పరిణమించబోతున్నది అనేక వందల మంది కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, చాకలి చేనేత రెడ్డి, కోయ క్షత్రియ, కమ్మ మొదలైన కులాలు అన్నిటికి చెందిన వారు తిండికి లేక రిక్షా త్రొక్కుకుంటున్నారు. మా ఉదయగిరి తాలూకాలో 50 వేల మంది ప్రజానీకం పోకాల్లు అగ్రవర్ణాలకు చెందినవారు, సున్నపు బట్టీలు పెట్టుకొని సోడా బండీలు లాక్కొంటూ కష్టపడుతున్నారు. వారి బిడ్డలు కూడ చదువుకొన్న వారు ఉన్నారు. వీరికి కూడ ఆ అవకాశాలు విస్తరంపచేయవలసినదని మనవి చేస్తున్నారు, షెడ్యూల్డు కులాల వారికి, షెడ్యూల్డు తరగతుల వారికి వారికి తప్పనిసరిగా యివ్వాల్సిందే. వీరికి ఉద్యోగావకాశాలు ఉన్నాయి. ఏదో కొద్దిమందికి మాత్రమే నిరుద్యోగ భృతి కల్పించి అయిపోయిందని చెప్పడం సమంజసంగా ఉండదు. యూనివర్శిటి ఎమెండ్‌మెంట్ యాక్ట్ పరిశీలిస్తున్నామని చెప్పారు. ఎమర్జెన్సీలో మేమందరము జైలులో ఉన్నప్పుడు ఈ విశ్వవిద్యాలయాలన్నిటిలో ఏ కారణం లేకుండా ప్రజాస్వామ్య పద్ధతులు రద్దు చేసి తమ మాటకు చేతులెత్తే వారిని నియమించుకొన్నారు ఇప్పుడు కూడ గవర్నర్స్ అడ్రస్‌లో వీటిని పునరుద్ధరిస్తున్నామని అన్నారుగాని విద్యార్థులకు ప్రాతినిధ్యం యిచ్చే విషయం పేర్కొనబడలేదు. ఈ విషయంలో బ్రహ్మానందరెడ్డిగారు హామి యిచ్చారు. నరసింహారావుగారు హామీ యిచ్చారు వెంగళరావుగారు హామి యిచ్చారు. ఈ విషయంలో అనాదిగా మేము ఆందోళన చేస్తున్నాము. ఇది హామీలలో కనబడుతున్నది తప్ప కార్యాచరణ రూపంలోకి రాలేదు. ప్రభుత్వం ఆ చట్టాన్ని తీసుకువచ్చినప్పుడు విశ్వవిద్యాలయాలలో విద్యార్థులకు ప్రాతినిధ్యం కల్పించే విధంగా చేయాలి కాంప్రెహెన్సివ్ ఎడ్యుకేషన్ బిల్ కు సంబంధించిన ఒక కమిటి వేశారు. విద్యార్థిగా నేను అందులో మెంబర్‌గా ఉన్నాను. ఆ కమిటీరిపోర్టు ఏమి అయినదో, ఎక్కడ ఉన్నదో తెలియదు. దానిని పరిశీలించినట్లు కూడా చెప్పలేదు. దానిని పరిశీలించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. మండలి వెంకట కృష్ణారావు గారు పాత మంత్రిగా ఉన్నప్పుడు తయారు చేశారని క్రొత్త ప్రభుత్వం దానిని తీసుకోకూడదని లేదు. అందులో చాల మంచి విషయాలు ఉన్నాయి. దయచేసి దానిని తీసుకోండి. మళ్ళీ యింకో కమిటీ వేయకుండా దానినే స్వీకరిస్తే మంచిగా ఉంటుందని మనవి చేస్తున్నాను రెండున్నర ఎకరాలు

గలవారికి భూమి శిస్తు రద్దు చేసినాము అన్నారు. దానివల్ల ఎక్కువ ఉపయోగం ఉండదు. డ్రెయినేజ్ సెస్, వాటర్ సెస్, మిగతా స్థానిక సెస్సులు రద్దు చేయకపోతే వచ్చే రిలీఫ్ మీగర్ గా ఉంటుంది. దేశానికి వెన్నెముక అయివున్నట్టు అయిన గ్రామాలలో వున్న రైతులను ఆదుకోకపోతే రైతాంగానికి సహాయం చేయకపోతే దేశం ఏ విధంగా అభివృద్ధి అవుతుందో ఆలోచించాలి. హరిజనుల యిళ్ళ స్థలాల విషయం యిందులో ప్రస్తావించక పోవడం చాల దురదృష్టకరమైన విషయం. పేదలకు యిళ్ళ స్థలాల విషయంలో ఇందిరాగాంధి కాలంలో యింటికి 1200 రూపాయలు యిస్తే ఈనాడు కేంద్రం దానిని 2400 రూపాయలకు పెంచారు. పేదలయొక్క యిళ్ళ స్థలాల గురించి ఏమి చర్యలు తీసుకొన్నదో నాకు తెలియదు. కసుమూరు గ్రామానికి చెందిన వాడిని. మా ఏరియాలో యిళ్ల స్థలాల కోసం 1975 సంవత్సరంలో ఆ పట్టాయిచ్చారు, ఆ తరువాత ఎమర్జెన్సిలో జైలుకు వెళ్ళి 1977 మార్చిలో బైటికి వచ్చాను, జైలునుంచి బైటకువచ్చిన తరువాత 1975 లో పట్టాలు యిచ్చారు, ఇళ్లు కట్టుకోలేదేమంటే అవి ఎక్కడ ఉన్నాయో అర్థం కాలేదని ఆ హరిజనులు చెప్పారు. కలెక్టరును అడిగితే ఆ రికార్డ్ మూసివేశారు. పంచాయితి రాజ్ సర్వోత్సవ సందర్భంలో యిచ్చామని చెప్పారు. ఆ తరువాత చాల గందరగోళం చేసిన తరువాత వారికి యిళ్ల స్థలాలు లభించడం జరిగింది. దానిలో కూడ చాల అవకతవకలు ఉన్నాయి. కాబట్టి ఇళ్ల స్థలాలు యిచ్చే పథకంలో అన్ని వర్గాల వారిని చేర్చవలసిందిగా మనవి చేస్తున్నాను. గౌరవసభ్యులు చౌదరిగారు ఒక మాట చెప్పారు. సర్దార్ గౌతులచ్చన్న గారు. ప్రతి పక్షనాయకులు ప్రాంతీయ తత్వాన్ని రెచ్చగొడుతున్నారని చెప్పారు. చాల దురదృష్టకరమైన విషయం. ప్రాంతీయతత్వాన్ని రెచ్చగొట్టేది మేము కాదు ఎవరు ప్రాంతీయతత్వాన్ని రెచ్చగొడుతున్నారో యావత్ ఆంధ్ర ప్రాంతానికి తెలుసు. భారతదేశానికి తెలుసు. ఎవరు ప్రాంతీయవాదులో, ఎవరు వేర్పాటు వాదులో ఎవరు వేర్పాటు లేకపోతే కృష్ణానదిలో పడి చచ్చిపోతామని చెప్పారో ఎవరు రెచ్చగొడుతున్నారో యావత్ ఆంధ్రరాష్ట్ర ప్రజానీకానికి తెలుసు. మేము ప్రత్యేక రాష్ట్రం కావాలి అని చెప్పాము గాని ఒక ప్రాంతం ప్రజలను యింకో ప్రాంతం ప్రజల మీద రెచ్చగొట్టి వారిపైన అసభ్యంగా ఎవరేమూ మాట్లాడ లేదు. అసభ్య ప్రచారం చేయలేదు. ఆంధ్రరాష్ట్ర మాజీ విద్యార్థి సంఘ అధ్యక్షుడిగా ఒక విషయం మనవి చేస్తున్నాను. ఈనాడు ఏర్పడిన రాష్ట్ర మంత్రివర్గం మీద రాష్ట్రంలో ప్రజానీకానికి నమ్మకం పోయింది. ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారి మీద జనానికి కొంత అనుమానం వున్నది. ఆయన తెలంగాణ వాది. న్యాయం జరగదనే అనుమానం వున్నది. కాని నేను చెప్పాను. వారు మారుతారు, మారిన విధంగా వ్యవహరిస్తారని చెప్పాను. కాని మంత్రివర్గ నిర్మాణం విషయంలో శాఖల కేటాయింపు విషయంలో, మంత్రులను నేమకోవడం విషయంలో ప్రత్యేక తెలంగాణ వాదానికి బలం యిచ్చిన ఎక్కువ మంది మంత్రులు ఉన్నారు తప్పితే ఆంధ్రరాష్ట్ర వాదానికి బలం యిచ్చిన వారికి

ఏ విధమైన సౌంర్యం కల్పించలేదు. ఫలానా సుబ్బయ్యకు, ఫలానా రామయ్యకు మంత్రిపదవిని యివ్వమని చెప్పడంలేదు. ఈ విషయం గమనించాలి. అన్ని ముఖ్య పదవులను ఒక కులానికి, ఒక వర్గానికి రాష్ట్రంలో ఒక ప్రాంతానికే అయితే యింక రాష్ట్ర ప్రజలకూ న్యాయం జరుగుతుందని ఆంధ్రప్రాంత ప్రజలు ఏవిధంగా విశ్వసించాలో గమనించవలసిందిగా మనవి చేస్తున్నాను.

శ్రీ పి. శ్రీరామమూర్తి :— అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగాన్ని పురస్కరించుకొని తమద్వారా కొన్ని విషయములు తెలియజేస్తున్నాను. రాజకీయాలకు సంబంధించి ప్రస్తుతం ఇందిరా కాంగ్రెస్ పాలనలో ఉన్నటువంటి గౌరవ ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారి నాయకత్వంలో ఉన్నటువంటి క్యాబినెట్ మంత్రులు అనేక మంది శాసనసభ్యులు గత 32 సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం నాయకత్వం క్రిందనే మొన్నటివరకు సమిష్టిగా దేశంలో రాజ్యపాలన చెయడం జరిగింది. కుటుంబకలహాలవలన గాని, నాయకత్వంలో ఉండే విబేదాలవల్లగాని మొత్తం దేశంలోనే కాంగ్రెస్ రెండుగా చీలిపోవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈరోజు కొంతమంది శాసనసభ్యులు అదృష్టమో, దురదృష్టమోగాని 30 ఏళ్ళకాలంలో జరిగిన కాంగ్రెస్ చరిత్రలో అది చేయలేదు యిది చేయలేదు అని కాంగ్రెస్ పాలనలో ఉండి ఈ రోజు బైటపడి ఈ రకమైన ప్రవర్తన చేయడం చాల విచారకరమైన విషయమని మనవిచేస్తున్నాను. ఇప్పుడున్న మంత్రులుగాని, జనతా పార్టీలో ఉన్న నాయకులుగాని, కమ్యూనిస్టుపార్టీలో ఉన్నవారుగాని ఒకపుడు ఐక్యతగా దేశ స్వాతంత్ర్యంకోసం అనేక కష్టాలు పడి స్వతంత్రం సంపాదించు కొన్న తరువాత కొన్ని విబేదాలవలన ఈ నాడు పార్టి సిద్ధాంతాలు వేరు అయ్యాయి. వెంగళరావుగారి ప్రభుత్వంలో యిలా చేశారు, యింకొకరి ప్రభుత్వంలో యిలా చేశారు అని చెపుతున్నారు. అప్పుడు పరిపాలన చేసినటువంటి మనమందరము ఆ కాంగ్రెసు సిద్ధాంతాలను అనుసరించిన మాట ఈ నెల రోజులలో మరచిపోవడం చాల విచారకరమని మనవిచేస్తున్నాను. గవర్నరుగారు ఎన్నికలముందు జనతా ప్రభుత్వం కేంద్రంలో వచ్చిన తరువాత వారు యిక్కడకు గవర్నరుగా వచ్చారు. ఏ పార్టీకి చెందిన వ్యక్తి కాదు. ముఖ్యమంత్రి వెంగళరావుగారు చేసిన పనులను ప్రశంశిస్తూ వెంగళరావుగారి న్యాయకత్వాన ఆంధ్రప్రదేశ్ కు భవిష్యత్తు చాలా బాగా వున్నదని అన్ని పేపర్లలో స్టేట్ మెంట్ వచ్చినది. ఈ రోజు ఇందిరా కాంగ్రెసు మంత్రివర్గంలో ఉండి ప్రభుత్వ పదవులు సంపాదించినా సంపాదించకపోయినా శాసనసభ్యులుగా ఉండి పాత ప్రభుత్వాన్ని విమర్శచేయడం మంచిదికాదని తోటి సోదరులకు మనవి చేయుచున్నాను.

ప్రణాళికేతర బడ్జెట్ లో 300 శాతము హెచ్చు చేసుకొన్నాము. 1974 లో వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత ఇప్పటి పైనాన్స్ మినిస్టర్ గారు విద్యుచ్ఛక్తి శాఖ మంత్రిగా ఉన్నారు. 650 మెగావాట్స్ ఉన్న విద్యుచ్ఛక్తిని 1600 మెగావాట్స్ కు 5 వ పంచవర్ష ప్రణాళికలో పెంచుకో గలిగాము. ఇకమీదట ఎన్నో విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు చేపట్టి. చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత, సీనియర్ కాబినెట్ మంత్రులు అంతా

సహకరించి తప్పకుండా రాష్ట్రాభివృద్ధిని చేస్తారనే దృఢ విశ్వాసం మాకు ఉన్నది. నాయకత్వం ఎవరు వహించినా ప్రజలు ఇందిరాగాంధి హస్తాన్ని అభయ హస్తంగా గుర్తించి అనేకమంది పేద ప్రజానీకం వోట్లు యిచ్చి ఇందిరా గాంధి నాయకత్వం కావాలని యిక్కడ రాజ్య స్థాపన చేశారు.

Mr. Speaker :—The hon. Member can resume his speech on Monday

## ANNOUNCEMENT

re: Nomination of the Members on Amenities Committee.

Mr. Speaker :—I make an announcement to the House అసెంబ్లీ రూల్సులోని 265 వ రూల్ ప్రకారం ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ నుంచి ఈ క్రిందివారిని ఎమినిటీస్ కమిటీకి నామినేట్ చేస్తున్నాను:

శ్రీ ఎన్. భాస్కరరావు :—చైర్మన్.
శ్రీ జి. మోహన్ రెడ్డి :—సభ్యుడు
శ్రీ కె. బలరామకృష్ణమూర్తి ....
శ్రీ మొగిల్ సైపుల్లా బేగ్ ....
శ్రీ జి. తిమ్మారెడ్డి...
శ్రీ పి. రాజం......
శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు...
శ్రీ పి. గోవర్ధనరెడ్డి....

## PRESENTATION OF THE BUDGET FOR 1978-79 VOTE ON ACCOUNT.

1-00 p.m.

ఆర్థికమంత్రి (శ్రీ జి. రాజారాం):-బడ్జెటు ప్రసంగాన్ని ప్రారంభించే ముందు నేను శాసన సభ్యులందరికి హృదయ పూర్వకంగా స్వాగతం చెప్తున్నాను. గౌరవ సభ్యులలో చాలా మంది శాసన సభకు మొదటి సారిగా కొత్తగా ఎన్నికైనవారు. పాత వారిలో కూడా చాలా మంది కొత్త స్థానాల్లో కూర్చుని ఉన్నారు. కొత్తగా ఎన్నికై వచ్చిన వారు యువకులు, ఉత్సాహవంతులూ, ఒక నూతన దృక్పథం కలిగిన వారు.

శ్రీ ఎమ్. ఓంకార్ :—మాకు సర్క్యులేట్ చేసిన దానినుంచే చదువుతున్నారా మంత్రిగారు, లేక వేరే ఉపన్యాసం చేస్తున్నారా? On a point of order, Sir, is it part of his budget speech?

Sri S. Jaipal Reddy :—It is not part of the address.

Mr. Speaker :—You know, Mr. Jaipal Reddy, in a budget speech, the Minister can make some amendments; you take his speech as he delivers.

శ్రీ జి. రాజారాం :—బడ్జెటు ప్రసంగాన్ని ప్రారంభించే ముందు నేను శాసన సభ్యులందరికి హృదయ పూర్వకమైన స్వాగతం చెబుతున్నాను అని మనవి చేశాను. అదే విధంగా ఎంతో అనుభవమూ, విజ్ఞానమూ కలిగి ప్రజాస్వామ్య సంప్రదాయాలూ, ఆచారాల పట్ల గౌరవం కల పాత మిత్రులు కూడా తగినంత సంఖ్యలో ఉన్నారు. ప్రజా స్వామ్యం పరిఢవిల్లడానికి, ప్రత్యేకంగా యీ సభా కార్యక్రమాల నిర్వహణకు, అనుభవమూ, విజ్ఞానమూ, ప్రజా స్వామ్యంపట్ల విశ్వాసమూ చాలా అవసరం. అటు యౌవనోత్సాహములు, యిటు వయస్సు

ద్వారా వచ్చిన అనుభవము యీ రెండింటి సమ్మేళనంతో, ఇప్పటి శాసన సభ నూతన దృక్పథంతో అలరారుతున్నది.

1978-79 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ తాత్కాలిక బడ్జెటును సభవారికి సమర్పిస్తున్నాను.

ప్రభుత్వస్థానాల్లో వున్న మేము కొంతవరకు తృప్తి, గర్వముతోనూ వినయ విధేయతలతోనూ, కర్తవ్య నిర్వహణకు పూనుకున్నాము. అశేషప్రజానీకం మా పట్ల యింత గాఢ విశ్వాసాన్ని ప్రకటించారుగదా అనే తృప్తితో కూడిన ఉత్సాహము, దీనివల్ల మాభుజస్కంధాల మీద పడిన బరువూ, బాధ్యతా, పరిష్కరించవలసిన సమస్యల బాహుళ్యమూ—వీటిని చూడడంవల్ల కలిగిన వినయ విధేయతలు—ఈ రెండింటి సమ్మిశ్రమంగా మేము పని చేయడానికి ఉపక్రమించాము. ఇంతవరకు ఏ విధమైన మంచీ జరుగనేలేదని వాదించే అభిప్రాయంతో మేము రాలేదు. గడిచిన కొన్ని దశాబ్దాల కాలంలో దేశం మొత్తం మీద ముఖ్యంగా మన రాష్ట్రంలో కొంత అభివృద్ధి జరిగిందని నిర్వివాదమైన విషయం. అభివృద్ధి ఏ విధంగా జరిగిందీ, ఎంతవరకు జరిగిందీ అనే విషయాల్లో అభిప్రాయ భేదాలు వుండవచ్చు; కొన్ని మార్పులు తీసుకురావాలనే ఆకాంక్ష కూడా వుండవచ్చు. కాని అభివృద్ధి కృషి ప్రారంభమైందని మాత్రం అంగీకరించక తప్పదు. లోగడనే అటువంటి పునాదులు వేసివుండనట్లయితే, యీ నాడు అభివృద్ధిరంగంలో మనకు కనిపిస్తున్న అవకాశాలు వుండేవే కావు. ప్రజలు నిస్పృహవల్లా, అసంతృప్తి వల్లా, ఎన్నికలలో మా పట్ల మొగ్గు చూపారని అనుకోవడంలేదు. ఇంకా ఎక్కువగా అభివృద్ధి కృషి జరగాలనే నూతనోత్సాహంతోనే మమ్మల్ని అభిమానించారు. జరిగినదానికి ప్రతిఘటన రూపంలో కాక జరుగవలసిన దానిని గురించిన ఆశా, ఆకాంక్షలతోనే ప్రజలు ఓట్లువేసి గెలిపించారు. ఇందువల్లనే మా కర్తవ్య నిర్వహణ కష్టసాధ్యమైంది; ఎందుకంటే, ప్రజలలో చెలరేగిన ఆశలూ, ఆకాంక్షలకు తగినవిధంగా కృషి చేయవలసిన భారం మా మీద పడింది. ప్రజల కోర్కెలను కొంతవరకైనా తీర్చడానికి కృషి చేయవలసిన పాత్ర బాధ్యత ఏర్పడింది.

బడ్జెటు తయారు చేయడంలోనూ, సభకు సమర్పించడంలోనూ అనుసరించబడే విధానాలనుబట్టి ప్రస్తుతానికి నేను లోగడవున్న ప్రభుత్వం తయారు చేసిన బడ్జెటునే ప్రవేశపెట్టవలసి వచ్చింది. మేము చేయదలచిన మార్పులు యిందులో చేయడానికి వ్యవధి లేకపోయింది. అందువల్ల తాత్కాలికంగా ఆరునెలలకు గాను "ఓట్ ఆన్ ఎకౌంట్" అంటే తాత్కాలిక బడ్జెటు ప్రవేశపెడుతున్నాను. ఇలా చేసినందువల్ల మా దృక్పథానికీ, లక్ష్యాలకూ ఆశయాలకూ అనుగుణంగా వివిధ పథకాలనూ, కార్యక్రమాలనూ పునఃపరిశీలించడానికీ, ప్రణాళికను ఆ విధంగా పునర్నిర్మించుకోడానికి తగిన వ్యవధి దొరుకుతుంది. ఈ పద్ధతిలో వుండే లోటుపాట్లేమిటో కూడా నాకు తెలుసు. లోగడ ప్రారంభించి పనిమిగిలివున్న అనేక కార్యక్రమాలను అంతటిలో విరమించడానికి వీల్లేదు. జాతీయ స్థాయిలో వుండే కార్యక్రమ ప్రాధాన్యతలను కూడా పరిగణించాలి. పైగా వీటన్నిటికీ వనరుల సమీకరణతో ఉండే పరిమితులూ, యిబ్బందులు

ఉండనే వుంటాయి, కేంద్రానికి, రాష్ట్రానికి యిమిడివుండే సంబంధాల ద్వారా ఏర్పడే పరిమితులు కొన్ని; జాతీయ ప్రణాళిక కృషి స్థాయిలో ఏర్పడే పరిమితులు కొన్ని వుంటాయి. మిగిలినవాటిలో చాల భాగం రాష్ట్రాలకు న్యాయసమ్మతంగా హక్కుల ఆచరణ పరిధిలోకి కేంద్ర ప్రభుత్వ శాఖలు జోక్యం చేసుకుని ప్రవేశించడంవల్ల ఏర్పడినవే యిటువంటివాటిని ప్రస్తుతం దేశంలో ఏర్పడిన నూతన రాజకీయ పరిణామాల దృష్ట్యా పునఃపరిశీలించడం జరుగుతుందనే మేము అనుకుంటున్నాం. ఇటువంటి పరిస్థితులన్నీ వున్నప్పటికీ, కార్యక్రమాల ప్రాధాన్యతలు నిర్ణయించడంలో కొత్త పద్ధతులు అనుసరించడానికి అవకాశం వుంది. ఈ నూతనత్వాన్ని ప్రవేశపెట్టగలుగుతామనే ఆశిస్తున్నాం.

మన ప్రణాళికా పథకాల్లో ఎల్లప్పుడూ అధికభాగం సేద్యపునీటి పారుదల, విద్యుచ్ఛక్తి రంగాల్లో ఖర్చు పెట్టుకున్నాం. రాష్ట్ర ఆర్థిక పటిష్ఠతను సుదృఢపరచుకొనే దృష్టితోనూ, సంవృద్ధిగా బొగ్గు, జలసంపద వున్న మనరాష్ట్రంలో వనరుల సమీకరణ దృష్టితోనూ చూస్తే, యీ రెండు రంగాలలో ఎక్కువ ఖర్చు జరగడం ఒక విధంగా తప్పనిసరి. అయితే ఈ రంగాలకు ఇంత భారీగా కేటాయింపు జరగడం వల్ల, సాంఘిక వ్యవస్థ పునాదుల నిర్మాణానికీ, సాంఘిక సంక్షేమ పథకాలనూ జరుగవలసిన ప్రయోజనం దెబ్బతిన్నది. ఇప్పుడు ప్రజల్లోని ఆశలూ, ఆకాంక్షలూ వెల్లువికాయి. అందువల్ల యీ సాంఘిక రంగాలలో, లోగడ కంటే ఎక్కువగా కృషి జరుగవలసి వుంది. సంఘంలోని బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి ఉద్దేశించిన ఎటువంటి కార్యక్రమాలైనా వారి ఆర్థిక అభివృద్ధికి సంబంధించినవై వుండాలి. ఈ దృష్ట్యా చూసినట్లయితే భూసంస్కరణల కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యం యివ్వవలసి వుంటుంది. భూసంస్కరణల కార్యక్రమాన్ని మేము మనస్ఫూర్తిగా అమలు పరచాలని దీక్ష వహించి వున్నాం. ఒక నిర్ణీత కాలవ్యవధి గల కార్యక్రమంగా దీనిని అమలు పరుస్తాం. మిగులు భూమిని త్వరిత గతిలో లేనివారికి పంచడం జరుగుతుంది. భూమిని వారికి స్వాధీనం చేయడం జరుగుతుంది. అయితే అంతటితో ఆ పని పూర్తికాదు. కొత్తగా భూములు పొందిన పేదవారు వాటిని బాగుచేసుకుని పండించుకోడానికి తగిన సదుపాయాలు కల్పించే ఒక సమగ్ర కార్యక్రమాన్ని కూడా మనము తయారు చేసుకోవాలి. ఈ కార్యక్రమాన్ని, సన్నకారు రైతులు, వ్యవసాయం లాభసాటి కాని రైతులూ, వ్యవసాయ కార్మికులకు సంబంధించిన పథకాలతో కలిపి అమలు పరచుకోవాలి. మిగులు భూముల పంపిణీ జరిగిన తర్వాత కూడా యింకా భూమిలేని వారూ, సన్నకారు రైతులూ, వ్యవసాయం గిట్టుబాటు కాని మరి చిన్న రైతులూ వుంటారు. వారి సంక్షేమం కోసం పశుగణాభివృద్ధి మొదలైన కార్యక్రమాలను చేపట్టి అమలుపరచవలసి వుంటుంది. గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగ నివారణ కార్యక్రమం కూడా యిటువంటి పరిస్థితుల్లో అత్యవసరం అవుతుంది.

ఇప్పుడు నేను సూచించినవి బలహీనవర్గాల ప్రజల ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచడానికి తోడ్పడే కార్యక్రమాలు. కాని యింకా కొన్ని ముఖ్యమైన సాంఘిక

సమస్యలు వున్నాయి. గృహవసతి, మంచినీటి సరఫరా మొదలైనవి. ఇవి సామాన్య ప్రజల కనీస అవసరాల కార్యక్రమం క్రిందికి వస్తాయి. వీటికి కూడా తగినంత ప్రాధాన్యం యిచ్చి కృషి చేయవలసిన అవసరం వుంది. ఇండ్ల స్థలాల పంపిణీ కార్యక్రమాన్ని యింకా ఉధృతంగా జరపాలి. అంతేకాకుండా వీలైన చోట్ల గృహ నిర్మాణ కార్యక్రమాలను కూడా చేపట్టడం అవసరం.

యిప్పుడు మనం రాష్ట్రంలో జరిగే అభివృద్ధి వివిధ రంగాలకూ విస్తరించవలసిన దశకు చేరుకున్నాం. భారీ, మధ్యతరహా, లఘు పరిశ్రమల రంగాలన్నింటిలోనూ, మన రాష్ట్రంలో నెలకొల్పడానికి కొత్త పరిశ్రమలను ఆకర్షించడానికి ప్రస్తుతం జరుగుతున్న కృషి నిరాటంకంగా కొనసాగవలసిందే. ఈ కృషి యింకా ఎక్కువగా జరగాలికూడా. రాజధానికి కాక, రాష్ట్రంలో యితర అన్ని ప్రాంతాలకూ యీ పరిశ్రమలు వ్యాపించే విధంగా కృషి చేయడం మన లక్ష్యంగా వుండాలి. రాష్ట్రంలోని పరిశ్రమలలో స్థానిక అభ్యర్థులకు ఉద్యోగాలలో ప్రాధాన్యత యిచ్చే పద్ధతిలోనే కాకుండా, స్వయం ఉపాధికల్పన పథకాలను అమలు పరుచుకుంటూ కూడా మనం పట్టణ ప్రాంతాల నిరుద్యోగ సమస్యను పరిష్కరించుకోవాలి. అటువంటి అనేక పథకాలకు ప్రభుత్వ స్థాయిలో పెట్టుబడులు పెట్టే పని అంతగా వుండదు. వీటికి ద్రవ్య సహాయ సంస్థల ద్వారా కృషి జరగడం అవసరం. అందువల్ల ద్రవ్య సహాయ సంస్థలతో సమన్వయం సాధించుకునే కృషిని యింకా అభివృద్ధిపరచుకోవాలి. చేనేత పరిశ్రమ రంగం లక్షలాది పనివారికి పని పాటలు కల్పించే ప్రధానమైన కార్య క్షేత్రం. ఈ రంగానికి అవసరమైన సహాయం, ముఖ్యంగా సరుకు అమ్ముడు పోవడానికి మార్కెటింగ్ విషయాలలో సహాయం అందజేయాలి.

ఇంతవరకు జరుగవలసినంతగా కృషి జరగని మూడు ముఖ్య సాంఘిక రంగాలు—యువజన, స్త్రీ, శిశు సంక్షేమ రంగాలు. విద్యా సౌకర్యాలు, వైద్య సదుపాయాలు మొదలగు సాధారణ అభివృద్ధి కార్యక్రమాల వల్ల యీ వర్గాల వారికి కూడా ప్రజల్లోని యితర వర్గాలకులాగా ప్రయోజనం జరుగుతున్నమాట వాస్తవమే. అయినా ప్రత్యేకంగా యువజనులు, మహిళలు, శిశువులు ప్రయోజనం పొందే విధంగా వేరే కార్యక్రమాలు ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. అందువల్ల యువజన, స్త్రీ, శిశు సంక్షేమ కార్యక్రమాల మీద జరిగే ఖర్చు ఎక్కువ చేయాలని సంకల్పించాం.

నేను సూచించిన యీ మార్గాలలో కార్యక్రమాల ప్రాధాన్యతలను సాధ్యమైనంతవరకు పునర్నిర్ణయించే కృషి జరుగుతుంది. ఈ కార్యక్రమాల పట్ల లోగడ శ్రద్ధ వహించలేదని కానీ, ప్రణాళికలో యింతకు ముందే వీటికోసం కొంత కేటాయింపు జరుగలేదని—కానీ నేను అనడం లేదు. నిజానికి ప్రణాళికలో ఏ మాత్రం కేటాయింపు లేకుండా వదలివేయబడిన కార్యక్రమం అంటూ ఏదీ వుండదు. అయితే ఏ కార్యక్రమానికి ఎంత ప్రాధాన్యం యివ్వాలి అనే విషయంలోనే మేము ఒక నూతన దృక్పథం అనుసరించదలిచాం. పూర్తి బడ్జెట్‌ను ప్రవేశపెట్టే లోగా యీ నూతన దృక్పథానికి సంపూర్ణ స్వరూపం యివ్వగలమని ఆశిస్తున్నాం.

ఇక మీదట మామూలుగా బడ్జెటులో ఆచారంగా చెప్పవలసిన కొన్ని అంశాలు మనవి చేస్తాను. అంటే బడ్జెటులో వివిధ రంగాలలో జరిగిన కేటాయింపులు, చేర్చిన ముఖ్య కార్యక్రమాలు మొదలగు వాటిని గురించి క్లుప్తంగా వివరిస్తాను.

### ఆర్థిక పరిస్థితులు

1976-77 సంవత్సరంలో లభించిన కొన్ని మంచి, కొన్ని చెడు ప్రయోజనాలతో 1977-78, అంటే వర్తమాన సంవత్సరం ప్రారంభమైంది. 1976-77 సంవత్సరంలో పారిశ్రామిక ఉత్పత్తి రంగంలో ప్రోత్సాహకరంగా 10.6 శాతం అభివృద్ధి కనిపించింది. కాని వ్యవసాయ తరుణం ప్రారంభంలో ఏర్పడిన అనావృష్టి పరిస్థితుల ఫలితంగాను, 1976 లో రాష్ట్రానికి తగిన మూడు తుఫాను దెబ్బల మూలంగాను, ధవళేశ్వరం ఆనకట్ట గండిపడిన కారణంగా, పొలాలలో పండిన పంటలు, ముఖ్యంగా వరిపైరు దెబ్బతిన్నందువల్లనూ, ఆయేడు వ్యవసాయోత్పత్తి బాగా తగ్గిపోయింది. ఫలితంగా 1976-77 సంవత్సరంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 74.79 లక్షల టన్నుల స్థాయికి పడిపోయింది. అంతకుముందటేడు అంటే 1975-76 లో ఆహార ధాన్యాల మొత్తం ఉత్పత్తి 91.28 లక్షల టన్నులదాకా వుండేది. 1977-78 వ సంవత్సరంలో కూడా, అంటే యీయేడు వ్యవసాయ తరుణం ప్రారంభంలోకూడా, తెలంగాణా చాలా ప్రాంతాల్లోను, సర్కారుజిల్లాల మెట్ట తాలూకాల్లోను వర్షపాతం మందగొడిగానే వుంది. తరువాతనైనా, 1977 సెప్టెంబరులో సరిగా వర్షాలు పడలేదు. నవంబరులో సర్కారు జిల్లాలకు ఘోరమైన తుఫాను ప్రమాదం, ఉప్పెన ఉపద్రవం సంభవించాయి. వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ఎంతో పశునష్టం జరిగింది. పంటలు పాడై పోయాయి. భారీగా ఆస్తి నష్టంకూడా సంభవించింది. అయితే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలలో జరిగిన ఉత్పత్తికి సంబంధించిన ఇటీవలి అంచనాల ప్రకారం చూస్తే మొత్తంమీద ఉత్పత్తి పరిస్థితి 1976-77 కంటే కొంచెం మెరుగ్గానే వుంటే సూచనలు కనిపిస్తున్నాయి ఈయేడు ఆహార ధాన్యాల ఉత్పత్తి. 1976-77 నాటి స్థాయిని మించే వుంటుందనీ, అంతకు ముందు సంవత్సరం అంటే 1975-76 స్థాయి కంటే కొంచెం తక్కువగా వుండవచ్చుననీ అంచనా ఈ సంవత్సరం ఈ మాత్రంగా అధికస్థాయి ఉత్పత్తి సాధించడానికి కొంతవరకు రబీతరుణంలో అమలు జరిగిన అధికోత్పత్తి కార్యక్రమాలే కారణం. ధరవరల్లో కలిగే హెచ్చు తగ్గుల్తో నిమిత్తం లేకుండా, స్థిరమైన ధరల ప్రకారం లెక్క గట్టిన అంచనాలవల్ల తెలిన రాష్ట్ర ఆదాయం రూపంలోనే ఉత్పత్తుల్లోనూ, యీ కార్యక్రమాల్లోనూ నిజమైన అభివృద్ధినిగుర్తించ వచ్చుననే విషయం గౌరవ సభ్యులకు తెలిసిందే. 1960-61లో వున్న ధరల ప్రకారం మనరాష్ట్ర ఆదాయం 1974-75 లో రూ. 1566 కోట్లు. 1975-76 లో యిది రూ. 1601 కోట్లకు పెరిగింది. అంటే 2.3 శాతం పెరిగిందన్నమాట. 1976-77 లో, అంటే గడచిన సంవత్సరం రాష్ట్ర ఆదాయం రూ. 1499 కోట్లకు పడిపోయింది తగ్గుదల 6.4 శాతం. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోయినప్పటికీ ఈయేడు రాష్ట్ర ఆదాయం గత సంవత్సరం కంటే ఎక్కువగా వుంటుందని అంచనా వేసుకోవచ్చు.

ధర వరల పరిస్థితిని జాగ్రత్తగా ఒక కంట కనిపెడుతూ వుండ వలసిన అవసరం యింకావుంది. 1973—74 సంవత్సరంలో దేశాన్ని ఆవరించిన ద్రవ్యోల్బణం, అధిక ధరల పరిస్థితి 1975 రెండవ భాగంలో వెనుకంజ వేసింది. 1976 ప్రారంభకాలం వరకు ధరల తగ్గుదల కొనసాగుతూ వచ్చింది. కాని 1977-78 లో అంటే యీ యేడు మళ్ళీ ధరలు పెరగడం ప్రారంభించాయి. 1977 డిసెంబరులో వ్యవసాయ వస్తువుల టోకు ధరల సూచీ సంఖ్య అంతకు ముందు సంవత్సరం కంటే 3.7 శాతం మాత్రమే పెరిగింది అయినా అప్పటికీ అది 1975 నాటి సగటు ధరకంటే తక్కువగానే వుంది.

మన రాష్ట్రంలో ధరల పరిస్థితి మొత్తం దేశంమీద వుండే ధరల ధోరణి మీదనే ఆధారపడి వుంటుందనీ, ధరల హెచ్చుతగ్గులను ప్రభావితం చేసే సాధనాల్లో ముఖ్యమైనవన్నీ కేంద్ర ప్రభుత్వం చేతిలోనే వుంటాయనే విషయం తమందరికీ తెలిసిందే అయినా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించ వలసిన కర్తవ్యంగా, ధరలను అంపులో పెట్టడానికి ప్రజావసర వస్తువుల పంపిణీ విధానాన్ని కట్టుదిట్టంగా అమలు పరచడానికి సాధ్యమైనంత ఎక్కువగా కృషి చేస్తాం.

### తుఫాను బాధితుల సహాయ కార్యక్రమం

1977 నవంబరులో సంభవించిన తుఫాను, ఉప్పెనలవల్ల మన రాష్ట్రంలో గొప్ప నష్టం సంభవించిందనే విషయం గౌరవ సభ్యులకు తెలిసిందే. కనీ వినీ ఎరుగని విధంగా ప్రాణనష్టం, పంటనష్టం, ఆస్తి నష్టం జరిగాయి. బందరు, దివి, రేపల్లె తాలూకాల్లో 18 అడుగుల ఎత్తున లేచిన సముద్రపు ఉప్పెన సుమారు 410 చదరపు కిలో మీటర్ల ప్రాంతంలో గ్రామాలకు గ్రామాలను తుడిచిపెట్టి వేసింది. 10178 మంది చనిపోయారు. ప్రభుత్వం తుఫాను దెబ్బతగిలిన ప్రాంతాలకు హుటాహుటిని సీనియర్ అధికారులను పంపి తక్షణ సహాయ కార్యక్రమాలను పరిశీలించే ఏర్పాటు చేసింది. అవసరమైన తక్షణ చర్యలు తీసుకుంది. జిల్లా కలెక్టర్లు ట్రెజరీ రూలు 27 క్రింద తమకున్న అధికారాలను పురస్కరించుకొని తుఫాను బాధితులకు తక్షణ సహాయం అందించారు. ఈ తక్షణ సహాయ కార్యక్రమాల కోసం జిల్లా కలెక్టర్లు మొత్తం రూ. 17.35 కోట్లు ఖర్చు చేశారు. ధ్వంసమైపోయిన ఇండ్లకు నష్ట పరిహారం క్రిందా అయిదు సంవత్సరాల వయసుకు మించిన మృతుల కుటుంబాలకు మరణించిన ప్రతి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల వంతున యిచ్చిన ఎక్స్‌గ్రేషియా చెల్లింపుల క్రింద చేసిన ఖర్చు కూడా యీ మొత్తంలో కలిసివుంది. తుఫానుకు బాగా నష్టపడి, సర్వం కోల్పోయిన ప్రాంతాలలో. అంటే కృష్ణా జిల్లాలోని దివి, బందరు, గుడివాడ, కైకలూరు, విజయవాడ, నూజివీడు, తిరువూరు తాలూకాల్లోనూ, గుంటూరు జిల్లాలోని. రేపల్లె, బాపట్ల, తెనాలి, పొన్నూరు, గుంటూరు, మంగళగిరి, సత్తెనపల్లి, నరసరావుపేట తాలూకాల్లోనూ, ప్రకాశం జిల్లాలోని చీరాల తాలూకా, అద్దంకి తాలూకాలో కొన్ని ప్రాంతాల్లోనూ ప్రభుత్వం నీటి తీరువాతోసహా భూమి శిస్తు పూర్తిగా రద్దు చేసింది. ఇతర ప్రాంతాల్లో జరిగిన నష్టం వివరాలను సమగ్రంగా పరిశీలించి అంచనా వేసి ఆయా ప్రాంతాల్లో కూడా ఉదారంగా శిస్తు

రెమిషన్ ప్రకటించటానికి తగిన ప్రతిపాదనలు పంపవలసిందని ప్రభుత్వం జిల్లా కలెక్టర్లను కోరింది. తుఫాను బాధిత ప్రాంతాల్లో రైతులనుండి రావలసిన ఋణాలు, యితర బాకీల వసూళ్ళనూ ప్రభుత్వం వాయిదా వేసింది. ఉప్పెన సంభవించిన ప్రాంతాలలోని విద్యార్థులకు స్పెషల్ ఫీజులు, పరీక్ష ఫీజుల, చెల్లింపు నుండి మినహా యించడం జరిగింది. ఉచితంగా పాఠ్య గ్రంథాల పంపిణీ ఏర్పాటు జరిగింది. కేంద్ర ప్రభుత్వం తమ అధికార బృందాన్ని పంపి జరిగిన నష్టాన్ని అంచనా వేసుకుని ప్రణాళిక సహాయంలో భాగంగా రూ. 56.52 కోట్ల మొత్తాన్ని అడ్వాన్సుగా మంజూరు చేసింది. దీనికి తోడు తుఫానే బాధిత ప్రాంతాల్లో ప్రజలకు అందించే నిమిత్తం 45 వేల టన్నుల బియ్యం, 45 వేల టన్నుల గోధుమలను కూడా కేంద్ర ప్రభుత్వం పంపించింది. చిన్న రైతుల అభివృద్ధి సంస్థ కార్యక్రమం క్రింద జరిగే విధంగా. తుఫాను ప్రాంతాలలో పశుగణాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి రూ. 2 కోట్లు కేటాయింపు చేయడం జరిగింది. ఈ ప్రాంతాల్లో పునరావాస కార్యక్రమం పెద్ద యెత్తున నిర్వహించబడుతూ వుంది. సేద్యపు నీటి పారుదల వనరులకు పడిన గండ్లు తాత్కాలికంగా పూడ్చివేశారు. పెద్ద తరహా సేద్యపు నీటి పారుదల వనరులకు రబీ తరణంలో నీటి విడుదలకు వీలుగా అవసరమైనంత వరకు మరమత్తులన్నీ పూర్తి అయ్యాయి. విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో 29,446 సర్వీసులకు గాను 29,312 సర్వీసులను పునరుద్ధరించారు. తుఫాను దెబ్బ తగిలిన 3501 గ్రామాల్లో అన్నింటికి మళ్లీ విద్యుచ్ఛక్తి సరఫరా జరిగింది. ధ్వంసమై పోయిన "హైటెన్షన్" "లో టెన్షన్" విద్యుద్వాహిక తంతీ మార్గాలను తిరిగి నిర్మించారు డబ్బు కూడా మంజూరు అయిన మరికొన్ని ఇతర కార్యక్రమాలను కూడా పూర్తి చేయడానికి సత్వర చర్యలు తీసుకొంటున్నారు. ఈ పునరావాస కార్యక్రమం నిర్విఘ్నంగా త్వరిత గతిలో జరగడానికి మంజూరైన నిధులు పూర్తిగా ఖర్చు చేయడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటున్నది. ఈ పునరావాస కార్యక్రమం నిర్విఘ్నంగా త్వరితగతిలో జరగడానికి మంజూరైన నిధులు పూర్తిగా ఖర్చు చేయడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటున్నది.

ప్రణాళిక పెట్టుబడులు :

వర్తమాన సంవత్సరానికి మన వార్షిక ప్రణాళిక మొత్తాన్ని రూ. 365.75 కోట్లనుండి రూ. 380.38 కోట్లకు పెంచిన సంగతి గౌరవసభ్యులకు తెలిసిందే. ఈ సంవత్సరంలో ప్రణాళిక పెట్టుబడి ఖర్చు మొత్తం రూ. 384.12 కోట్లవరకు జరుగుతుందని అంచనా. వచ్చే ఏడు అంటే 1978-79 సంవత్సరంలో ప్రణాళిక పెట్టుబడి రూ. 449 కోట్ల వరకు, అంటే 17 శాతం అధికంగా పెంచాలని సంకల్పించారు.

వివిధ రంగాలకు కేటాయింపులు :

వ్యవసాయం: 1977-78 సంవత్సరంలో వ్యవసాయమూ, దానికి సంబంధించి ఇతర అంశాల మీద చేసిన బడ్జెటు కేటాయింపు రూ. 26.50 కోట్లనుండి రూ. 27.98 కోట్లకు పెంచారు. 1978-79 సంవత్సరానికి చేసిన కేటాయితవు రూ. 38.36 కోట్లు. దీనివల్ల వ్యవసాయ రంగానికి యిచ్చే ప్రాధాన్యత కొనసాగుతూ వున్నదనే విషయం స్పష్టమవుతున్నది.

1977-78 సంవత్సరంలో వ్యవసాయ ఉత్పత్తులు పెంచడానికి అనేక చర్యలు తీసుకున్నారు. వ్యవసాయ శాఖ వారు 1977-78 సంవత్సరానికి ఖరీఫ్, రబీ పంటల కాలంలో అనుసరించవలసిన ఉత్పత్తి వ్యూహాలను ఆయా పంట కాలాలకు బాగా ముందే ఆలోచించి తయారుచేశారు. జిల్లాలలో వివిధ ప్రాంతాలనూ, అక్కడి పరిస్థితులనూ అనుసరించి అన్ని జిల్లాలకూ కార్య నిర్వహణ ప్రణాళికలను తయారు చేశారు. పరిస్థితులు ఏ కారణం చేతనైనా ప్రతికూలించినప్పుడు అమలు పరచవలసిన అత్యవసర ప్రణాళికలను కూడా ఆయా జిల్లాలకు తయారుచేసి పెట్టుకున్నారు;

ఖరీఫ్, రబీ పంటకాలాల్లా రైతులకు స్వల్పకాలిక ఋణాలు ఉదారంగా మంజూరు చేశారు. ఖరీఫ్ తరుణంలో రూ 9.32 కోట్లు, రబీ తరుణంలో రూ. 15.26 కోట్లు యీ విధంగా ఋణాలు మంజూరు చేయడం జరిగింది. వీటిలో రూ. 12.78 కోట్ల మొత్తం తుఫాను దెబ్బతిన్న జిల్లాలలోని రైతాంగానికి అందించబడింది.

## సహకారం

సహకార రంగంలో కార్యక్రమాలకు వర్తమాన సంవత్సరంలో లాగే వచ్చే సంవత్సరం కూడా రూ. 6.50 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుంది.

ఈ సందర్భంలో ఒక విషయం మనవి చేయవలసి వుంది. సహకారోద్యమ రంగానికి సంబంధించిన జాతీయ విధానాన్ని అనుసరించి, 1977 నవంబరు, డిసెంబరు నెలలలో జరిగిన రాష్ట్ర సహకార సంఘ రిజిస్ట్రార్లు, సహకార శాఖా మంత్రుల సమావేశంలో నిర్ణయించిన ప్రకారం, వచ్చే మూడేండ్ల కాలంలో సహకార రంగం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు జరిగే పరపతి సౌకర్యాలను రెట్టింపు చేయడానికి కార్యక్రమము నిర్ణయించబడింది. దీని క్రింద 1978-79 సంవత్సరంలో రూ. 130 కోట్ల మొత్తం విడుదల అవుతుంది.

## చిన్నతరహా సేద్యపు నీటి పారుదల

1977-78 సంవత్సరానికి బడ్జెటు అంచనాలలో చిన్నతరహా సేద్యపు నీటి పారుదల సౌకర్యాల కోసం చేసిన కేటాయింపు రూ. 863 లక్షలు. దీనిని సవరించిన అంచనాలలో రూ. 898 లక్షలకు పెంచారు. యిప్పుడు 1978-79 సంవత్సరానికి జరిగిన కేటాయింపు రూ. 963 లక్షలు. చెరువులు, కుంటలు మొదలగు భూమి ఉపరితల నీటి పథకాల కోసం రూ. 703 లక్షలు కేటాయించారు. యిందులో రూ. 688 లక్షలు మైనర్ యిరిగేషన్ చీఫ్ యింజనీరుకూ, రూ. 15 లక్షలు పంచాయితీరాజ్ చీఫ్ యింజనీరుకు కేటాయించారు.

సేద్యపు నీటి పారుదల వనరుల అభివృద్ధి కార్పొరేషన్ వారు నిర్వహిస్తున్న లిఫ్ట్ యిరిగేషన్ పథకాలు చాలా ప్రయోజనకరంగా కొనసాగుతున్నాయి. వ్యవసాయ రీఫైనాన్స్ అభివృద్ధి కార్పొరేషన్ నుండి కూడా వీటికి అదనంగా సంస్థాగత సహాయం అందుతున్నది. అయితే తగినంతగా

సంస్థాగత సహాయాన్ని సేకరించడానికి గాను యీ కార్పొరేషన్ తన వనరులతో సమానస్థాయి పెట్టుబడి చూపించలేక యిబ్బంది పడుతున్నందువల్ల, దీనిని నివారించడానికి యీ కార్పొరేషన్‌కు రూ. 2 కోట్ల మొత్తం కేటాయించడం జరిగింది.

## సేద్యపు నీటి పారుదల

1977–78 సంవత్సరానికి సేద్యపు నీటి పారుదల రంగానికి మొదట్లో జరిగిన కేటాయింపు రూ. 107.17 కోట్లు. తరువాత దీనిని రూ. 118.77 కోట్లకు పెంచారు. వచ్చే ఏడు దీనిమీద చేసిన కేటాయింపు రూ. 130 కోట్లు.

**నాగార్జున సాగర్ ప్రాజెక్టు :**

1977–78 సంవత్సరపు వార్షిక ప్రణాళికలో యీ ప్రాజెక్టు క్రింద ఖర్చు కోసం మొదట్లో రూ. 37.50 కోట్లు కేటాయించడం జరిగింది. దీనిని తరువాత రూ. 36.70 కోట్లకు తగ్గించి, రూ. 80 లక్షల మొత్తాన్ని యీ ప్రాజెక్టు ప్రాంతాలలో కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నిర్మాణాల కార్పొరేషన్‌కు కేటాయించారు. 1978–79 సంవత్సరపు వార్షిక ప్రణాళికలో నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు రూ. 45 కోట్లు కేటాయింపు జరిగింది. 1978 జూన్ నెలాఖరుకు అదనంగా 44 వేల హెక్టార్ల ప్రాంతానికి నీటిపారుదల సౌకర్యం కల్పించే అవకాశం ఏర్పడుతుంది.

**పోచంపాడు ప్రాజెక్టు :**

1977-78 సంవత్సరపు వార్షిక ప్రణాళికలో పోచంపాడు ప్రాజెక్టు కోసం మొదట్లో రూ. 20 కోట్లు కేటాయించారు. కాని తరువాత యీ మొత్తాన్ని రూ. 19.20 కోట్లకు తగ్గించి; మిగిలిన రూ. 80 లక్షల మొత్తాన్ని యీ ప్రాజెక్టు ప్రాంతాల్లో కూడా కార్యక్రమాలు అమలు పరుస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిర్మాణాల కార్పొరేషనుకు కేటాయించడం జరిగింది. 1978–79 సంవత్సరపు వార్షిక ప్రణాళికలో పోచంపాడు ప్రాజెక్టుకు రూ. 24.50 కోట్లు కేటాయింపు జరిగింది. 116 కిలో మీటరువరకు కాలువ త్రవ్వకం పనులు పూర్తి చేసి 1978 జూన్ నెలాఖరుకు అదనంగా 2,400 హెక్టార్ల మేరలో సేద్యపు నీటి పారుదల అవకాశాలు ఏర్పాటు చేయాలని సంకల్పం. దీనితో, ఆరంభం నుంచి కల్పించబడిన నీటి పారుదల సౌకర్యం 1.03 లక్షల హెక్టార్ల ప్రాంతానికి విస్తరించి వుంటుంది.

**గోదావరి బ్యారేజి ప్రాజెక్టు :**

1977–78 సంవత్సరంలో గోదావరి బ్యారేజి పథకానికి రూ. 11 కోట్లు కేటాయింపు జరిగింది. వచ్చే సంవత్సరం, 1978–79 లో దీని క్రింద జరిగిన కేటాయింపు రూ. 10.20 కోట్లు. వర్తమాన సంవత్సరంలోనే బ్యారేజికి సంబంధించిన

భూమిలోపలి నిర్మాణాలపని అంతా పూర్తి అవుతుంది.

## వరద నివారణ, మురుగుపారుదల పథకాలతో సహా, ఇతర భారీ, మధ్య తరహా సేద్యపునీటి పారుదల పథకాలు :

వరదనివారణ, మురుగు పారుదల పథకాలు మినహా, ఇతర భారీ మధ్య తరహా సేద్యపునీటి పారుదల పథకాలకోసం జరిగిన కేటాయింపు రూ. 45.45 కోట్లు వరద నివారణ మురుగు పారుదల పథకాలకు రూ. 4.85 కోట్లు కేటాయించబడింది. పని మిగిలిపోయివున్న పథకాలకు రూ. 7 కోట్లు కేటాయించారు. ఇవి కాక 22 మధ్యతరహా సేద్యపు నీటి పారుదల పథకాలకు రూ. 14 కోట్ల మొత్తం కేటాయించడం జరిగింది.

1978-79 సంవత్సరంలో అదనంగా 2.01 లక్షల హెక్టార్లకు సేద్యపు నీటి పారుదల సౌకర్యం కల్పించాలని లక్ష్యం. ఇందులో నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద 77 వేల హెక్టార్లకూ, పోచంపాడు ప్రాజెక్టు క్రింద 18 వేల హెక్టార్లకూ, తుంగభద్ర ప్రాజెక్టు ఎగువ కాలువ పథకం రెండవదశ క్రింద 21,500 హెక్టార్లకూ, వివిధ మధ్యతరహా పథకాల క్రింద మిగిలిన భూమికి సేద్యపునీటి పారుదల సౌకర్యం కలుగజేసే అవకాశాలు ఏర్పడుతాయి.

## విద్యుచ్ఛక్తి

1977-78 సంవత్సరంలో ప్రణాళికలో విద్యుచ్ఛక్తి రంగానికి రూ. 145 కోట్లు కేటాయించారు. ఇందులో శ్రీశైలం ప్రాజెక్టుకు సంబంధించిన మొత్తం రూ. 82 కోట్లు కూడా చేరివుంది. శ్రీశైలం ప్రాజెక్టు నిధులనుండి రూ. 90 లక్షల మొత్తాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిర్మాణాల కార్పొరేషనుకు బదిలీ చేశారు. 1978-79 సంవత్సరానికి ప్రణాళికలో విద్యుచ్ఛక్తి రంగంలో ఖర్చుకుగాను కేటాయించినది శ్రీశైలం ప్రాజెక్టుమీద ఖర్చు రూ. 40 కోట్లతో కలుపుకుని మొత్తం రూ. 180 కోట్లు.

1977 నవంబరులో దిగువ సీలేరు ప్రాజెక్టు క్రింద మూడవ యంత్ర విభాగం పని ప్రారంభించబడింది. నాలుగో విభాగం పని ఈ నెలాఖరుకు ప్రారంభం కావలసివుంది. కొత్తగూడెం థర్మల్ విద్యుత్కేంద్రం నాల్గవ దశలో 110 మెగా వాట్ల మొదటి విద్యుత్ యంత్ర ప్రారంభం 1977 మార్చి నెలలో విద్యుచ్ఛక్తి గ్రిడ్ ప్రారంభంతో సమన్వయ పరచబడింది. ఈ యేడు జనవరిలో నాలుగవ దశలోని రెండవ యంత్రం వ్యాపార సర్వీసులకు ప్రారంభించడం జరిగింది. నాగార్జున సాగర్‌లోని యూనిట్ కూడా ప్రారంభించబడింది. ప్రస్తుతం మన రాష్ట్రంలో స్థాపిత విద్యుదుత్పత్తి యంత్రశక్తి 1568 మెగావాట్లు. ఈ నెలాఖరుకు ఇది 1678 మెగావాట్ల వరకు పెరుగుతుందని అంచనా. 1978-79 సంవత్సరంలో విజయవాడ థర్మల్ కేంద్రంలో 210 మెగావాట్ల గల మొదటి యంత్ర విభాగం పని ప్రారంభించాలని సంకల్పం.

1977-78 లో జనవరి నెలాఖరు వరకు మన రాష్ట్రంలో 661 గ్రామాలకూ 184 శివారు గ్రామాలకూ విద్యుచ్ఛక్తి లభించింది. 19,541 వ్యవసాయ

సర్వీసులకు విద్యుచ్ఛక్తి సౌకర్యం కలుగజేశారు. 1978-79 సంవత్సరంలో 1600 గ్రామాలకు విద్యుచ్ఛక్తి అందజేయడానికి కార్యక్రమాలు సిద్ధంగా వున్నాయి. ఆ సంవత్సరంలో 40 వేల పంపుసెట్లకు విద్యుచ్ఛక్తి సౌకర్యం లభింపజేస్తారు.

## పరిశ్రమలు

మన రాష్ట్రంలో పారిశ్రామిక వ్యవస్థ మార్పులు చెందుతూ త్వరిత గతిలో అభివృద్ధి దిశగా పురోగమిస్తున్న సంగతి గౌరవ సభ్యులకు తెలిసిన విషయమే. 1956 లో రాష్ట్రంలో భారీ, మధ్య తరహా పరిశ్రమలు 45 మాత్రమే వుండేవి. వాటిలో మొత్తం పెట్టుబడి రూ. 48 కోట్లు వుండేది. అప్పుడు మన రాష్ట్రం లో అటువంటి భారీ, మధ్యతరహా పరిశ్రమలు 150 దాకా వున్నాయి. వీటిలో రూ. 620 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టి నడిపిస్తున్నారు. ప్రభుత్వ పరిశ్రమల రంగంలో మన రాష్ట్రంలో రకరకాల పారిశ్రామిక వస్తువులు తయారవుతున్నాయి. లఘు పరిశ్రమ రంగంలో సుమారు 26 వేలకు పైగా పరిశ్రమలు పనిచేస్తున్నాయి. దేశం మొత్తం మీద చూస్తే యీ రంగంలో మనది నాలుగవ స్థానం. మనం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానంలో ముఖ్యాంశాలు. పరిశ్రమలకు ప్రాతిపదిక సౌకర్యాలు కల్పించడం, రాష్ట్రస్థాయి సంస్థల ద్వారా ఉత్సాహంలో ముందుకు రానున్న పారిశ్రామిక వేత్తలకు సాంకేతికంగానూ, ఆర్థికంగానూ సహాయం అందించడం. ఇతోధికంగా ఉపాధి సౌకర్యాలు ఏర్పాటు చేయడం. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల్లోనూ, గిరిజన ప్రాంతాల్లోనూ పరిశ్రమలు ఎక్కువగా నెలకొల్పబడేటట్లు జేయడానికి గాను అనేక ప్రత్యేక ప్రోత్సాహక సదుపాయాలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతున్నది. 1978-79 సంవత్సరానికి ప్రణాళికలో పరిశ్రమలు, ఖనిజాల కోసం చేసిన మొత్తం కేటాయింపు రూ. 11.54 కోట్లు.

1978-79 సంవత్సరంలో ఆరు సూత్రాల పథకం కార్యక్రమాల క్రింద సుమారు 6 లక్షల ఖర్చు గల జిల్లా స్థాయి లఘు కార్యక్రమాలు కాక, రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల సత్వరాభివృద్ధికోసం "పరిశ్రమలు ఖనిజాలు" అనే పద్దు క్రింద రూ, 303 లక్షలు కేటాయించారు.

## విద్య

రెవిన్యూ పద్దు క్రింద జరిగే ఖర్చులన్నింటిలోనూ విద్యా రంగంలో జరిగే ఖర్చే అన్నింటి కంటె పెద్దది. 1978-79 సంవత్సరానికి యీ పద్దు క్రింద బడ్జెటులో రూ. 16676 లక్షలు కేటాయించడం జరిగింది. 1978-79 ప్రణాళికలో విద్యా కార్యక్రమాలకోసం కేటాయించినది రూ. 708 లక్షలు. ఇందులో రూ. 504 లక్షలు పాఠశాల స్థాయి విద్యకూ, రూ. 204 లక్షలు ఉన్నత స్థాయి విద్యకూ ఖర్చు జరుగుతుంది. ప్రాథమిక విద్యారంగంలో 1978 నుండి 1979 వరకు వుండే మూడేండ్ల కాలంలో, సంవత్సరానికి 6 శాతం పెరుగుదల సాధించే విధంగా పాఠశాలల్లో పిల్లలను చేర్పుకునే కృషి ప్రత్యేకంగా

ఉద్యమ స్థాయిలో నిర్వహించబడుతుంది పాఠశాలలు లేని 698 కేంద్రాలలో పాఠశాలలు తెరవాలని సంకల్పించారు. దీనితో బడిలేని అన్ని కేంద్రాలలోనూ ఒక్కొక్క ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేసినట్లవుతుంది. పిల్లలను పాఠశాలలోకి ఆకర్షించే కృషి యితోధికంగా జరపడానికి, ప్రాథమిక పాఠశాలల్లో అధిక సంఖ్యలో పిల్లలు వుండేటట్లుచేయడానికి, ఎన్నో ప్రోత్సాహక పథకాలు అంటే పుస్తకాలకోసం గ్రాంటులు యివ్వడం, హాజరు బాగా వున్నవారికి స్కాలర్ షిప్‌లు యివ్వడం, యూనిఫారం దుస్తులు సప్లయి చేయడం వంటి పథకాలు అమలు జరుగుతాయి. ఇవి కాక మధ్యాహ్న భోజన వసతి పథకాలు మామూలుగా వుండనే వుంటాయి.

మూడేండ్ల కాలంలో, ఒక నిర్ణీత కార్యక్రమం ప్రకారం బాలుర విద్యా సంస్థలైతే 5 సంవత్సరాలకు పైగా పనిచేస్తున్నా వాటికి, బాలికల పాఠశాలలైతే మూడు సంవత్సరాలకు పైగా నడుస్తున్న వాటికీ ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందడానికి అర్హత కల్పించాలని నిర్ణయించిన సంగతి గౌరవ సభ్యులకు తెలిసే వుంటుంది. ఈ నిర్ణయం ప్రకారం 1977-78 సంవత్సరంలో మొదటి జట్టు విద్యా సంస్థలకు ఆర్థిక సహాయ అర్హత కల్పించబడింది. 1978-79 సంవత్సరంలో కూడా అదే విధంగా మరికొన్ని విద్యాసంస్థలకు యీ అర్హత కలుగుతుంది. దీనికోసం బడ్జెటులో తగిన కేటాయింపు కూడా జరిగింది.

## వైద్య సౌకర్యాలు

రాష్ట్రంలో పనిచేస్తున్న వివిధ తరహాల ఆసుపత్రులకు సంబంధించిన సిబ్బంది, యితర అవసరాల విషయంలో ఒక నిర్ణీత ప్రమాణాన్ని సూచించే కార్యక్రమం, 1977-78 సంవత్సరంలో తీసుకున్న చర్యలలో ప్రధానమైనది. దీనికోసం 1978-79 సంవత్సరపు బడ్జెటులో ప్రణాళికేతర ఖర్చు క్రింద రూ. 2.30 కోట్ల మొత్తం అదనంగా కేటాయించటం జరిగింది. ప్రణాళిక ఖర్చు క్రింద, వైద్య సౌకర్యాలకు గాను రూ. 308 లక్షలు, ప్రజారోగ్య పథకాలకు రూ. 249 లక్షలు కేటాయించారు. వైద్య సౌకర్యాలకోసం జరిగిన కేటాయింపులో రూ. 29 లక్షలు భారతీయ వైద్యానికి రూ. 268 లక్షలు వైద్యశాఖకు సంబంధించిన యితర సాధారణ పథకాలకు ఖర్చు జరుగుతుంది. ప్రజారోగ్యం పద్దుక్రింద కోటి రూపాయలు సాధారణ ప్రజారోగ్య పథకాలకు, రూ. 136 లక్షలు కనీస అవసరాల కార్యక్రమానికి కేటాయించారు.

## ఇతర రంగాలు

రవాణా, రాకపోకలు సౌకర్యాలకోసం యీ యేటికి మొదట్లో జరిగిన కేటాయింపు రూ. 28.37 కోట్లు. దీనిని తర్వాత రూ. 29.02 కోట్లకు పెంచారు. వచ్చే సంవత్సరం కూడా రూ. 29 కోట్లు కేటాయింపును వుంచాలని నిర్ణయం జరిగింది. దీనిలో పబ్లికువర్కుల శాఖ రోడ్ల కోసం రూ. 8.52 కోట్లు, పంచాయతీ సంస్థల రోడ్ల కోసం రూ. 1.16 కోట్లు, రోడ్డు రవాణా సంస్థ కోసం రూ. 18.40 కోట్లు చేరివున్నాయి.

పోతే, సాంఘిక, సమిష్టి సామాజిక సేవా కార్యక్రమాల కోసం 1977-78 సంవత్సరానికి మొదట్లో ప్రణాళికలో చేసిన కేటాయింపు రూ. 44.18 కోట్లు. దీనిని తరువాత రూ. 48.47 కోట్లకు పెంచడం జరిగింది. వచ్చే సంవత్సరానికి రూ. 51.68 కోట్ల కేటాయింపు జరిగింది. దీనిలో పట్టణ ప్రాంతాల మంచినీటి సరఫరా పథకాల కోసం చేసే ఖర్చు రూ. 12.25 కోట్లు, గ్రామీణ ప్రాంతాల మంచినీటి సరఫరా పథకాలమీద జరిగే ఖర్చు రూ. 4.25 కోట్లు, గృహానవతి సౌకర్యాలకోసం జరిగే ఖర్చు రూ. 7.87 కోట్లు, పట్టణ ప్రాంతాల అభివృద్ధికి జరిగే ఖర్చు రూ. 2.96 కోట్లు, కలిసి వున్నాయి.

ఆర్థిక, సాధారణ సేవా కార్యక్రమాల క్రింద యీ యేడు రూ. 1.92 కోట్లు కేటాయించబడివుంది. వచ్చే సంవత్సరానికి కూడా యీ కేటాయింపు యిదే విధంగా వుంచాము.

## ఆరు సూత్రాల పథకం

ప్రణాళిక పెట్టుబడులలో నిర్వహించే పైన పేర్కొన్న పథకాలకు తోడు ఆరుసూత్రాల పథకం క్రింద కూడా వెనుకబడిన ప్రాంతాల పథకం క్రింద కూడా వెనుకబడిన ప్రాంతాల సత్వరాభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. ఇటువంటి పథకాలకోసం 1977-78 లో కేటాయించిన మొత్తం రూ. 18 కోట్లు. 1978-79 లో కూడా మళ్ళీ యింతే మొత్తం యీ పథకాలకోసం లభిస్తుంది. ఇదికాక 1977-78 లో జంట నగరాల అభివృద్ధి కోసం రూ. 3.50 కోట్లు కేటాయించారు. వచ్చే సంవత్సరానికి కూడా అదేవిధంగా రూ. 3.58 కోట్లు కేటాయింపు జరిగింది. 1978-79 సంవత్సరంలో ఈ కార్యక్రమాల కోసం కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం రూ. 21.60 కోట్లు లభిస్తుందని ఆశిస్తున్నాం.

## సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థలు

ఐదవ పంచవర్ష ప్రణాళి కాలంలో కేంద్ర ప్రభుత్వం సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థలు 12 మంజూరు చేసిన విషయం, వాటితో కలిసి మొత్తం రాష్ట్రంలో యిప్పుడు 16 సంస్థలు వున్న విషయం గౌరవ సభ్యులకు తెలిసిందే. ప్రతి సంస్థకు ప్రాజెక్టు కాలానికి రూ. 150 లక్షలు సహాయక గ్రాంటుగా యిస్తారు. గుంటూరు, కృష్ణా జిల్లాలలోని సంస్థలకు మాత్రం కోటి రూపాయలే లభిస్తుంది. ఈ సంస్థలు కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో ప్రారంభించబడినట్టివి. కేంద్ర ప్రభుత్వమే వీటికి పూర్తిగా సహాయం అందిస్తుంది. ఎక్స్‌టెన్షన్ సిబ్బంది. యింజనీరింగ్ సిబ్బంది వంటి ప్రాతిపదిక సదుపాయాలను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నది. 1977-78 సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వపు వంతుగా రూ. 25 లక్షలు కేటాయించారు. 1978-79 సంవత్సరపు బడ్జెటులో కూడా రూ. 25 లక్షల కేటాయింపు జరిగింది. ఇంతవరకు చిన్న రైతులకు, వ్యవసాయం లాభసాటి కాని సన్నకారు రైతులకు, వ్యవసాయ కార్మికులకు సబ్సిడీలు యివ్వడానికే యీ సంస్థలు రూ. 12.48 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేశాయి. ఈ సంస్థలకు సంబంధించిన కార్యక్రమాలను అమలు పరచడానికిగాను వివిధ ద్రవ్యసహాయ సంస్థలనుండి సుమారు

రూ. 80 కోట్ల వరకు ఆర్థిక సహాయం అందింది. ఈ సంస్థలు ప్రారంభించి నప్పటినుంచి యిప్పటివరకు 3 24 లక్షల కుటుంబాలకు యీ కార్యక్రమాలవల్ల ప్రయోజనం చేకూరింది.

అనావృష్టి ప్రాంతాల సహాయ కార్యక్రమం

మన రాష్ట్రంలో అనంతపురం, చిత్తూరు, కడప కర్నూలు, మహబూబ్ నగర్ జిల్లాలలోనూ, ప్రకాశం జిల్లాలోని కనిగిరి, మార్కాపురం, గిద్దలూరు తాలూకాల్లోనూ, నల్లగొండ జిల్లా దేవరకొండ తాలూకాలోనూ అనావృష్టి ప్రాంతాల సహాయ కార్యక్రమం అమలు జరుగుతున్నది. ఈ కార్యక్రమం క్రింద ఆయా ప్రాంతాలలో అనావృష్టి పరిస్థితులు ఏర్పడకుండా నివారించడానికి తోడ్పడే సాధారణ కార్యక్రమాలకు తోడు, ఆ పరిస్థితుల ప్రభావంతో దెబ్బతినే పేదవర్గాల ప్రజలకు సహాయపడే కార్యక్రమాలు కూడా అమలు జరుగుతున్నాయి. 1977-78 సంవత్సరానికి రూ. 12.52 కోట్ల ఖర్చు జరిగే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది.

1978—79 సంవత్సరానికి అందే ఆర్థిక సహాయం రూ. 826 లక్షలు వుంటుందని కేంద్ర ప్రభుత్వం సూచించింది. రాష్ట్ర ప్రభుత్వపు సరికి సరి విరాళంగా అంతే మొత్తం కలిపి, 1978-79 సంవత్సరానికి మొత్తం రూ. 1652 లక్షలు యీ కార్యక్రమం క్రింద కేటాయించడం జరిగింది

బలహీన వర్గాల ప్రజల సంక్షేమం

సమాజంలోని బలహీన వర్గాల ప్రజల సంక్షేమ సాధనకు మనం బద్ధకంకణులమై వున్నామనే సంగతి గౌరవ సభ్యులకు తెలిసిందే.

ఇండ్ల స్థలాల పంపిణీ కార్యక్రమానికి ప్రత్యేక ప్రాధాన్యం యివ్వడం జరిగింది ఈ సంవత్సరం మార్చి నెలాఖరు వరకు యిందుకోసం 10 వేల ఎకరాలకు పైగా సేకరించడం జరుగుతుందని అంచనా. 1978-79 సంవత్సరంలో నష్ట పరిహారపు వాయిదా చెల్లింపులకు గాను రూ. 5 కోట్లు కేటాయించారు. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులు వెనుకబడిన తరగతుల ప్రజల సంక్షేమానికి ఆర్థిక కార్యక్రమాలు చేపట్టడానికై ఆర్థిక సహాయ కార్పొరేషన్లను స్థాపించిన బహుకొద్ది రాష్ట్రాలలో మన రాష్ట్రంకూడా ఒకటి. గత కొలది సంవత్సరాలుగా మన రాష్ట్రంలో యీ ప్రత్యేక కార్పొరేషన్లూ, మహిళలకు సంబంధించిన ఒక కార్పొరేషనూ పనిచేస్తున్నవి. షెడ్యూల్డు కులాల సహకార ఆర్థిక కార్పొరేషను రూ. 19.78 కోట్ల ఖర్చుతో వివిధ పథకాలను అమలు పరిచింది. వీటివల్ల 1.46 లక్షల మందికి ప్రయోజనం చేకూరింది. వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక కార్పొరేషను రూ. 19.37 కోట్ల ఖర్చుతో పథకాలు అమలుజరిపి, 1.80 లక్షల మందికి పైగా ప్రయోజనం చేకూర్చింది. అదేవిధంగా షెడ్యూల్డు

జాతుల సహకార ఆర్థిక కార్పొరేషన్ యింతవరకు రూ. 97.25 లక్షలు ఖర్చు అయిన పథకాలను అమలు పరచి 5,757 మంది షెడ్యూలు జాతుల ప్రజలకు మేలు చేకూర్చింది. ప్రభుత్వ నిధులను మార్జిన్ మనీగా వాడుకుంటూ, బ్యాంకులనుండి అంత మొత్తాలకు సరిపడిన ఆర్థిక సహాయం సేకరించుకుంటూ యీ కార్పొరేషన్లు భూమి అభివృద్ధి, పాడిపశువుల సరఫరా, పందుల పెంపకం, కోళ్ళ పెంపకం, గొర్రెల పెంపకం, బావుల త్రవ్వకం వంటి రకరకాల పథకాలను ప్రారంభించి అమలు పరుస్తున్నాయి.

గిరిజన సంక్షేమానికి సంబంధించిన ఉపప్రణాళికను అమలు పరిచే సందర్భంగా రాష్ట్రంలోని 7 జిల్లాలలో సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంస్థలకు పరిపాలన వ్యవహారాలకూ, వ్యవస్థా నిర్మాణానికి అవసరమైన అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కలుగజేసింది. 1978-79 సంవత్సరంలో హరిజనుల, వెనుకబడిన తరగతుల, గిరిజనుల సంక్షేమానికి చేసిన కేటాయింపు రూ. 8.32 కోట్లు.

బలహీన వర్గాల ప్రజలందరికీ విద్యా సౌకర్యాలు విస్తరింపజేయడానికి ప్రత్యేక కృషి జరుగుతున్నది. షెడ్యూలు కులాలు, షెడ్యూలు జాతులు, వెనుకబడిన వర్గాల ప్రజలకోసం అనేక హాస్టళ్ళను ప్రారంభించడం ఈ కార్యక్రమంలో పేర్కొనదగిన అంశం. రాష్ట్రం మొత్తంమీద 1750 హాస్టళ్ళు పనిచేస్తున్నాయి. వీటిలో 1.30 లక్షల మంది విద్యార్థులు సౌకర్యాలు పొందుతున్నారు.

బ్యాంకులనుండి సేకరించిన ఋణాల సహాయంతో హాస్టలు భవనాల నిర్మాణానికి ఒక విస్తృత కార్యక్రమం చేపట్టడం జరిగింది. యిప్పుడు వివిధ జిల్లాలలో ఆరు వందలకు పైగా హాస్టలు భవనాలు నిర్మాణంలో వున్నాయి.

1976-77 సంవత్సరపు అకౌంట్లు, 1977-78 సంవత్సరపు సవరించిన అంచనాలకు సంబంధించి మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను గురించి క్లుప్తంగా మనవి చేస్తాను. తరువాత 1978-79 సంవత్సరపు బడ్జెటు అంచనాలనుకూడా వివరిస్తాను.

## 1976-77 అకౌంట్లు

ఈ సంవత్సరం రివిన్యూ ఖాతాలో మిగులు రూపాయలు 110.86 కోట్లు. సవరించిన అంచనాల ప్రకారం మిగులుగా అంచనా వేసుకున్న మొత్తం రూ. 48.48 కోట్లు. ఈ అభివృద్ధి కలగడానికి ముఖ్యంగా భూమిశిస్తు, రాష్ట్ర ఎక్సయిజు సుంకాలు, అమ్మకాల పన్ను పద్దుల క్రింద ఎక్కువగా వసూళ్లు జరుగడం, కేంద్ర సహాయక గ్రాంటులు, ఎక్సైజు సుంకాలలో వాటా పెరగడం, ఎన్నికలు మొదలగు వాటి క్రింద ఖర్చు తగ్గడం కారణాలుగా పేర్కొనవచ్చు. ఈ యేడు రూ. 55.67 కోట్ల నిలువతో ముగిసింది.

## 1977-78 సవరించిన అంచనాలు

1977-78 సంవత్సరం బడ్జెటు అంచనాల్లో రూపాయలు 60.70 కోట్ల వరకు మిగులు చూపబడింది. కాని సవరించిన అంచనాల్లో రూ. 19.47 కోట్లు లోటు తేలింది. బడ్జెటు అంచనాల్లో అనుకున్న విధంగా కాక తరువాత కాలంలో రివిన్యూ ఖాతాల్లో జమలు తగ్గిపోయాయి. అందువల్ల అప్పట్లో తరుగు వచ్చింది. భూమిశిస్తు, అమ్మకం పన్ను పద్దుల క్రింద తుఫాను

ప్రమాదం మూలంగా ఆదాయం తగ్గింది. 1977–78 సవరించిన అంచనాల్లో రివిన్యూ పద్దు క్రింద ఖర్చు కూడా పెరిగింది. తుఫాను మొదలైన ప్రకృతి ఉపద్రవాలను తట్టుకోడానికి ఎక్కువగా నిధులు కేటాయించడం వల్లనూ. కేంద్ర ప్రభుత్వ పథకాల మీద పెట్టుబడి అధికం చేసినందువల్లనూ, ఉద్యోగులకు తాత్కాలిక కరువుభత్యం పెంచినందువల్లనూ, యీ విధంగా రివిన్యూ ఖర్చు పెరగడం సంభవించింది. ఈ కారణాల దృష్ట్యా యీ సంవత్సరం రూ. 20.47 కోట్ల లోటుతో ముగుస్తుందని అంచనా.

1978–79 బడ్జెటు అంచనాలు :—1977–78 సంవత్సరపు సవరించిన అంచనాల్లో రూ. 19.47 కోట్లు లోటు తేలగా 1978 79 బడ్జెటు అంచనాల్లో రూ. 23.92 కోట్లు మిగులు తేలింది. భూమిశిస్తు. అమ్మకాల పన్ను మొదలగు పద్దుల క్రింద మామూలుగా ఏటేటా వచ్చే మొత్తాలు యీ బడ్జెటు సంవత్సరం కూడా వస్తాయనీ. కేంద్ర ప్రభుత్వ సహాయక గ్రాంటులు, కేంద్ర ఎక్సైజ్ సుంకాలలో మన వాటాల్లో మామూలుగా కనిపించే పెరుగుదల వుంటుందనే ఉద్దేశంతో బడ్జెటు అంచనాలు తయారు చేయడం జరిగింది. 1977–78 సంవత్సరపు సవరించిన అంచనాల ప్రకారం రివిన్యూ ఖర్చు రూ. 777.59 కోట్లు కాగా 1978–79 బడ్జెటు అంచనాల్లో రివిన్యూ పద్దు క్రింద ఖర్చు రూ. 803.61 కోట్లు ఉంటుంది. ఆసుపత్రులు, ఔషధ శాలల్లో సిబ్బందిని ప్రమాణీకరణ పద్ధతిలో పెంచి వాటిని పటిష్టంగా నడిపదలచినందువల్లనూ, పింఛనుదార్లకు ఉద్దేశించిన అదనపు సహాయం, విశ్వవిద్యాలయాలకు యిచ్చే బ్లాకు గ్రాంట్లకు అదనపు కేటాయింపు, ప్రయివేటు సంస్థనుండి తీసుకున్న విద్యా సంస్థలమీద ఖర్చు, యిరిగేషను వనరుల నిర్వహణ ఖర్చు రేట్లను పెంచడం పంచాయితీ రాజ్ సంస్థల రోడ్ల నిర్వహణ గ్రాంటు పెంచడం, ఉద్యోగులకు కరువు భత్యం రేట్లు పెంచడం మొదలగు వాటివల్ల ఖర్చు పద్దు పెరిగింది. 1977–78 సంవత్సరంలో పెట్టుబడి ఖాతాలో ఖర్చు రూ. 207.24 కోట్లు ఇది 1978–79 బడ్జెట్‌లో రూ. 244.84 కోట్లుగా చూపబడింది. ముఖ్యంగా, రాష్ట్ర ప్రణాళిక పెట్టుబడి మొత్తం పెరిగినందువల్ల బడ్జెట్‌లో పెట్టుబడిఖాతాలో ఖర్చు పెరిగినట్లు చూపడం జరిగింది. ఈ ఆర్థిక లావాదేవీలు అన్నిటివల్లా 1978–79 సంవత్సరంలో రూ. 57.26 కోట్ల లోటు వుండేట్లు కనిపిస్తున్నది. రిజర్వు నిధుల నుండి కొంత మొత్తం తీసుకోవడం ద్వారాను, పన్నులూ, బకాయిలు బాగా వసూలు చేసుకోవడం ద్వారాను, ఆదనంగా ఆర్థిక వనరులను సమీకరించు కోవడం ద్వారాను, కేంద్ర ప్రభుత్వ సహాయం యితోధికంగా సాధించడం ద్వారాను యీలోటును మనం భర్తీ చేసుకోవచ్చు.

ముగింపు :—శాసనసభ ఎన్నికలు యిటీవలే జరిగినందున. ఈ శాసన సభ కొద్ది రోజులు మాత్రమే సమావేశం అవుతుంది. 1977-78 ఆర్థిక సంవత్సరం త్వరలో ముగియ నున్నది. బడ్జెట్ ప్రతిపాదనలను సవివరంగా చర్చించడానికి గౌరవసభ్యులు తిరిగి సమావేశం జరిపేలోగా పరిపాలనా నిర్వహణకు తగిన నిధులు మంజూరు చేయవలసిన అవసరం వుంది. నేను లోగడ మనవి చేసినట్లుగా, పూర్తి బడ్జెట్ తయారుచేసి సమర్పించేలోగా ప్రణాళికలోని కేటాయింపులను తిరిగి

పరిశీలన చేసుకోవాలని అనుకుంటున్నాము. ఈ వివిధ కారణాలవల్ల 1978 సెప్టెంబరు వరకు, ఆరు నెలల కాలానికి మాత్రమే యీ తాత్కాలిక బడ్జెటును ప్రవేశ పెట్టడం జరుగుతున్నది. పూర్తి బడ్జెటు మళ్ళీ సభవారికి సమర్పించుకుంటాను.

ఇప్పుడు మన శాసన సభలో అనుభవజ్ఞతా, నూతనోత్సాహమూ సమపాళ్ళలో మేళవించుకొని వున్నాయి. శాసనసభలో అనేక సంవత్సరాల అనుభవమే కాకుండా పరిపాలనా వ్యవహారాల్లో నిగ్గుతేలిన అనేక మంది ప్రముఖులు ప్రతిపక్షంలో వున్నారు. నిజానికి యిప్పుడు నేను ప్రవేశ పెట్టిన బడ్జెటు వారిలో కొంతమంది తయారు చేసిందే. వారి అభిప్రాయాలు, సలహాలు విని ఎన్నో విషయాలు నేర్చుకొని ప్రయోజనం పొందాలని ఆతృతతో ఎదురుచూస్తున్నాను. మనం చేస్తున్న కృషి అంతా ఒక సమిష్టి ప్రయత్నం రాష్ట్రాభివృద్ధి మన లక్ష్యం. మనం శాసనసభలో ఏ పక్షంలో కూర్చొనివున్నా యీ లక్ష్యంతోనే మన కృషి జరుగుతుంది. బడ్జెటు మీద సభలో జరిగే చర్చల్లో వివిధ పక్షాల ప్రముఖుల అనుభవ పూర్వక అభిప్రాయాలద్వారా చాలా విషయాలు నేర్చుకునే అవకాశం కలుగుతుందని ఆశిస్తున్నాను. ఇప్పుడు యీ సభలో చేసే సూచనలన్నింటిని పూర్తి బడ్జెటు స్వరూపం నిర్ణయించే సమయంలో జాగ్రత్తగా పరిశీలించి, పాటించే ప్రయత్నం మనస్ఫూర్తిగా జరుగుతుందని సభ వారికి హామీ యిస్తున్నాను. ఇటీవల జరిగిన ఎన్నికలు మామూలు ఎన్నికలు కావు. వాటిని ఒక సాంఘికోద్యమ విజృంభణగా పేర్కొన వచ్చు. మన సమాజంలోని బలహీనవర్గాల ప్రజలలో చిగురించిన ఆశలూ, ఆకాంక్షలూ, వాటిని పట్టుదలతో ప్రకటించి యీ కోర్కెలు తీర్చాలని ముందుకు వచ్చే ధైర్యమూ యీ ఎన్నికలలో స్పష్టముగా గోచరించాయి. ఈ నూతన పరిస్థితి ప్రాధాన్యాన్ని గ్రహించకుండా నిర్లక్ష్యము చేస్తే మనము యీ మహా ప్రవాహములో కొట్టుకు పోవలసిందే. ప్రభుత్వ స్థానాల్లో వున్న మాకు సంబంధించినంత వరకు, మేము యీ ప్రజోద్యమ ప్రాధాన్యాన్ని పూర్తిగా గుర్తించామని మనవి చేస్తున్నాను. వినమ్ర శిరస్కులమై, వినయ విధేయతలతో, యీ ప్రజాభిప్రాయాన్ని మన్నించి, వారి ఆశలకూ, ఆశయాలకూ అనుగుణముగా ప్రవర్తిస్తామని సభవారికి హామీ యిస్తున్నాను. ఒక మహా యజ్ఞము వంటి యీ మహత్తర కృషిలో సభలోని అన్ని పక్షాల వారి అమూల్య సహకారాన్ని అర్థిస్తున్నాను.

అధ్యక్షా మహాశయా, యింతటితో నా ప్రసంగము ముగించి, యీ బడ్జెట్ ప్రతిపాదనలను ఆమోదించమని కోరుతూ సభవారికి సమర్పిస్తున్నాను.

మిస్టరు స్పీకర్ :— ఈ సభ మరల 1978 మార్చి 20 వ తేదీ ఉదయం 8-30 గంటలకు తిరిగి సమావేశం అవుతుంది. అంతవరకు సభను వాయిదా వేస్తున్నాను.

(The House then adjourned to meet again at 8—30 A. M. on 20th March, 1978).

# APPENDIX

## Address By
## Smt. Sharada Mukerjee
## Governor of Andhra Pradesh

గౌరవనీయ అధ్యక్షా, సభాపతీ, శాసనమండలి సభ్యులారా !

శాసనసభ ఎన్నికల తరువాత జరుగుతున్న శాసనమండలి మొదటి సమావేశానికి విచ్చేసిన మీకు స్వాగతం చెప్పటానికి నేనెంతో సంతోషిస్తున్నాను. శాసన సభకు ఎన్నికయిన సభ్యులను నేను అభినందిస్తున్నాను. ఇప్పుడు మీ అనుమతితో నా ఉపన్యాసాన్ని ఆంగ్లంలో ప్రారంభిస్తాను.

During the recent elections, over 1,80,000 public servants were engaged in polling duties and their work deserves commendation. It is indeed a matter of gratification that the poll was conducted peacefully in all parts of our State in the highest traditions of democracy which we all cherish.

Hon'ble Members are aware of the catastrophe that had befallen the state on the fateful eve of 19th November 1977, resulting in an unprecedented loss to human life and property in several parts of the State on account of the Cyclone and Tidal Wave. My Government undertook immediate measures for providing relief to those affected and for mitigating the hardship caused to the farming community. Government of India have provided Rs. 56.52 crores as Advance Plan Assistance which is expected to be utilised by the end of March, 1978. Severel voluntary and philanthrophic organisations both national and international have made good efforts in supplementing the efforts of the Government in the relief and rehabilitation programmes by way of generous donations both in money and kind and also man-power.

Various schemes such as restoration of irrigation works, roads, school buildings and reconstruction of houses have been taken up with a view to ensure rapid rehabilitation of the affected population, and to see that the productive processes are restored at the earliest to ensure that the affected families regain their means of livelihood. Relief measures and schemes have been taken up with a view to see that all categories of persons who have been affected, such as farmers, weavers, fishermen, artisans, agricultural labourers and others are given suitable assistance and opportunities to rehabilitate themselves speedily. My Government are determined to ensure that the normaley is restored without any loss of time.

It is gratifying to note that a large number of voluntary organisations have come forward to take up housing schemes in the cyclone

affected areas. But they are yet to take shape. My Government have already provided temporary shelters to the people in the areas affected to protect themselves from the ensuing monsoon. We are now drawing up a comprehensive scheme in co-ordination with the voluntary organisations to provide pucca concrete buildings which can withstand cyclones in future. We propose to complete these pucca houses by the end of March, 1979.

There has been a steady progress in the State's economy during the Fifth Five-Year Plan period. The annual plan outlay which stood at Rs. 148 crores in 1974-75 rose to Rs. 449 crores for the year 1978-79 representing 300 per cent rise over the past four years.

While no doubt substantial amounts have been earmarked for the major projects and 31 medium schemes in the State during 1978-79, Minor Irrigation Sector has also been given a special place in the plan as its schemes yield quick results without involving huge initial outlays and long gestation periods. The Irrigation Development Corporation established by the Government has planned to create irrigation potential of an area of 36,616 hectares in Kharif and an equal are in Rabi in the coming year through Lift Irrigation Schemes and Tube Well.

Hononrable Members are aware that the power development in the State has been progressing rapidly during the Fifth Five-Year Plan period. The installed capacity that stood at 668 Mega Watts at the beginninn of the Fifth Five-Year Plan rose up ro 1563 Mega Watts. at the end of February, 1978. By 1979, the installed capacity is expected to go up to 1829 Mega Watts. It is proposed to electrify 1600 villages and energize 40.000 agricultural pump sets in the coming year. It will be the endeavour of my Government to simplify the proplems confronting small consumers of power particularly in the agricultural and industrial sector. With the recesnt clearance by the Central Government of the Godavari Super Thermal Power Station at Ramagundam under the Central Sector with an ultimate instrlled capacity of 2100 Mega Watts, the power position will considerably improve in the State and in the entire Southern Region.

Along with the development of heavy and major industries, effort will be to emphasis and help those sectors of self-employment and rural industries whicn have wide employment potedtial so that the benefits of the same may flow to the rural areas.

My Government will continue to give due importance to the development of irrigation. ground water development, agriculture and power. At the same time my Government is very keen that it should aim at greater distributive justice by giving primacy of importance to the formulation and execution of social programmes which would Benefit the weaker sections of the society iuculding the Scheduled Castes, Scheduled Tribes, Backward Classes Yout, Women and Children. My Government is firmly convinced that this is essential to consolidate the democratic base of the society. The main thrust of these programmes would be towards solving the unemployment problem amongst the Scheduled Castes Scheduled Tribes and other weaker sections. The programmes under implementation will be vigorously pursued and, in particular, the scope and coverage of training programme in skills for weaker sections which has been found to be very useful is proposed to be increased manyfold. Still a fairly large sector of these people may remain uncovered by any of the schemes of employment or training. My Government will examine and evolve a scheme to provide relief to the unemployed matriculates and graduates belonging to Scheduled Castes and Scheduled Tribes and to some extent Backward Classes and the Econo-mically Backward Classes by devising a scheme of payment of allowances or stipends for a temporary period in order that they are able to tide over the difficulties and also work out the possiblities of imparting special and potentiel skills during that period so that they can ultimately settle down.

My Government is aware of the difficulties and delays in the implementation of land reforms. My Covernmenet is determined to examine and streamline the procedures to ensure speedy implementation of land reforms, both in letter and spirit within a time-bound programme.

My Government has decided to give exemption from payment of land revenue in respect of dry lands up to 5 acres and wet lands to 2½ acres in order to give relief to small and marginal

farmeas. Exemption will be in respect of the land revenue component only.

Regarding Urban Ceiling, Hon'ble Members are aware that there is some confusion in the provisions of the Act in its interpretation and implementation. My Government, if necessary, in consultation with the Covernment of India will endeavour to introduce the element of clarity and implement the same to achieve the objestives for which it was enacted.

My Government is aware of the increasing demands from the public for putting in more busses in the existing routes and opening new routes by the Road Transport Corporation. My Government is examining in detail the poscibility of meeting these demands.

My Government is also conscious that there are still large number of villages not yet connected by any roads. As Road-plans may take five to ten years or more for their completion, it is my Government's desire to see that these villages also get opened up and we are examining ways and means of achieving the same.

In the matter of education, it is necessary to review primary and secondary education removing tbe existing weaknesses and strengthen the same so that proper ideals and discipline are imparted to the children and the youth of our State.

My Government proposes to review the present provisions of the existing Universities' Acts and make, if necessary, snch changes as to restore democratic norms and ensure efficient functioning of the Universities.

We are keen to see that democratic practices are introduced in all areas where popular institutions are now superseded and placed in charge of the officials, so that people can take active part in the developmental activities through their elected representatives. With this end in view, my, Government are taking steps to hold Elections to Panchayati Raj Institutions, Co-operative Institutions and Municipal Bodies by about the middle of this year.

My Government feels coneerned about the representations that have been made against large-scale premature retirements. My Government has already started reviewing these representations with a view to ensure that there is no mis-carriage of justice and all those affected and who deserve reinstatsment are reinstated into service.

During the Session, in addition to Budget, you will be considering Bills for the replacement of Ordinances as well as other necessary Legislative measures.

**Jai Hind.**

# ప్రసంగం
# శ్రీమతి శారదాముఖర్జీ
# ఆంధ్రప్రదేశ్ గవర్నరు

గౌరవనీయ అధ్యక్షా, సభాపతి, శాసన మండలి సభ్యులారా!

శాసన సభ ఎన్నికల తరువాత. జరుగుతున్న శాసన మండలి మొదటి సమావేశానికి విచ్చేసిన మీకు స్వాగతం చెప్పటానికి నేను ఎంతో సంతోషిస్తున్నాను. శాసన సభకు ఎన్నికైన సభ్యులను నేను అభినందిస్తున్నాను. ఇప్పుడు మీ అనుమతితో నా ఉపన్యాసాన్ని ఆంగ్లంలో ప్రారంభిస్తాను

ఇటీవలి ఎన్నికలలో 1,80,000 మందికి పైగా ప్రభుత్వోద్యోగులు పోలింగు పనులలో నియమించబడ్డారు. వారి కృషి ప్రశంసార్హమైనది. మనం కాంక్షిస్తున్న మహోన్నత ప్రజాస్వామిక సంప్రదాయాల కనుగుణంగా మన రాష్ట్రమందలి అన్ని ప్రాంతాలలోను ఎన్నికలు ప్రశాంతంగా జరగడం ముదావహమైన విషయం.

1977 నవంబరు 19వ తేదీన విధివశాత్తూ, మన రాష్ట్రంలో ఘోర విపత్తు సంభవించిందన్న సంగతి గౌరవనీయ సభ్యులకు తెలిసినదే. ఈ తుఫాను, ఉప్పెనల వల్ల రాష్ట్రమందలి అనేక ప్రాంతాలలో కనీ వినీ యెరుగనంతటి ప్రాణనష్టం, ఆస్తినష్టం సంభవించాయి. అందు మూలంగా నష్టపడినవారికి సహాయం అంద చేయటానికి, రైతులకు కలిగిన ఇబ్బందులను ఉపశమింప చేయటానికి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకొన్నది. ప్రజానీకా సహాయంలో అడ్వాన్సుగా కేంద్ర ప్రభుత్వం రూ. 56.52 కోట్లు మొత్తం సమకూర్చింది. ఇది. 1978 మార్చి అంతానికి వినియోగించబడగలదని ఆశించబడుతున్నది. డబ్బు రూపంలో, వస్తురూపంలో ఉదారంగా విరాళాలు అంద జేయడం ద్వారాను, అంగబలాన్ని సమకూర్చడం ద్వారాను సహాయ పునరావాస కార్యక్రమాల్లో ప్రభుత్వం తీసికొంటున్న చర్యలకు చేయూతనిస్తూ జాతీయ స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో అనేక స్వచ్ఛంద మరియు వితరణశీల సంస్థలు మంచి కృషి చేశాయి.

నష్టానికి గురి అయిన ప్రజలకు శీఘ్రంగా పునరావాసం కల్పించేటట్లు చూసే ఉద్దేశంతోను, నష్టపడిన కుటుంబాలు తమ జీవనోపాధి సాధనాలను సత్వరంగా తిరిగి పొందేందుకు ఉత్పత్తిదాయకమైన సాధన సంపత్తి తిరిగి ఒనగూరేటట్లు చూసే ఉద్దేశంతోను, నీటి పారుదల నిర్మాణాలు, రోడ్లు, పాఠశాల భవనాల పునరుద్ధరణ, గృహాల పునర్నిర్మాణం వంటి వివిధ పథకాలు చేపట్టబడ్డాయి. నష్టానికి గురి అయిన రైతులు, నేతపనివారు, బెస్తవారు, చేతిపనివారు వ్యవసాయ కూలీలు తదితర వివిధ వర్గాల ప్రజలు స్వయంగా త్వరలో పునరావాసం కల్పించుకొనేటందుకు అనువైన సహాయం. అవకాశాలు అందజేసే నిమిత్తం సహాయ చర్యలు, పథకాలు కూడ చేపట్టబడ్డాయి. ఎట్టి జాప్యం లేకుండా మామూలు పరిస్థితులు నెలకొనే టట్లు చూడటానికి ప్రభుత్వం కృత నిశ్చయమై వున్నది.

తుఫాను పీడిత ప్రాంతాలలో గృహనిర్మాణ పథకాలు చేపట్టడానికి అనేక స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం ముదావహమైన విషయం. అయితే అవి

ఇంకా కార్యరూపం ధరించవలసి వున్నాయి రానున్న వర్షాకాలంలో తుఫాను పీడిత ప్రాంతాలలోని ప్రజలు రక్షణ పొందడానికిగాను వారికి ప్రభుత్వం ఇదివరకే తాత్కాలిక ఆశ్రయాలు నిర్మించింది. భవిష్యత్తులో తుఫానులకు తట్టుకునే పక్కా కాంక్రీటు భవనాలు నిర్మించడానికై స్వచ్ఛంద సంస్థల సమన్వయ సహకారాలతో సమగ్రమైన పథకం ఒకదాన్ని ఇప్పుడు రూపొందిస్తున్నాము. ఈ పక్కా గృహాలను 1979 మార్చి అంతానికి పూర్తి చేయాలను కొంటున్నాము.

అయిదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ క్రమాధికంగా పురోభివృద్ధి చెందుతున్నది. 1974–75 లో రూ. 148 కోట్లు వున్న వార్షిక ప్రణాళికా వ్యయం 1978-79 సంవత్సరంలో రూ. 449 కోట్లకు పెరిగింది. గడచిన నాలుగు సంవత్సరాలలోను వ్యయం 300 శాతం పెరిగినట్లు దీనినిబట్టి తెలుస్తున్నది.

1978–79 లో రాష్ట్రంలోని పెద్ద తరహా ప్రాజెక్టులకు, 31 మధ్యతరహా పథకాలకు గణనీయమైన మొత్తాలు కేటాయించగా. చిన్న తరహా నీటి పారుదల రంగం ఎక్కువ ప్రాథమిక వ్యయం లేకుండా తక్కువ కాల పరిమితులలో సత్వర ఫలితాలను ఇవ్వడంచేత దాని పథకాలకు కూడ ప్రణాళికలో ప్రత్యేకస్థానం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం స్థాపించిన నీటి పారుదల అభివృద్ధి సంస్థ. వచ్చే ఏడాదిలో, తోడిపోత నీటి పారుదల పథకాలద్వారా, గొట్టపు బావుల ద్వారా ఖరీఫ్ కాలంలో 36,616 హెక్టార్ల భూమికి, రబీ కాలంలో తత్సమానమైన విస్తీర్ణానికి నీటిపారుదల సౌకర్యం కలిగించాలని సంకల్పించింది.

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి రంగం అయిదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో సత్వరంగా అభివృద్ధి చెందుతున్నదన్న విషయం గౌరవనీయ సభ్యులకు తెలుసు. అయిదవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభంలో 668 మెగావాట్లు ఉన్న విద్యుత్ స్థాపితశక్తి 1978 ఫిబ్రవరి అంతానికి 1568 మెగావాట్లకు పెరిగింది. 1979 నాటికి ఇది 1829 మెగావాట్లకు పెరగగలదని ఆశింపబడుతున్నది. వచ్చే సంవత్సరంలో 1600 గ్రామాలను విద్యుదీకరించాలని. 40,000 వ్యవసాయ పంపు సెట్లకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలని సంకల్పించబడుతున్నది. ముఖ్యంగా వ్యవసాయ, పారిశ్రామికరంగాలలో విద్యుచ్ఛక్తిని స్వల్పంగా వినియోగించుకొనేవారు ఎదుర్కొంటున్న సమస్యలను సరళీకరించడానికి ప్రభుత్వం కృషి చేయగలదు. అంతిమంగా 2100 మెగావాట్ల స్థాపితశక్తిని సాధించే ఉద్దేశంతో కేంద్ర రంగం క్రింద రామగుండం వద్ద నెలకొల్పదలచిన గోదావరి సూపర్ థర్మల్ పవరు స్టేషనుకు ఇటీవలే కేంద్ర ప్రభుత్వంవారు తమ ఆమోదాన్ని తెలియజేశారు. ఇందుమూలంగా మన రాష్ట్రంలోనే కాకుండా యావత్ దక్షిణ భారత దేశంలోనే విద్యుచ్ఛక్తి పరిస్థితి గణనీయంగా మెరుగుపడగలదు.

భారీ పరిశ్రమలు, పెద్ద తరహా పరిశ్రమల అభివృద్ధితో పాటు, విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించే స్వయం ఉపాధి మరియు గ్రామీణ పారిశ్రామిక రంగాలవల్ల కలిగే ప్రయోజనాలు గ్రామీణ ప్రాంతాల వారికి లభించేటట్లు చేయటంకోసం, ఆయా రంగాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చి. తోడ్పడటానికి కృషి చేయబడుతుంది.

నీటిపారుదల, భూగర్భ జలాలు, వ్యవసాయం, విద్యుచ్ఛక్తి అభివృద్ధికి ప్రభుత్వం తగు ప్రాధాన్యతను ఇస్తూనే ఉంటుంది. ఇంతేకాక, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, వెనుకబడిన తరగతులు, యువజనులు, స్త్రీలు, పిల్లలతో సహా సమాజంలోని బలహీన వర్గాలకు ప్రయోజనము కలిగించే సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు రూపొందించడానికీ, వాటిని నిర్వహించడానికీ అత్యధిక ప్రాధాన్యాన్ని ఇవ్వడం ద్వారా అందరికీ ఇతోధికంగా న్యాయం కలుగజేయాలనే లక్ష్యం కోసం ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ వహిస్తున్నది. సమాజం యొక్క ప్రజాస్వామ్య ప్రాతిపదికను పటిష్ఠవంతం చేయడానికి ఇది అత్యంత ఆవశ్యకమని ప్రభుత్వం దృఢంగా విశ్వసిస్తున్నది. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, ఇతర బలహీన వర్గాల వారు ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించడమే ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యం. అమలులో ఉన్న ఈ కార్యక్రమాలు కట్టుదిట్టంగా నిర్వహించబడేటట్లు చూడడం జరుగుతుంది. ముఖ్యంగా బలహీనవర్గాల వారికోసం ఉద్దేశించబడి, మిక్కిలి ఉపయోగకరంగా ఉన్నట్లు కనుగొనబడిన వృత్తినైపుణ్యాల శిక్షణ కార్యక్రమాన్ని బహుముఖంగా విస్తరింపచేసి వర్తింపచేయాలని సంకల్పించబడుతున్నది. అయినప్పటికి ఈ వర్గాలకు చెందిన ప్రజలలో ఉపాధి కల్పన లేక శిక్షణ పథకాలలో వేటి యొక్క సౌకర్యం గాని పొందజాలనివారు అనేకమంది ఉండవచ్చును. కొంతకాలంపాటు అలవెన్సులు లేక స్టైపెండులు చెల్లించే పథకాన్ని రూపొందించడం ద్వారా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, కొంతవరకు వెనుకబడిన తరగతులు మరియు ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన నిరుద్యోగులైన మెట్రిక్యులేట్లు, గ్రాడ్యుయేట్లకు సహాయం సమకూర్చే పథకాన్ని ప్రభుత్వం పరిశీలించి సిద్ధం చేస్తుంది. ఇలా చేయడంవలన వారు తమ సాధక బాధకాలు అధిగమించడానికి, ప్రత్యేకమైన మరియు ఉపయోగకరమైన వృత్తి నైపుణ్యాలలో శిక్షణపొంది, వారు అంతిమంగా జీవితంలో స్థిరపడేటందుకు దోహదపడే అవకాశాలను అన్వేషించడానికి వీలు కలుగుతుంది.

భూసంస్కరణలను అమలు పరచడంలో ఎదురౌతున్న ఇబ్బందులు, జరుగుతున్న జాప్యం గురించి ప్రభుత్వానికి తెలుసు. గడువు నిర్ణయించిన కాలక్రమంతో భూసంస్కరణలను తు. చ. తప్పకుండా శీఘ్రంగా అమలు పరచేటట్లు చూడడం కోసం కార్యవిధానాలను పరిశీలించి వాటిని మెరుగు పరచడానికి ప్రభుత్వం కృతనిశ్చయమై ఉన్నది.

సన్నకారు రైతులకు, పేదరైతులకు సహాయం చేసే నిమిత్తం 5 ఎకరాల వరకు మెట్ట భూమిని, 2½ ఎకరాల వరకు మాగాణి భూమిని భూమి శిస్తు చెల్లింపు నుండి మినహాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మినహాయింపు సౌకర్యం భూమి శిస్తు భాగానికి సంబంధించి మాత్రమే వర్తిస్తుంది.

పట్టణ ప్రాంతాలలో గరిష్ఠ పరిమితికి సంబంధించినంత వరకు శాసనంలో ప్రభుత్వం పొందు పరచిన నిబంధనల అన్వయంలోను, అమలు విషయంలోను కొంత సందిగ్ధత ఉన్నదనే సంగతి గౌరవనీయ సభ్యులకు విదితమే. అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి, వాటిని స్పష్టపరచి

తద్వారా తలపెట్టిన లక్ష్యాలను సాధించే నిమిత్తం శాసనాన్ని అమలు పరచటానికి ప్రభుత్వం కృషి చేయగలదు.

రోడ్డు రవాణా సంస్థవారు ఇప్పుడున్న మార్గాలలో మరి కొన్ని బస్సులను వేయాలని, కొత్త మార్గాలను ప్రారంభించాలని, ప్రజలు అధికంగా కోరుతున్న విషయం ప్రభుత్వానికి తెలుసు. ఈ కోరికలను తీర్చడానికి గల అవకాశాలను ప్రభుత్వం సవివరంగా పరిశీలిస్తున్నది.

రోడ్లు వేయని గ్రామాలింకా ఎన్నో వున్నాయనే విషయం కూడా ప్రభుత్వానికి తెలుసు. రోడ్డు ప్లానులు పూర్తి కావడానికి అయిదు, పది సంవత్సరాలు అంతకు మించి కూడా పట్ట వచ్చును. అందువల్ల యీ గ్రామాలకు అట్టి సౌకర్యాలు కలుగ జేసేటట్లు చూడడానికి ప్రభుత్వం అభిలషిస్తున్నది. ఈ లక్ష్య సాధనకు వలసిన మార్గోపాయాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

విద్యారంగంలో, మన రాష్ట్రంలోని పల్లెలకు, యువజనులకు ఉత్తమ ఆదర్శాలు, క్రమశిక్షణ అలవరచేటందుకు వీలుగా ప్రాథమిక, సెకండరీ విద్యా విధానంలో ఇప్పుడున్న లోపాలను తొలగించి పటిష్ఠ పరిచేందుకు దీనిని పునః పరిశీలించవలసిన అవసరం ఉన్నది.

అమలులో ఉన్న విశ్వవిద్యాలయ చట్టాలలో ఇప్పుడున్న నిబంధనలను పునః పరిశీలించి ప్రజాస్వామ్య పద్ధతులను పునరుద్ధరించడానికి విశ్వ విద్యాలయాలు సమర్థవంతంగా పని చేయటానికి అవసరమైనట్టి మార్పులను చేయాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నది.

ప్రజా ప్రాతినిధ్య సంస్థలను రద్దుచేసి వాటి స్థానంలో అధికారులను నియమించిన అన్ని రంగాలలోను ప్రజాస్వామ్య పద్ధతులు ప్రవేశ పెట్టడానికి ప్రభుత్వం ఆతృత చూపుతున్నది. ఇందుమూలముగా ప్రజలు తాము ఎన్నుకొనిన ప్రతినిధులద్వారా అభివృద్ధి కార్యకలాపాలలో క్రియాశీలమైన పాత్రను వహించటానికి వీలు పడగలదు. ఈ లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం మధ్యలో పంచాయతీరాజ్ సంస్థలకు, సహకార సంస్థలకు, మునిసిపలు సంస్థలకు ఎన్నికలు జరిపించటానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నది.

పదవీకాలం ముగియక ముందే అధిక సంఖ్యలో పదవీ విరమణ చేయించ బడిన అధికార్లు పెట్టుకొన్న విజ్ఞప్తుల పరిష్కారం విషయంలో ప్రభుత్వం మిక్కిలి శ్రద్ధ వహిస్తున్నది. అన్యాయం జరుగకుండా చూసే ఉద్దేశంతోను తిరిగి పదవులలో నియమింపబడటానికి అర్హులయిన వారందరిని తిరిగి చేర్చుకొనేటట్లు చూసే ఉద్దేశంతోను, ప్రభుత్వం ఈ విజ్ఞప్తులను పునః పరిశీలించే పనిని ఇదివరకే ప్రారంభించింది.

యీ సమావేశంలో బడ్జెటుతో పాటు ఆర్డినెన్సుల స్థానంలో ప్రవేశ పెట్టిన బిల్లులను ఇతర శాసన సంబంధమైన చర్యలను మీరు పరిశీలించ వలసి వుంటుంది.

జై హింద్